శ్రీ మహాభారతము - వచనము

18 పర్వములు - 16 సంపుటములు

మంత్రి లక్ష్మీనారాయణశాస్త్రి ప్రణీతము

ఆదిపర్వము		4	0	0
సభాపర్వము		1	0	0
అరణ్యపర్వము	1 వ భాగము	3	0	0
డిటో	2 వ భాగము	3	0	0
విరాటపర్వము		2	8	0
ఉద్యో[illegible]ర్వము		3	0	0
భీష్మప[illegible]ము		3	0	0
ద్రోణ[illegible]ము		3	0	0
కర్ణపర[illegible]ు		2	0	0
శల్యప[illegible]ము		1	8	0
[illegible]ర్వము		0	12	0
స్త్రీ[illegible]ు		0	8	0
శాంతి[illegible]ము		4	8	0
అనుశా[illegible]కపర్వము		3	0	0
అశ్వ[illegible]ర్వము		1	8	0
ఆ[illegible], మౌసల, మహాప్రస్థానిక, [illegible] పర[illegible]		1	4	0
[illegible]		—0		

[illegible]వారు:-

కొండపల్లి వీర[illegible]య్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి

గయోపాఖ్యానము

ఇది

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే

రచియింపబడినది.

పునర్ముద్రణము 2000 ప్రతులు

ప్రకాశకులు:

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

1955

కాపీరైటు రిజిష్టర్డు] [వెల రు 1—14—0

రాజమహేంద్రవరమున
శ్రీ కొండపల్లి ముద్రాశాలయందు
ముద్రింపఁబడియె

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు

పురుషులు

శ్రీకృష్ణుఁడు—కథానాయకుఁడు

బలరాముఁడు—శ్రీకృష్ణుని యన్న

సాత్యకి—శ్రీకృష్ణుని పినతండ్రి కొడుకు

కౌశికుఁడు—శ్రీకృష్ణుని వేడుక చెలికాఁడు

గయుఁడు—గంధర్వరాజు

పుష్పదంతుఁడు—గయుని మంత్రి

బ్రహ్మ—

శంకరుఁడు—

నారదుఁడు—

యుధిష్ఠిరుఁడు, భీముఁడు, అర్జునుఁడు, నకులుఁడు, సహదేవుఁడు } —పంచ పాండవులు

అక్రూరుఁడు—కృష్ణుని రాయబారి

నందకుఁడు—వృద్ధకంచుకి

అభిమన్యుఁడు—అర్జునుని కుమారుఁడు

దుర్యోధనుఁడు—కౌరవేశ్వరుఁడు

కర్ణుఁడు—అంగరాజు

భటుఁడు—

స్త్రీలు

రుక్మిణి—కృష్ణుని పట్టమహిషి

సత్యభామ—కృష్ణుని రెండవభార్య

చిత్రరేఖ—గయుని భార్య

సుభద్ర—అర్జునుని భార్య, కృష్ణుని చెల్లెలు

దేవకీదేవి—కృష్ణుని తల్లి

హంసపదిక—రుక్మిణీదేవి పరిచారిక

* ఈ గుర్తుగల పద్యములు నూతనముగ రచియింపఁబడినవి.

హెచ్చరిక

ఈ "గయోపాఖ్యానము" నాటకముయొక్క కాపీ రైటు సర్వహక్కులు మాకు చెందియున్నవి. కావున మా వ్రాతపూర్వకమైన పర్మిషనులేనిదే యేసంఘము గాని, యే సినిమా నటులుగాని, ప్రదర్శింపరాదు. మఱియు గ్రామఫోను రికార్డింగు, ఇతర భాషలలోనికి తర్జుమాలు వగైరా చేయకూడదు. అట్లు అతిక్రమించినవారలు మేము జరుపు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు కాపీరైటు హక్కుదారులు,

రాజమండ్రి
15-6-1945

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు
శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,
రాజమండ్రి.

గయోపాఖ్యానము

నాంది

చ. అణువునయందు నెత్తియి యంతరమందును సూక్ష్మమైన వా
కరణమునయందు వారినిధిగర్భమునం జలచీమయందు భూ
షణ గజరాజమందు నొక కండమున న్వసియించు సర్వకా
రణముల కారణంబయిన బ్రహ్మము మిమ్ము దయన్ గృపామతిన్.

మఱియు

గీ. పురుషునకు కాంచనంబైన భూషణంబు । వరయశస్సౌఖ్యమునకు సోపానపఙ్క్తి
ప్రాణభీతార్తులకును వజ్రాంగి కోట । నైన శరణాగతత్రాణ మతిశయిల్లు.

[నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించి పుష్పాంజలి జల్లి]

పూజ్యులైన మహాసభాసదులారా! ఈ నాటకము రచియించిన కవియే మీతో విజ్ఞాపనను సేయుమనుచున్నాఁడు.

మ. వసుధన్ బుట్టినవారిలో నొకఁడు సద్విజ్ఞుండు లేఁ డెందు మా
నిని కావించిన కారమెట్టిదయిన న్నిద్ధస్పృహా సంపద
శ్వసనీయంబగు మాటకాదు; కృతులో బ్రాశస్త్యముం గాంచినన్
రసముం జిమ్మిన పౌరుషేయములె గావన్దోషభూయిష్టముల్.

గీ. నిండుదివ్వెలతోడఁ గ్రీనీడలట్లు । అలరు గురివెంద పూసల నలుపులట్లు
గుణగణములతోడ దోసముల్ గూడియుండు । ప్రాజ్ఞులుత్తమునంతు రితరులుపరిహరింత్రు

(అని తెరవంకఁ జూచి) ఓసి! ఈ మహాజనులు మన యాలస్యమునకు విసుగుజెందుదురేమో యని భయపడుచున్నవాఁడ. కావున నీ సింగార మిప్పటికిఁ జాలించి యొకసారి యిటురా.

[నటి ప్రవేశించుచున్నది]

నటి—ఆర్యపుత్రా! అలంకారమయినను ముగియకుండ నన్నింత వేగముగా రమ్మని సెలవిచ్చుటకుఁ గారణమేమి?

సూత్ర—సుందరీ!

గీ. రాణ్మహేంద్రపట్టణమందు రసికపౌరుల । కరుణ కించుక పాత్రతఁ గన్నవాఁడు
చిలకమర్తి లక్ష్మీనరసింహ మనఁగ । నున్నవాఁడు కవితఁ జెప్ప విన్నవాఁడు.

అతఁడు ప్రసన్న రాఘవ మహాదేవ గజేంద్రోపాఖ్యానమును నాటకరూపముగ రచియించె. దానిని మన సాహాయకులీరాత్రి యీ భవనంబునఁ బ్రయోగింపఁ దలఁచుకొన్నవారు. దానికిఁ దగు యత్నము నిర్వహించి యీసభాసదుల హృదయముల రంజింపఁ జేయవలయునని కోరుచున్నారు.

నటి—అటులయిన సర్వము సిద్ధముగా యున్నది. ఇఁక విూమనసున వేసందేహము లేదుగదా!

సూత్ర—సుందరీ! చూడు.

మ. కవికోత్రేసరు లీసభాసదులు సారగ్రాహులే; గ్రంథక
ర్త సమర్థుండని చెప్పుచుందు రితివృత్తం బారయన్ బూజ్యులౌ
వసుదేవాత్మజ పాండునందనుల సంవాదంబె యౌఁ గాని నా
యసమర్థత్వము గొల్పుచున్నయది నాకత్యంత సందేహమున్.

నటి—ఆర్యా! వినయగర్భితములైన మీ పలుకులు మీ సౌజన్యమును వెల్లడించుచున్నవి. కాని నాటక ప్రయోగములం దసమానులని పలుమారు వినుతి గాంచిన మీకు సందేహింపవలసిన పనిలేదు. కావున మనమిప్పుడు సంగీత పురస్సరముగా నాటక మారంభింపవలసి యున్నది. అందుచేత నే నే ఋతువును గూర్చి గానమును జేయవలసియున్నదో సెలవిండు.

సూత్ర—

గీ. కోర్కె లేనివారికిఁ గోర్కె గొలుపునట్టి । ప్రోడుమ్రాఁకు లేనియుఁ గ్రొత్తమొలక లెత్తఁ
జేయుఋతువు సేయుచుండు నాఋతువుఁ గూర్చి । గానమొనరింపు కలకంఠి కంఠమెత్తి

నటి—అట్లయిన రతిరాజు హాళాహాళికిఁ దావలంబై ఋతురాజం బని పేరు వడసిన వసంతమునుగూర్చియే పాడెదను.

కవిరాజవిరాజితము : నవనవ మంజు కిసాలయపుంజము నానొపురత్న విభూషలుగాఁ
ప్రవిమల పుష్ప పరాగ వితానము భాసుర చందనచర్చలుగా
హావణిలుకుందలతానటి యాడెడు నాప్రమదావనరంగముఁ
భువన మొలర్పఁగ దక్షిణమారుతపోతము పేరిటి సూత్రమునన్

సూత్ర—అహాహా! నీగానము నీమూర్తి యట్లె కడుంగడు మనోహరంబైయున్నది. అనుదినంబును నీ మృదుమధుర గానంబును వినుచున్న నేనే యానందమున నోలలాడ నింక గ్రొత్తగా వినిన యీ సభాసదుల యుల్లములు పల్లవించెనని వేఱె చెప్పనక్కఱలేదు.

గీ. పాత్యకిదఁ గాంచుఁడు తెలిచాటునుఁడి । చూచుచున్నారు మనవంక సుదతి రమ్ము
యీవు కృష్ణవేషము ధరియింపవలయు! నీవు రుక్మిణీదేవివై రావలయును.

నటి—చిత్తము. (ఇద్దఱు నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రస్తావన

శ్రీ

ప్రపంచ నాటక నాపిక

మ న

గయోపాఖ్యానము

ప్రథమాంకము

రంగము:—యమునాతీరమందలి బృందావనము

[అప్పుడు సాత్యకి ప్రవేశించుచున్నాఁడు]

సత్యకి—(తనలో) పూజ్యుఁడగు శ్రీకృష్ణుండు నిన్న సాయంకాలమున నన్నుం జేరఁబిలిచి "వత్సా! సాత్యకీ! రేపుదయమున మనము కాళిందీజలంబుల భగవానుఁడగు ప్రభాకరున కర్ఘ్యమొసంగి యనంతరము జలక్రీడామహోత్సవ మనుభవింపవలయుఁ గావున నీవు నేఁటి రేయి నాల్గవజామున మేలుకాంచి బలభద్రాదుల మేలుకొలిపి వలయు సన్నాహము చేయునది" యని సెలవిచ్చె. ఆ మహాత్ముని యాజ్ఞాబలమే నన్ను యథాకాలప్రబోధితునిఁ జేసినది. ఇఁక నాలుగు గడియలలో తెల్లవాఱగలదు.

తే. గీ. వసుమతీదేవి భర్తయౌ వాసుదేవు
దర్శనముచేయ లజ్జించి తాల్చినట్టి
తెల్లపట్టుమే ల్ముసుఁగట్టు దేజరిల్లు
నీయుషఃకాల చంద్రిక లింపు లలర.

కువలయానంద సంధాయకుండును, మాకు వంశకర్తయు నగు నీ శీతమయూఖుండు మమ్మందఱ విడిచి యస్తమింపవలసివచ్చెగదా యని ఖిన్నుఁడయినవాఁడు బోలె మొగము వెలవెలఁ బాఱఁ గ్రమంబున నస్తగిరిం బ్రాపించుచున్నవాఁడు. అదిగో! త్రిలోకపూజ్యుండగు దేవకీతనయుని మేల్కొలుపుటకై మంగళతూర్యారావము లిప్పుడే ప్రారంభమవుచున్నవి.

[తెరలో మంగళధ్వనులు ప్రారంభించెదరు వైతాళికుఁడు]

మ. నిను ధ్యానించి విముక్తలౌటకు మహానిష్ఠాగరిష్ఠాత్ములై
చనుచున్నారు మునీంద్రు లీయమునలో స్నానంబు గావింపగాఁ
నిను సేవించి కృతార్థులౌటకును క్షోణీనాథు లిందుండుఁ జే
రినవా రీ వనమందు మేలుకొనవే కృష్ణా! జగన్నాయకా!

మ. గగనాంభోజ సువర్ణకర్ణిక మహాత్మ్యాజసంజాయకుం
డగు భానుం డుదయాద్రిఁ దోఁచునిఁక లెండెంచున్ జనశ్రేణిఁ బి
ల్చుగతిం గూసెను కుక్కుటంబులు కృపాపారా సర్వలోకాశ్రయా
జగదానంద విధాత మేలుకొనవే స్వామీ! జగన్నాయకా!

సాత్యకి—(ఆలకించి) మేలు! వైతాళికా! మేలు. భగవంతుని స్తుతి శ్లాఘ్యముగ నున్నది. (అని ముందుపఁ జూచి) ఇదిగో! కన్నులు నులుపుకొనుచు నెవ్వరో యిటువచ్చుచున్నారు. (పోల్చి చూచి) ఓహో! శ్రీకృష్ణుని వేడుక చెలికాఁడగు కౌశికుఁడా! సరిసరి; రానిమ్ము. ఈతనిచే గొంతపని చేయింపవలసియున్నది.

[అప్పుడు కన్నులు నులుపుకొనుచుఁ గౌశికుఁడు ప్రవేశించుచున్నాఁడు]

కౌశి—(తనలో) అబ్బబ్బా! అల్లరి తొత్తు కొడుకులు వైతాళికులకు దేవుఁ డెంత గొప్పకంఠము లిచ్చెనురా. ఈ ముండాకొడుకులు పుట్టినప్పుడు మఱుఁగులకొలఁది వసపోసి తల్లులు వీళ్ళయంగుళ్లు మిక్కిలి యొత్తియుండవలయును. తెల్లవారు జామునవే లేచి చెవులు బ్రద్దలగునట్లు మంగళవాద్యములు మ్రోయించి, పాటలు పాడి నాకు నిద్రాభంగము గావించిరి. ఏనుగు లెక్కి త్రొక్కినను బలిసి గలుగనీయక బావురుపిల్లులు పోరాడునట్లు గొప్ప గుఱ్ఱుగల నానిద్ర యేమి కారణమునన్నో నేఁటి రేయి యీ మంగళనాదములచే విఘ్న మొందుటఁ జూడఁగ నాకే యాశ్చర్యముగ నున్నది. (అని తేఱిపాఱఁజూచి) అదిగో సాత్యకి యిచ్చటనే యున్నాఁడు. కృష్ణుని యాజ్ఞాప్రకార మీతఁడు జలక్రీడ సన్నాహము చేయునో పు. ఈతని సమీపించి యిప్పుడేమి చేయవలెనో యెఱింగెద. (అని యాతని సమీపించుచున్నాఁడు.)

సాత్య—(చూచి) కౌశికుఁడా! మెలకువ వచ్చినదా?

కౌశి—ఏమి చెప్పుదు! నాకన్ను చెప్పినప్పటినుండియు నొక్కొక్క దానిని గాలించి పట్టుకొని క్రిందికి బాఱవిడుచున్నట్లు చెప్పుచు బహువ్యగ్రుడై తమంతపడు చున్నవి. కన్నులలో నిసుక పోసినట్లున్నవి. దృష్టి నిశ్చలము గాలేదు.

సాత్య—కౌశికుఁడా! బ్రహ్మదేవుఁడు పగలు సర్వజ్ఞము లేపుండఁగఁ జేసి సర్వదా రాత్రియందు తమంతట గలిగెడి సుఖనిద్రాసుఖముగ నిద్ర వచ్చునట్లు వర మిచ్చినను గంగాతీరమున నిద్రపోవు చుంటిని. నిద్రపోవు యుండి ప్రస్తుత కార్యమును గాంచుము. ఇదె నేను బలదేవుని మేల్కొలుపుదును. నేను పూజ్యుఁ డయిన శ్రీకృష్ణుఁడు మేలుకొనుటకై పోయి వచ్చెద,

కౌశి—ఆర్యా! అట్లే చేసెదను గాని వాసుదేవుఁడీసమయమున సకళత్రముగ యాత్రాతీరమునకు వచ్చుటకుఁ గారణమేమి? ఈశంక మనంబునఁ బీడించు చున్నది. అతఁడు కేవలము జలక్రీడార్థము సకుటుంబముగ నింత దవ్వరుగు దెంచునా?

సాత్య—కౌశికా! నీవెఱుఁగవా? చెప్పెదవినుము. శ్రీకృష్ణుఁడు బాల్యమునఁ గొంతకాలము వ్రేపల్లెలో నంద యశోదల పెంపుడు బిడ్డఁడై పెరిగెను. ఆయన నిప్పుడు చిన్ననాటి తల్లిదండ్రులగు నంద యశోదలు మాడఁగోరి పిలువనంపిరి. వృద్ధులగు గోపాలక మాతాపితలను సందర్శించుటకును, శైశవంబునఁ దనకు క్రీడాస్థానమైన యమునలో సకుటుంబముగ జలక్రీడామహోత్సవము సలుపుటకును సంకల్పించి యదుపుంగవుఁ డిప్పు డీప్రాంతారణ్యంబున విడిసి యున్నాఁడు. ఇప్పుడే మేలుకొంచి, కాలకృత్యంబుల నిర్వర్తించి ప్రాభాతికమందవిహారంబుల నించుక సేవించి, ప్రభాకరునకు నిరాబాధముగ నర్ఘ్యప్రదానము చేసి, తలిదండ్రుల దర్శనము చేసికొని, మూఁడు నాళ్ళపాటు నుండి పిమ్మట ద్వారకకుఁ బోవును.

కౌశి—సరిసరి. తెలిసినది. ఎప్పుడో పెంచిన ముసలిగొల్లలం జూచుటకా యీయన బయలుదేరినది? పోనీ ఎందుకైన నేమితే. మన కింక వ్రేపల్లెలోఁ గావలసినన్ని పాలు, కావలసినంత పెరుగు, కావలసినన్ని మేఁకలు. ఇక్కడనుంచి నల్ల మేఁక లేపైన దొరికినఁ దీసికొనిపోయి యజ్ఞము చేయుదును. (అని నిష్క్రమించు చున్నాఁడు.)

సాత్య—సత్వరము బలదేవుని మేల్కొలుపుదము. నేను కృష్ణుని గుడారమున కరిగెదను. (అని నిష్క్రమించు చున్నాఁడు)

ఇది విష్కంభము

[అంతట శ్రీకృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు]

కృష్ణ—(తనలో) ఏమి యీ ఉద్యానవన రామణీయకము!

లయగ్రాహి

సుందరలతాకుసుమబృందసముదంచితసుగంధపవనంబులు నందముగఁ గన్నులకు విందొసఁగఁగా నిం
దిందిరములోని మకరందములఁ గ్రోలి యొసఁగు విందు మృదుతల్పములయం దమరఁగా నా
నందకరుఁడౌచు నల మందగమనయానిలుఁడు కందువుల వీచి శ్రమలం దరుమఁగా హృ
న్మందిరముసంతసమునొంద నెటులున్నదో పురందరమహోజ్జ్వలితనందనమువోలెన్.

రుక్మిణీసత్యభామలు మేలుకొంచిరో లేదో తెలిసికొనిరమ్మని పంపఁబడిన కౌశికుఁడింకను రాకున్నాఁడేమీ? (ముందుకుఁ జూచి) అదిగో వచ్చుచున్నాఁడు.

కౌశి—(ప్రవేశించి) వాసుదేవా! నేను ద్వారకనుండి యే దుర్ముహూర్తమున బయలుదేరితినో గాని నాకన్నియుఁ గష్టములే కలుగుచున్నవి. నే నిప్పుడు దిక్కుమాలినవాఁడ నయితిని?

కృష్ణ—కౌశికుఁడా! నీకేమి యాపద సంభవించినది? నీవేల దిక్కుమాలినవాఁడ వయితివి?

కౌశి—ఏమి చెప్పుదునయా? నీ యంతఃపుర పరిచారిక ముందర నేను బ్రతుకజాలకున్నాఁడను. అంతకన్నఁ దొత్తుమూఁతుర హంసపదిక మఱిమఱి మిట్టిపడుచున్నది. తాను పట్టపురాణి యగు రుక్మిణీదేవి పరిచారిక యగుటచే గర్వితయై నెత్తిమీఁదికి బండి వెళ్ళినట్లు నామీఁదికి మాటిమాటికి జోరబారి వచ్చుచున్నది. ఎందుకిందుకని నేనూరకున్నాను. కాని నాకుఁ గోపమువచ్చిన నన్నెవ్వరాపలేరు.

కృష్ణ—మిత్రుఁడా! నిన్ను హంసపదిక యేమిచేసినదో చెప్పవేమి?

కౌశి—ఏమి చేయవలెనో అదియే చేసినది. జగత్త్రయైక పూజ్యుఁడవైన నీకు వేడుక చెలికాఁడనై పవిత్రుఁడగు బ్రాహ్మణుఁడనై "యిన్నాళ్ళు బ్రతికి యింటివెనుకఁ జచ్చినట్లు" నేఁటికాలమునకు వగలాడియగు హంసపదికచేత గొప్ప పరాభవమును బొందితిని కదా! అని (యేడ్చుచున్నాఁడు.)

కృష్ణ—మూఢుఁడా! జరిగిన వృత్తాంతము చెప్పక యూరక ఆఁడుదానివలె వాపోయెదవేల?

కౌశి—అవును. ఆఁడుదానిచే పరాభవింపఁబడిన మగవాఁడు తప్పక [illegible]వంటివాఁడే. నే నంత పాటుపడగా నీ వనుటలో లోప మేమున్నది? [illegible] కవమానము చేయించిరి. నీ పరిచారికలు చేసిన, నీవు నన్ను [illegible]

టకు మారుగా మూర్ఖుఁడా యనియును నాఁకుఁ బనికిరాని వాఁపోవుచుంటి వనియు నన్ను దూషింపఁదొడఁగితివి. ఇంకను నాకీ దినము మంచిది కాదు. ఏదో పరాభవము జరుగునని నేను మొదటనే యనుకొంటిని. ఏమంటివా వినుము బయలుదేరు నాఁడు నిద్ర మేల్కాంచి కన్నులు తెఱచినతోడనే మా పిల్లి నాకంటఁ బడినది. వెంటనే వెదురుకఱ్ఱతో దానిని జావఁగొట్టి, కాలకృత్యములఁ దీర్చుకొని ప్రయాణమై పోవుచుండ ముందుగా వితంతువొకర్తు నాకెదురుగా వచ్చినది. ఆమెను గొంతసేపు తిట్టి మరల వెనుకకుఁ బోయి కాళ్ళు కన్నులు కడుగుకొని, కొంతసేపాగి వెండియు బయలుదేరునప్పటికి నూనె కావడిగాఁడు ఎదురయ్యెను. మరల వెనుకకుఁ బోయి జాముసే పాఁగి తిరిగి శకునము చూచుకొని పరుగు పరుగున వచ్చి మిమ్ము గలిసికొంటిని. ఆ దుశ్శకునఫల మనుభవింపక తప్పునా ?

కృష్ణ—నీమౌర్ఖ్యమునకు మేర లేకున్నది. నిన్న జరిగిన బన్నము నెఱిఁగింతువేని హంసపదికను మందలించెదను చెప్పు చెప్పు.

కాశి—అట్లయిన వినుము. రుక్మిణీదేవి పర్యాళించిన గుడారము ముందఱ నొక చిన్నమంచముమీఁద వెన్నెలలో హంసపదిక పండుకొని గుఱ్ఱుపెట్టి నిద్రపోవుచుండగా మీరు చెప్పినపనిమీఁద నేనక్కడకుఁ బోయితిని. పోయి హంసపదిక నెట్లు మేల్కొల్పుదునని యించుక విచారించి, చిన్నప్పటి పగటివేషములలోఁ దిగి జంతువులకూఁతలు సరిగాఁ గూయుట నేర్చుకొనిన విద్యావంతుఁడ నగుటచే, నామె మంచముక్రింద దూరి కుక్క మొఱిగినట్లు మొఱుఁగ నారంభించితిని. ఆమెయు నదరిపడి లేచి రెండు మూఁడు నిమిషము లాలోచించి మంచముక్రింద మొఱుఁగుచున్నది కుక్క కాదని నిజము గ్రహించి ప్రక్కనున్న బెత్తమును బుచ్చుకొని నాకు నాలుగు వాఁతలు తగులనిచ్చెను. అప్పుడు నేను "నేనే, నేనే, కుక్కను గానే కొట్టకే, కొట్టకే" యని మొఱుఁగుట మాని మొఱపెట్టితిని. అప్పుడది "ఛీ! నీవు కుక్కవే. మాటలు నేర్చిన కుక్కవు సుమా" యని తనపని మానక కొట్టించెను. అంతట నేను దెబ్బలు తినలేక, లేచి యావలకు వచ్చి గోళ్ళతో దానిమొగమెల్లఁ బరికి, పండ్లతో దానిచేతులఁ గఱచి, గాజులు బ్రద్దలుగొట్టి ప్రాణములు దక్కించుకొని యీవలఁ బడితిని.

కృష్ణ—(నవ్వుచు) సరే నీవు చేసిన హాస్యమునకు, నామె చేసిన ప్రతిక్రియకు సరిపోయినది. ఇఁక నుభయులు సమానులే.

కాశి—సమానులా! ఎగతాళికి నేను కుక్కనై మొఱుగుట యెఱిఁగి నన్నిట్లామె చేయవచ్చునా ?

కృష్ణ—ఎగతాళికి నీవు మొఱిగితివి. ఎగతాళికే యామె నిన్ను మర్దించినది.

కాశి—మంచి తగవు చెప్పితివిగాలే! నీతోఁ జెప్పుట నాదే బుద్ధిపొరపాటు. భార్యాపరిచారిక పక్షము చెప్పక నాపక్షము బలుకుదువా? అనినంతవా రాత్మబంధువులన్నమాటలు యథార్థమా? నాయదృష్టవశమున [illegible] గొడవల మరి [illegible] వడ్డింపుము [illegible] గట్టు [illegible].

కృష్ణ—కాశికుఁడా! నీ [illegible] స్త్రీజనము మేలుకొన్నదా? లేదా?

కాశి—ఎట్లు మేలుకొనక యుండును? నేను మొరిగిన మొఱుగుల వినియు, నవంతరము నేను వేసిన కేకలు నాలించియుఁ [illegible] నేను [illegible] జేసిన ద్వంద్వయుద్ధధ్వనుల నాలకించియు, [illegible], వేటకుక్కలు, చిలుకలు, గోరింకలు, నెమళ్లు. నేయేల? ప్రాణములు గల సమస్త జంతువులు మేలుకొనితీరినవి. ఎట్లో నీయాజ్ఞ మాత్రము నెఱవేఱినది. సంకల్పసిద్ధుఁడవు.

కృష్ణ—(నవ్వుచు) ఇంక హంసపదిక నిజముగ [illegible] జేసినది. ఆమె నిన్నావిధమున గారవింపవన్న స్త్రీజన మంతయు త్వరగా మేలుకొనునుగదా?

కాశి—సరే నీ వామెను మెచ్చుకొనుచుందువు. నే నెప్పుడో దానికిఁ దగిన ప్రాయశ్చిత్తముఁ జేసెదను. ఈ [illegible] మెలఁగుచునే యుండును.

కృష్ణ—వయస్యా! మన మకరధ్వజనముకొఱకుఁ బోయి జలక్రీడ కనిత మైన వస్త్రాలంకారముల ధరించి సిద్ధముగ నుండుఁడని చెప్పావను గమ్ము.

కాశి—వచ్చెదను గాని గయ్యాళిగంప హంసపదికతో మరల నాకేమి జగడము వచ్చునో యని భయముగా నున్నది. అది నన్నేమయిన ననకపోదు. అన్నచో నాకు కోప మాగదు. నేనలిగిన నన్ను హరిహరాదు లాపలేరను మాట నీవెఱింగినదే కదా!

కృష్ణ—(నవ్వుచు) నీకార్యము నే నెఱుఁగనా? వేఱే నీవు చెప్పవలయునా? నేనుదగ్గఱ నేయుండుఁగాన భయములేదు రమ్ము. (అని నడుచుచున్నాడు)

[అప్పుడు రుక్మిణియు హంసపదికయు ప్రవేశించుచున్నారు]

రుక్మి—హంసపదికా! సత్యభామ, మిత్రవింద, జాంబవతి, మున్నగు కాంతలు మేలుకొంచిరేమో యెఱుఁగుదువా?

హంస—అమ్మా! అందఱు మేలుకొంచిరి. అదిగో సత్యభామ నీతోఁ గలసి హృదయేశ్వరు దర్శనముసేయ నిటే వచ్చుచున్నది.

రుక్మి—ఏది! యేది! సత్యభామ?

[అప్పుడు సత్యభామ ప్రవేశించుచున్నది]

సత్య—అక్కా! ఈయుషఃకాలమున పానకోకిలనికరమే మనకు మేలు కొలుపులయ్యెను.

రుక్మి—హంసపదిక మనలను మేలుకొల్పుటచే బహూకరించి నానావిధముగా గాశికునిచేఁ బ్రబోధింపఁజేసినది.

హంస—అమ్మా! ఇది యాతని స్వయంప్రజ్ఞాలాఘవము గాని నాదోషము కాదు.

సత్య—అక్కయ్యా! అదిగో కాశిక సమేతులై భర్తగారిటే వచ్చుచున్నారు.

[అప్పుడు కృష్ణ కాశికు లెదురుగా వచ్చుచున్నారు]

కృష్ణ—వయస్యా! రుక్మిణీసత్యభామలిటే వచ్చుచున్నారు. హంసపదిక వెంటనున్నది. నీవు నా వెంట నుండుము.

కాశి—నేను వెంట నుండుటకు నేనేమి ఓటికివాఁడనా? మంచముక్రింద నిలుపుకొని పోట్టిబెట్టి యేమి చేయుటకును వీలులేక యాడుదాని చేత దెబ్బలు తినవలసి వచ్చెఁగాని లేకున్నచో నా—

రుక్మి-సత్య—(వారిదగ్గఱకు వచ్చి) ప్రాణేశ్వరా! జయమగుగాక! జయమగుఁగాక!

కృష్ణ—కళ్యాణులారా! శీఘ్రమే జలక్రీడా మహోత్సవ ప్రాప్తిరస్తు.

కాశి—తథాస్తు.

హంస—(నవ్వుచు) ఈ బ్రాహ్మణుని యాశీర్వచన మమోఘము.

కాశి—(కోపముతో) నాజోలికి నీవు రావద్దు. నా యాశీర్వచన మమోఘముగాకేమి? నీవరుస యేమియు బాగున్నదిగాదు. ఒకనిమిషముక్రిందట రుక్మిణీ సత్యభామలతో నీ వేదో నన్నుఁగూర్చియే చెప్పుచుంటివి. వారు నీమాటలు విని నన్నుఁ జూచి ముసిముసి నవ్వులు నవ్వఁదొడంగిరి. నీకు నాకు ప్రొద్దుటనుండియు మాటలు లేవుగదా! నాప్రచారము వారితోఁ జెప్పవలసినంత యవసరము నీకేమి వచ్చినది? నీయంతదానవు నీవు; నాయంతవాఁడను నేను. నీవమ్మగారి సేవకురాలవు నేనయ్యగారి మిత్రుఁడను. దాసీపుత్రికవు నీకే యింత తెగనీలుగుండగా నగ్రజాతి వాఁడను. నాకెంత సామంత ముండవలసినది? నీ కనులకు నేను తేలికగాఁ గనబడుచున్నాను కాబోలు! జాగ్రత్త!

హంస—నీకడుపులో ననుమానము నిన్నుఁ బీడించుచున్నదిగాని నీవిష యమున నేనెవ్వరితో నేమియుఁ జెప్పలేదు. అనేకావతారము లెత్తిన శ్రీమన్నా రాయణుని చెలికాఁడవగుటచే నీవును గొన్ని యవతారము లెత్తనేర్చితివని మాత్రము వీరితోఁ జెప్పఁదలంచితిని.

కాశి—ఏమి యవతారము లెత్త నేర్చితిని?

హంస—ఆయన నారసింహావతార మెత్తెను. నీవు గడియక్రింద గ్రామ సింహావతార మెత్తితివి.

కాశి—ఆమాటనే యెత్తవద్దని చెప్పితిని.

కృష్ణ—హంసపదికా! నీవూరకుండుము. కౌశికుఁడా! ఉడికినకొలఁది నుడికింతురు. కావున దానిమాటలు లెక్క చేయకుము.

రుక్మి—కౌశికుఁడా! అనుగ్రహించి క్షణ మాత్ర మూరకుండుము. పూజ్యుఁడైన గోపాలదేవుని శైశవ క్రీడావ్యవహారములచేతఁ బవిత్రీభూత మయిన బృందావనమునకు వచ్చితివి; కావున నిచ్చటి విశేషంబులఁ గొన్నిఁటి నందనందనుని నోట విని సంతసింతము.

సత్య—నా మనోరథ మిదియే. ప్రాణేశ్వరా! అదియేనా? యమునా తరంగిణి?

కృష్ణ—సుందరులారా!

మ. అదియే యయ్యమునాతరంగిణి, త్రిలోకైక ప్రపూజ్యంబు; ని
య్యదె బృందావన మస్మదీయమగు బాల్యక్రీడకుం దొల్లి యీ
యదె రంగస్థలమై తనర్చె; నహహా! యాయాటలుం బాటలున్
మదికిన్ జ్ఞప్తికి వచ్చెనేని యిపుడున్నా దేహ ముప్పొంగెడున్.

సుందరులారా! నాజనకుఁడు వసుదేవుఁడు. నేను జనియించిన కొన్ని నిమిషములకు నాకు లోకత్రయనృశంసుం డగు గంసునివలనఁ బ్రాణాపాయంబు శంకించి శిశువగు నన్ను నాడి నిఱికించుకొని యర్ధరాత్రంబున మధురాపురంబునుండి వ్రేపల్లెకుం జని పురుటాలగు యశోదాదేవి మంచమున నన్నుఁ బాఱవైచి పెద్ద లెఱుంగకుండ నమ్మహాత్ముం డరుగుటయు, నేను నందుని యింటఁ బెఱుగుటయు జగద్విదితవృత్తాంతములు గదా!

సత్య—ఈకథను నేను మాతండ్రి ముఖమున నింటిని.

రుక్మి—ఇవి మాయయ్య కథింప నే నాకర్ణించితిని.

కాశి—అలాగా! ఇంతగొడవ యున్నదని నేనెన్నఁడు నెఱుంగను జూడీ!

కృష్ణ—ఆదినములలో,

చ. భుజములఁ జల్దిచిక్కములు, మోవినిఁ బిల్లనగ్రోవి, మౌళి న
క్కజముగ బర్హిబర్హములుఁ గంఠమునం గురివిందపేర్లు, కా
ళ్ళఁ జిఱుతగజ్జియ, ల్గరముల న్మనికోలయు నొప్పియుండఁగా
నిజముగ గొల్లకందునయి నేనిటఁ గాచితి నాలమందలన్.

సత్య—ఆహాహా! విశ్వమోహనమైన నాఁటి మీదివ్యసుందరవిగ్రహమును జూచినవారెంత యదృష్టవంతులోగదా!

కాశి—అప్పుడొక పశువునై యీ మహాత్మునిచే గాపఁబడు భాగ్యము నాకబ్బినది కాదుగదా!

హంస—అబ్బ కేమి నీకోరిక సిద్ధించియే యున్నది.

కాశి—ఏమి నేను పశువునా? అట్లయిన మనమిద్దఱ మొకమందలోని వారమే.

హంస—అవమానపడి కోపగింపకుము. నిన్ను రక్షించుచుండుటచే యీయనకు గోపాలశబ్దము సార్థకమైనది.

రుక్మి—కౌశికుఁడా! కథాప్రవాహముల కడ్డుగట్టు వేయకుము.

సత్య—హంసపదిక నోటికి బుద్ధి చెప్పినచో నీముండ్లడొంక కదలదు.

కృష్ణ—ఈ బృందావనవిశేషము లింకనుఁ జెప్పెద వినుఁడు.

ఉ. హాయిగ మేపి పచ్చికబయళ్ళనుఁ గ్రేపుల, నిమ్మహానదీ
తోయములం గుతూహలముతో జలకేళి యొనర్చి సందడుల్
సేయుచు నాకులం బఱచి చిక్కములన్నియు విప్పి, యీతరు
చ్ఛాయల నారగించితిమి చల్దుల బువ్వము బంతులాడుచున్.

అనంతరమందు

మ. అనుమానంబులు లేని డెందములతో నాయాస మొక్కింత చెం
దని నెమ్మేనులతో విముక్త కచబంధశ్రేణితో నొండొరుం
గనుచుం బిల్చుచుఁ గేరుచుం దుముకుచు న్భాషించుచుం గానవె
క్కిన చెట్టెక్కక యాడుకొంటి మతిరక్తి న్గోతికొమ్మచ్చులన్.

కాళి—ఆపాట యాడుకొనవలయునని నాకుఁ జిరకాలమునుండి యభిలాషము కలదు.

హంస—నీవాడితివా కోఁతికొమ్మచ్చి యనుపేరు దానికి సార్థకమగును!

కాళి—అబ్బబ్బ! నాకీ హంసపసికతో సవతిపోరు వచ్చినది కదా! మాధవా! నానోట నిది యూపిరియైనను రానీయదేమి పాపముద్యా!

సత్య—పానకములోని పుడకవంటి యీ బ్రహ్మచారి పలుకులు సరకు చేయక మీ శైశవచరిత్రామృతము మాకుఁ గర్ణపేయముఁ జేయుఁడు,

రుక్మి—ఉత్తరోత్తరవిచిత్రములగు మీ క్రీడలు మఱిమఱి వినఁదలతు.

కృష్ణ—ముద్దుగుమ్మలారా! నా శైశవక్రీడలన్నియు వర్ణించుటకుఁ జాలా కాలము పట్టును. స్థానసందర్శనముచేత నెన్నియో జ్ఞప్తికి వచ్చుచున్నవి. అన్నిఁటి మాటకేమిగాని యిది ముఖ్యముగా వినుఁడు.

సీ. ముచ్చిచేసిన లక్క—బొమ్మలో యనఁ బసుల్
నెమరువేయుట మాని నిలిచియుండ
మంత్రౌషధముల మహిమంబుచేఁ బలెఁ
ద్రాఁచుపాములు మెచ్చి తలలు ద్రిప్ప
జాబిల్లి వెలుఁగునఁ జంద్రకాంతము లట్లుఁ
జేరువ శిలలెల్లఁ జెమ్మగిల్ల
వన కారునం బలె ననువొప్ప జిగురించి
మోడుమ్రాకులు వెండిమొగ్గ దొడుగ
హరిణములుఁ గూడఁ బారవశ్యమును జెంది
చలనములు మాని మోదబాష్పములు విడువ
నీమహీరుహశాఖపై నెక్కి తొల్లి
మురళి మ్రోయించితిని జగన్మోహనముగ.

కాళి—ఎన్నఁడో జరిగిన యీకథ వినుచు నేను కునికిపాట్లు మానియుండఁగా నిజముగా మురళి మ్రోయించినప్పుడు పశువులు నెమరు మానుట యొక యాశ్చర్యమా?

సత్య—దేవా! జగన్మోహనముగ మరల నొకసారి మురళీనాదము జేసి మమ్ము ధన్యులఁ జేయవేడెదము.

రుక్మి—ఆయనప్రస్తుతము మఱి కన్నదెవరు? సూనము వ్రేపల్లెలోనే జన్మించియుండును.

కృష్ణ—ఇందుముఖులారా! ఆలవాలు తప్పుటచేత నిర్వాపదని మునుపటి యట్ల శ్రావ్యముగ రాదు. అది యటుండ గాక యుక్తి చాతుర్యమున కెల్ల నైశవమే. నెచ్చెలీ చిఱుతప్రాయమునందే కడమ గొనుచు నీడు తేదుకదా.

క. అతిశయము సౌఖ్యప్రదమై
సతతము ప్రోత్సాహియై యశోక సంవర్ధనమై
ఋతువులలోన వసంతము
గతిఁ బ్రాయములందు బాల్యకాలము మెఱయున్.

[తెరలో]

ఓహో పరిచారకులారా! కృష్ణుఁ డెందున్నవాఁడు? తెల్లవారుచున్నది అర్ఘ్యప్రదాన మొసంగుటకు సమయముగుఁ బోవలయును.

కృష్ణ—(ఆలకించి) అదిగో! సాత్యకి బలభద్రులు నానిమిత్తము వెదకుచున్నారు. తెల్లవాఱవచ్చినది.

కాశి—ప్రాతఃకాలము. నా మొగమునఁ గనఁబడు విభూతి పెండెకట్ల వలెఁ దూర్పునఁ దెల్లరేఖలు తోఁచుచున్నవి. మైల వచ్చినప్పుడు పెట్టుకొను గంధంపుబొట్టువలెఁ జంద్రమండలము నంతంత తెల్లనై కనఁబడుచున్నది.

రుక్మి—భగవానుఁడు శీతమయూఖుఁ డస్తమింపఁ బోవుచున్నాఁడు.

కృష్ణ—కళ్యాణులారా!

తే. గీ. నిశయుఁ బవలును, నవ్వు వెన్నెలలు గాయు
మీ ముఖేందు మండలములు భూమిఁ గలుగఁ
దన యునికి నిష్ప్రయోజనం బని యెఱింగి
యరుగుచున్నాఁడు సిగ్గున నబ్జవైరి.

సత్య—ద్విజరాజానకు సంభవించుచున్న మహాపదకు ద్విజసంతతు లెంత విలపించుచున్నవో చూడుఁడు.

కాశి—అవును. ఇది మరణదుఃఖములాగుననే యున్నది.

కృష్ణ—ఈ విహంగముల కలకలధ్వనిని నే నిట్లు భావించెదను.

తే. గీ. [illegible] గనెడువేళ
[illegible]
[illegible]
[illegible] యెలుంగు.

కౌశి.—[illegible]! [illegible]
[illegible]—[illegible] ముల సల్పుదు.

కృష్ణ—[illegible] సాత్యకులు వచ్చుచున్నారు. మీరింక [illegible] ధరించి యమునకు రండు. [illegible]
స్త్రీలు—[illegible] (అని [illegible] చున్నారు)
[అంతట సాత్యకియు [illegible] ప్రవేశించు చున్నారు.]
కృష్ణ—([illegible])[illegible]! [illegible] చేయుచున్నాఁడను.
సాత్య—(కృష్ణునితో) [illegible]! [illegible]గాక!
కృష్ణ—వత్సా! సాత్యకి! అవగాహనము స్నానమునకు సిద్ధముగ నున్నదా?
సాత్యి—మీయాజ్ఞయే [illegible].
కౌశి—అది నోటిచివర నే యున్నది.

బల—తమ్ముఁడా! గోపాలకృష్ణా! ఈ బృందావన ఖేలనము, యమునా స్నానము మన మెన్నఁడో బాల్యమునం జేసితిమి.

కౌశి—ఆ దివసవిహారము [illegible] తీరినదికదా!

బల—ఇంకఁ గాళిందీస్నానము [illegible] తీరవలయును.

కృష్ణ—ఇప్పుడే యమునకుఁ బోయి ప్రభాకరున కర్ఘ్యవిధిఁ దీర్చి, జలకేళి సలిపింతము. రండు పోదము. (అని కొంత దూరము నడచుచున్నారు)

సాత్య—అదిగో! యమునానదీతరంగిణి వసుంధరాదేవి తాల్చిన కిల్గండ చందమున భాసిల్లుచున్నది.

బల—మన మిప్పుడు యమునా సైకతస్థలములమీఁద నడచుచున్నాము.

కౌశి—చల్లని యీయిసుకతిన్నెలమీఁదఁ బండుకొనుచున్నచో, హంసతూలికాతల్పముమీఁదఁ బండుకొన్నంత సౌఖ్యముగా నిద్దురపట్టును.

బల—(స్పర్శసుఖము నభినయించి) ఈ సమీర మెంత సుఖప్రదముగా నున్నది!

తే. గీ. పైకెగయు తరంగములఁ గుంపులఁ గలసి
క్రమత నెత్తమ్మి పూదుమారములఁ బెరసి
భక్తిఁ గాళింది పంపిన బంటువోలె
స్వాగతము నిచ్చు మనకు నీ చల్లగాలి.

కాళి—ఈ చల్లగాలికతనమున మఱల నా కన్నులు మూఁతలు పడుచున్నవి.

సాత్య—నీ కన్నులు మూఁతలుపడక తెఱచుకొన్న దెప్పుడు?

కృష్ణ—అన్నయ్యా! ఈ స్థానములన్నియు మనకుఁ బూర్వపరిచితములు సుమీ చూడుఁడు.

మ. జలజాతాక్షులఁగూడి వెన్నెలల రాసక్రీడల న్సల్పు తి
ప్పలు సుమ్మీయివి; మిత్రులం గలసి యుప్పట్లాడుకొన్నట్టి తి
న్నెలు సుమ్మీయివి; గ్రీష్మమందు బళులన్నీరంబు ద్రావించు రే
వులు సుమ్మీయివి; యిన్నింటింగనుఁగొనంబుల్లాసమ్మయిందోచెడిన్.

బల—అన్నియుఁ దలంపునకు వచ్చుచున్నవి. ఇందలి మన విహారములు మఱవఁదలఁచినను మఱపురానివి గదా!

సాత్య—పూజ్యులారా! మీచరణాగ్రనింద ముద్రితములైన యీస్థలములు మాదృశులకు సేవ్యములగు పుణ్యక్షేత్రములు.

కాళి—ఇనుక పాతఱవలెఁ దగునని వీరిలీలల నిఁక గట్టిపెట్టి వచ్చినపని చేయుదము. ఇదిగో నీటిదరికిఁ జేరితిమి.

సాత్య—అల్లదె భగవానుఁడగు ప్రభాకరుఁడు ప్రాగ్దిగ్భాగద్వారమునుండి వెడలు మృగరాజుచందంబున లోకానుగ్రహార్థమై బయలుదేరి మనకు దర్శనమిచ్చుచున్నాఁడు.

కృష్ణ—అవును.

చ. ఉదయధరాధరేంద్రమున నుద్భవమయ్యె నినుండు ప్రాక్సతీ
వదన లలాటభాగమున భాసిలు కుంకుమబొట్టుకైవడిన్
గదియఁగఁ బ్రాణనాథు బిగిఁగౌగిటఁ జేర్పఁగఁ గేలుజాపునాన్
ముదముగ నంబుజాతసుమము ల్వికసించె దళంబు లేర్పడన్.

బల—తమ్ముఁడా!

తే. గీ. అజ్ఞహితుఁడను కారాగృహాధికారి
కిరణమను తాళఁపుంజేతఁ గిటికి విప్ప
దళములను తలుపులను దీయ వెడలి నవ్వు
తుమ్మెదలు తమ్మివెడలుచుండె దొంగలట్లు.

సాత్య—

తే. గీ. ఒక్కచోటఁ బుట్టి పెరుగుచు నున్నవయ్యు
నొండొరుల బొసఁగట్టకయున్న వకట !
కలువ పూఁదమ్మి పూవుల కొలవకత
జ్ఞాతివైరమ్ముండును బుష్పజాతికైన.

కాశి—తెల్లవారకముందే సాంధ్యంతిరగుఁ బడిపోయినట్లు మన మిక్కడికి వచ్చినందులకు నదీదేవత మనలకు స్వాగతం బల్కి కిలించి నవ్వుచున్నదో యనునట్లు తెల్లదామరలు వికసించినవి. మా గోడలపై బంగారు కలశమీసిన జేగురుముద్దవలె సూర్యబింబ మిదయించినది. ఇఁక మనలకు కర్తవ్యమునకుఁ గడుగుఁగా.

బ్రహ్మణోత్తమ! కన్నఁ గర్తవ్య మేమున్నది?

తే. గీ. కమలమిత్రుండు దనుజవర్గంబుచేత
బాధలను బొందకుండఁగ భక్తి మెఱయ
నుభయసంధ్యల నర్ఘ్యంబు లొసగుచుంట
ద్విజులధర్మంబు, దానిని దీర్పవలయు.

కృష్ణ—అట్లయిన సలిలగర్భితమైన యంజలిబట్టి భగవానుఁడగు లోకబాంధవుం బ్రార్థింతము.

కాశి—(తనలో) సంధ్యావందన మంతయు మఱచిన నే నర్ఘ్య మెట్లు విడుతును? నోటిలో గొణుగుకొనుచు నందఱ నర్ఘ్యము విడిచినప్పుడు నేను నిన్ని నీళ్ళు క్రిందఁ బాఱఁబోయుదును.

అందఱు—(హస్తముల జలముం బట్టుచున్నారు.)

కృష్ణ—(సూర్యాభిముఖుఁడై) భగవానుఁడా! లోకబాంధవా!

శా. ఈవే చండగభస్తిమండలముచే నింకింతు వంభోనిధుల్
నీవే విశ్వహితార్థమై కురియుదెంతే వాన మేఘాకృతిన్

ఈవే చేయుదు భస్మరాశిగ వనానీకంబు దావాగ్నివై,
యీవే పెంచెద వెల్ల యోషధుల రేవెలింమండవై వెన్నెలన్.

క. జగదుత్పత్తిస్థితి లయములు
నిగమాత్మక మూర్తి; నీదు నిత్యోదయముల్
జగత సంకరణములకో
యగచంచర! సియహారహాస్తమయంబుల్.

పాత్య — స్వామీ! పద్మబాంధవా!

తే. గీ. దక్షిణో త్తరాయణములు దర్శపౌర్ణ
మాసులుం గ్రహణంబులు, మాసములును,
షడృతువు లహోరాత్రముల్, సంధ్యలు నివి
తపన! నీదు సంచారభేదములు కావె?

కాశీ — తండ్రీ! సూర్యనారాయణమూర్తీ!

T
894.8132
LAKG

ఉ త్సా హ మా లి క

ఎవనిఁ జూచి కలువపూవు లిట్టె మూతి ముడుచునో
యెవనిఁ గాంచి తమ్మిచంక లెగురవేసి నవ్వునో
యెవని మొగము కుంపటట్టు లెట్టుబాటియుండునో
యెవని యెండ క్షణముఁగాగ నెల్ల చలియుఁ బోవునో
యెవఁడు పొడమ బొజ్జలోన నెంచరాని యాఁకలౌ
నెవఁడు గ్రుంగఁ గనులనిండ హెచ్చునిద్ర వచ్చునో
యెవఁడు చందమామఁ గూడి యేగు తోడుదొంగయో
పవలు జేయునట్టి నీకు బత్తితోడ మ్రొక్కెదన్.

కృష్ణు — హే భువనగేహ! శతిముఖ చతుర్ముఖ ప్రముఖ నిఖిల బర్హిర్ముఖ సంస్తూయమాన మహామహిమాభి శోభితాయ, పద్మినీ మత్తకాశినీ కిలికించిత క్రియాపాటవహస్తాయమాన సహస్రమయూఖ మండలవిభ్రాజమానాయ, మహాంధ

కార దంతావళ నిర్మూలనాభీల సంరంభ సమన్విత [illegible] సర్వలోకలుషాప హారిణే భగవతే కర్మసాక్షిణే నమస్తే. (అని [illegible] కృష్ణుని నెత్తిలో పైనుండి తమ్మి పడును.)

కృష్ణు—(కోపముతో [illegible]) అరె దురాత్మా! గర్వాంధ కార ప్రస్తుత హృదయా! నిస్సార [illegible] ఎవండవుగా నీవు? (అని పైకిఁ జూచును.)

బల—(తెల్లబోయి) తమ్ముఁడా! గోపాలకృష్ణా! ప్రళయకాల రుద్ర భయావహాకారుఁడవై, శ్రవణపుటంబు [illegible] నయనగోళంబులనుండి కోపవిస్ఫులింగంబులు రాలనేల యీరీతి నాగ్రహించెదవు? సకలలోకబాంధవుఁడ వగు నీయెడ నెవ్వఁడేని యపచారము గావించెను? సత్యంబు చెప్పుము.

కృష్ణు—అన్నయ్యా! సకల భూతసుఖప్రద ప్రభావుండగు ప్రభాకరునకు విధివిధాన పురస్సరార్ఘ్యప్రదాన లోలుండనై హస్తాంజలిన్యస్త గంగోదకుండనై నిమీలితనయనారవిందుండనై హృదయారవిందనిష్ఠితసుందర [illegible] సగుణ [illegible] డనై పరమనిష్ఠాగరిష్ఠుండనై యుండ, దోసిట నిష్ఠీవనంబు పడియె. [illegible] కోప కారణము.

*తే. గీ. తనకు నపకార మీరీతి జనన మొంద
మహిత కోపాగ్ని దందహ్యమానుఁడైన
కమలహితనేత్ర విస్ఫులింగం బనంగ
దమ్మలపుటుమి బడియె హస్తంబునందు.

సాత్య—కటకటా! యదుకుంజర కోపవహ్ని శలభాయమానుం డగు మందభాగ్యుఁ డెవఁడో గదా!

కౌశి—(తనలో) కొంపత్రవ్వి యీపని నేను చేయలేనుగదా! ఏమో పాపకర్మ మెవ్వఁడెఱుఁగును?

కృష్ణ—(కోపముతో) శ్రీమచ్చతురానన పంచానన షడానన సహస్రానన వజ్రాయుధ పంచాయుధ సిద్ధ సాధ్య యక్ష గరుడ కిన్నర కింపురుష విద్యాధరాద్యఖిల ఖేచర సమూహంబులు తద్రక్షణార్థము ప్రతిఘటించి నిల్చిననిల్తురుగాక! దైత్యరాడ్గర్వనిర్భేదక సువర్ణనమహోభిరాగమై బృందారకేంద్ర త్రిదివసామ్రాజ్యైడ సంరక్షణధురంధరమై ప్రళయ సమయకృశానుశిఖా ప్రతిమానసాజ్వల మహాకీలికా [illegible] యలరు నిర్వక్ర పరాక్రమస్ఫురిత చక్రాయుధంబుచే నద్దురాత్మునిఁ [illegible] కలితిం గావించెద,

సాత్య—ఈ యమునాదేవి యెవ్వఁడో మంచి ప్రభావశాలియునుగదా !

కాశి—ఈ జలదేవత నడిగినఁ దెలియునేమో ?

కృష్ణ—(కోపముతో) ఓ యమునా ! జలాధిదేవతా ! అకుటిలస్వభావనామధేయాదుల నెఱింగింపవేని, దుష్టరాక్షసవిరాముఁడగు రఘురాముండు రత్నాకరము బంధించిన చందంబున నిన్ను ప్రకు బంధించెద. కావున సత్యంబు దెలియఁ బల్కుము.

[తెరలో]

ఓ మహాత్మా ! ఈ యపరాధము గావించిన పుణ్యభాగ్యుఁడు నిషధగిరిపైనున్న మణిపురం బేలు గంధర్వుండు గయుండు.

కృష్ణ—ఓ బలదేవా ! ఓ సాత్యకీ ! ఇటు వినుండు.

చ. జలనిధు లింకుగాక, కులశైలము లేడును గ్రుంకుఁగాక, యా
జ్వలనుఁడు వేఁడిమి న్విడిచి చల్లదనంబును దాల్చుఁగాక, యీ
జలజహితుండు పశ్చిమదిశం జనియించెడుఁగాక యింక నా
ఖలు గయు నుత్తమాంగమును ఖండనచేసెదఁ జక్రధారలన్.

మఱియు

ఉ. ఈవిధి నద్దురాత్ము వధియింపక పోవుదునేని దేవకీ
దేవికిఁ బుణ్యమూర్తి వసుదేవునకుం దనయుండ గానిఁకన్
ధీవినుతప్రభావులగు దేవర కేననుజుండ గానిఁకన్
పావనమైనయట్టి యదువంశమున న్జనియింప లేదికన్.

సాత్య—మహాత్ములారా ! శ్రీకృష్ణ బలదేవాదులారా ! మీ రాగ్రహవిముక్తులు గావలయునని వేఁడుచున్నాఁడ. అవతారమూర్తులగు మీ రలుకఁబూన జగంబులు తాళఁజాలవు.

బల—అవును, దండ్యుఁడు దండింపఁబడును గదా ! ఇఁక నలుకతో బనిలేదు.

కాశి—(తనలో) ఆగ్రహమునుండి మీరు, భయమునుండి నేను యిప్పటికి విముక్తులమైతిమి.

కృష్ణ—సాత్యకీ ! ఆగ్రహాగ్రహంబు విడిచెను. జలక్రీడకు రావలదని యదువంశజనంబునకుం దెలిపి వారిని సపరివారముగా ద్వారకానగరమునకుఁ గొనిపొమ్ము.

*తే. గీ. బలునిహితుఁ జేసి ప్రేమ మీఱఁ దరిగి
కాంచి నందయశోదల గారవించి
ద్వారకకు సత్వరంబుగ వచ్చి పడుపఁ
బ్రతినఁ బాలింప లోకముల్ ప్రస్తుతింప.

సాత్య—చిత్తము. (అని శ్రీ—లో.

చ. జలజదళాక్షులం గలసి సారవసంతమునందు హుందు ని
ర్మల యమునాతరంగిణి జలంబులఁ గ్రీడ యొనర్ప నెంచఁగా
ఖలు గయుఁ గూలుపం బ్రతినగైకొనగ్రజు; మానవుం డెదం
దలఁచిన దొక్కటౌను మఱిదైవమొనర్చున దన్యమయ్యెడున్.

(శ్రీకృష్ణ బలరాము సాత్యకులు నిష్క్రమింతురు)

కాళి—(తనలో) సరిగా నే ననుకొన్నట్లే జరిగెను. ప్రద్యుమ్న మేలు కాంచినతోడనే పిల్లి నాకంట చెప్పగు పడినప్పుడే ఈ కార్యములకు విఘ్నములు గల్గునని నేను నిశ్చయముగ నెంచితిని. నా కంటె బుద్ధిమంతుల మను కొని వీరు నాయుపదేశములు పాటింపరు గాని యెట్టకేలకు నాపలుకులే వేదాక్షరములట్లు జరుగును. ఇంక నీతిగుగు సమయమునకే హంసపదికను చెల్లయిన గర్వభంజనము చేయవలయును. అప్పుడు గాని నాయుక్కు అంటదు.

(నిష్క్రమించుచున్నాడు)

శ్రీ

ప్రచండ యాదవ నాటక

మను

గయోపాఖ్యానము

ద్వితీయాంకము

[అప్పుడు పుష్పదంతుఁడు ప్రవేశించుచున్నాఁడు]

పుష్ప—(తనలో) నేఁటిప్రాతఃకాలమున గయమహారాజుగారు నన్నుం బిలిచి మంత్రీ! పుష్పదంతా! నేను చిత్రరేఖాసమేతుండనై బ్రహ్మలోకమున కరిగి భక్తవత్సలుఁడగు పరమేష్ఠి నుపాసించి వరములం బడసివచ్చెద. నేను మరల వచ్చువరకు మణిపురము శ్రద్ధతో రక్షించుచుండుమని యానతిచ్చి చనిరి. పద్మగర్భుఁడు వారిభక్తికి మెచ్చి యేవరము లిచ్చెనో, బ్రహ్మలోకమునందలి విశేషము లెవ్వియో గనుంగొనవలెనని నాకుఁ గుతూహలమగుచున్నది. కావున మహారాజుగారు వచ్చిరేమో యెఱిఁగి వారిం దర్శించెద. (అవి యాకసమువంకఁ జూచి) ఓయీ! కంచుకీ! మహారాజుగారు బ్రహ్మలోకమునుంచి వచ్చినారా? ఏమనుచున్నావు! ఇప్పుడే వచ్చి మహారాజుగారు భార్యాసమేతులై మందిరమునఁ గూర్చున్నారా! సరిసరి నేనిప్పుడే పోయి వారిని సందర్శించెద.

ఇది విష్కంభము

[అంతట గయుఁడు వానిభార్యయగు చిత్రరేఖయు, మంత్రి పుష్పదంతుఁడును ప్రవేశించుచున్నారు]

పుష్ప—బ్రహ్మలోకావలోకనమున ధన్యులగు దంపతుల కభివాదము సేయుచున్నాఁడను.

గయు—మంత్రీ! పుష్పదంతా! నీకుఁ గళ్యాణమగుగాక!

పుష్ప — దేవా! ఈ విమానగమనముచేతను, గంధర్వుల సేవచేతను మీమనంబులు మహానందము నొందె గదా ప్రభూ!

చిత్ర — ప్రభూ! ఈ విమానగమనమే మహానందప్రదముగా నుండెను.

గయుఁ — నిజమే, అతివేగముగం బోవుచు మేము క్రిందికిం జూడ,

మ. ఘనశైలంబులు లోష్టరాశుల పగిది న్గన్పట్టెఁ జూపట్టె గొ
ప్పనదుల్ సూక్ష్మజలప్రవాహముల క్రియన్, భాసిల్లె నానామహా
వనము ల్హ్రాసతృణప్రరోఁచిన గగుర్పాటుల్వలెన్; మించెఁ బ
ట్టనము ల్పుట్టలభంగి వల్మికరింద్లగతి నేత్రద్వంద్వసంతుష్టిగన్.

పుష్ప — భూలోకమే యింత దర్శనీయమైనప్పుడు బ్రహ్మలోకముమాట వేఱె యడుగవలయునా?

గయుఁ — ఆ సత్యలోక సౌందర్యము వర్ణింపఁగలవాఁడీ త్రిభువనంబుల లేఁడు. వేయేల! సరస్వతీకళత్రుండైన యప్పరమేష్ఠియే తన లోకము వర్ణింపఁజాలఁడని నేఁ దలంచెద; చూడు.

తే. గీ. మందిరంబులు విజ్ఞానమయము లచట
నాసనంబులు ప్రణవ మంత్రాత్మకములు
పరమహంస లాభూములఁ బ్రాఁతకాఁపు
లుపనిషత్తులు పనికత్తె లోలగమున.

ఆ రామణీయకము మఱువవలంచినను మఱపురాకున్నది.

చిత్ర — ప్రాణనాథుకా! ఆ బ్రహ్మలోకముముందట మనపురంబు నంతిపురంబు, భవనంబు, నుపవనంబు, చంద్రప్రకాశమునకు దీటుకాని నక్షత్రకాంతి చందంబున నున్నవి. ఇంక మఱపు వచ్చుటెట్లు?

గయుఁ — ఆ మందాకినీ కందళిత సుందరారవింద సందోహంబులును, దన్నదీజలబిందుసమ్మిళిత మందమందానిలంబులును, మందార సంతాన పారిజాతాది దివ్యతరుకిసలయ కుసుమసౌరభంబులును, నేత్రోత్సవముగాఁ గాంచి, యనుభవించి, తనిసి మరల స్మరించి సుఖించు పుణ్యం బెంతవారలకు లభించును. మేరుధరాధర గహ్వర ప్రతిమానంబులగు చతుర్వక్త్రంబులనుండి చతుర్వేద సారం బొనరించుచు మునిశార్దూలసంపూజితపదాబ్జాతుండై, యబ్జాత పీఠాసనాసీనుండై, యబ్జాతసంభూతుండు భూతనిర్మాణం బొనరింప సందర్శింపఁగల్గెఁగదా?

మ. కనకాంభోరుహసౌరభంబులను [illegible]
ఘనకల్లోలనటన్మరాళవితతి [illegible]
వనమౌ తజ్జలమందు గ్రుంకులిడి [illegible] సం
జనితస్వాదుమరందమౌ సలిలము [illegible] ద్రావితిన్.

చిత్ర—పుష్పదంతా! [illegible] చూడు.

చ. చతురత సామగానమును సల్పుచు [illegible] యా సర
స్వతికి మనఃప్రమోదమును సల్పఁగ; [illegible] కేలమెుఁటి భా
రతియును ప్రాణనాథు మది రంజిలఁజేసెను. నా పురాణదం
పతులను నెంత చూచినను భావము [illegible] దత్తుడిన్.

పుష్ప—అమ్మా! మీ యదృష్ట మస్యజనదుర్లభము.

గయుఁ—పుష్పదంతా! ఇప్పుడు [illegible] జీవన్ముక్తుఁడ నైతిని. ఎట్లన?

మ. అరవిందాసనుఁ గొల్వఁబోవుటను ధన్యంబయ్యె దేహంబు; త
చ్చరణాబ్జంబులఁ బూజసేయుటను శస్తంబయ్యె హస్తంబు; త
ద్వరమూర్తి న్గనుట న్ఫలంబుగనె నేత్రద్వంద్వ; మాతేజమున్
స్థిరభక్తి న్మదినిల్పఁ బావనత గాంచె న్మానసం బెంతయున్.

చిత్ర—ప్రాణేశ్వరా! ఆనందనిలయంబగు [illegible] లోకంబు సందర్శించినందుకే యింత పరవశులమగుచుంటిమి. భక్తజనవత్సలుఁడు, దయామయుఁడు నగు నా హిరణ్యగర్భుఁ డొసఁగిన వరంబులం దలఁచిన నెంతవిగతాత్ములమగుదుమొకదా?

పుష్ప—దేవా! మాటలసందడి నడుగమఱచితిని. భగవానుఁడు కనకగర్భుఁడు మీకేమి వరంబు లొసఁగెను?

గయుఁ—చతురాననుఁడు నా భక్తికి మెచ్చి నన్ను వరంబులఁ గోరుమని యడిగె. అప్పుడు నే నిట్లంటిని!

మ. ధనమీయంగదె పాత్ర యాచకులకు న్దానంబుఁ గావింపఁగా,
ఘనబాహాబల మీఁగదే కుజనశిక్షా దీనరక్షార్థమై

మననీయంగదె చాలకాలమును బ్రహ్మజ్ఞాన మార్జింపఁగా
జననీయంగదె ధర్మమార్గమున నిచ్చల్లోక సౌఖ్యార్థమై.

పుష్ప—ఇంతకంటె నభ్యర్థనీయములగు వరములేవి ?

చిత్ర—ఈవరములను గ్రహించుటచేతనే మేము కడుధన్యులమైతిమి.

గయు—కావుననే యాగిరిజేశుఁడు నా శిరముమీఁద నే గాని శరీరము మీఁద నిచ్చలేదు.

పుష్ప—అమంగళము ప్రతిహతమగుఁగాక !

చిత్ర—అశ్లీలముల నాడెదవేల ?

చ. సరిసరి యేటిమాటలిఁకఁ జాలును మీనుడి యార్యపుత్ర ! యీ
సరసిజగర్భు పాదజ ద్వయసేవల, దొంటికన్న సు
స్థిరవిభవంబులం బడయఁజెల్లునుగాని యమంగళంబు లీ
సరణిని బల్కనొప్పునె విషాదము గల్గదె విన్నవారికిన్.

గయు—(భార్యమీఁద జేయివేసి) ఓ మణిపురాధినాథ గంధర్వ సార్వభౌమ పట్టమహిషీ ! నిరంతర పరంతప శుంభత్ప్రతాపోదయుండును, ప్రజ్ఞామయుండును, అగు నీ గయుఁ డశ్లీలములచేత భంగమొందునా ? అదియునుంగాక యిప్పుడు నా సహజప్రతాపంబునకు పరమేష్ఠి వరప్రభావంబు తోడైయుండ భయమునకు కవకాశమే లేదు. ఆహాహా ! యువిదలెంత భీరువులు ! ఆనందాతిశయమునఁ బరవశుండనై పలికిన యర్థము లేనివాక్యమున కింత వెఱవవలయునా ?

చిత్ర—హృదయేశ్వరా ! ఆ మాటమీనోట వెలువడినదిమొదలు మనస్సు కీడును శంకించుచున్నది.

పుష్ప—అమ్మా ! మీహృదయదౌర్బల్యమే భయకారణము.

[తెర లో]

తే. గీ. ఒనర పట్టాభిషేక మహోత్సవముల
మణిపురాధీశు లెక్కెడు మదగజంబు
కటకటా పోయె దివికి నిష్కారణంబ
చట్టమగు నింద్రగజమును జూడ ననఁగ.

[అందఱు భయముతో నాలకించుచున్నారు]

చిత్ర.—ప్రాణేశ్వరా! ఈ యశుభముచే నా హృదయము కంపమొందుచున్నది.

పుష్ప—అమ్మా! అతిభయమునంది మహారాజు మనస్సును కలంపకుము.

గయు.—(భార్యపైఁ జేయివైచి) సుందరీ! ఇది భయమునకు స్థానము కాదు. ఏలయన నా భద్రగజము నా పితృపితామహుల నాఁటనుండి యుండుటచే మిక్కిలి ముసలిది. వృద్ధజంతువులు కాలధర్మమునొందుట లోకవృత్త మెఱింగిన వారికి వింతకాదు. అదియునుం గాక,

తే. గీ. మదపుటేనుంగు వడెనంచు మఱుఁగనేల?
జన్మమెత్తినపిదప నేజంతువైన
బ్రహ్మకల్పాంత మగుదాఁక బ్రతుకఁగలదె?
మరణ మెప్పుడైన నున్నదె మనకు నెల్ల.

కావున సర్వజనులును సిద్ధముగా నుండవలయును.

[తెరలో]

నిజము గంధర్వా! నిజము! సర్వజనులును మరణమునకు సిద్ధముగా నుండవలయును. నీవును సిద్ధముగా నుండుము.

తే. గీ. అవనిభారంబు హరియింప యదుకులమున
నవతరించిన యాదినారాయణుఁడు
దేవకీసూతి నీతలఁ ద్రెవ్వసేయుఁ
జండతరమౌ సుదర్శన చక్రధార।

చిత్ర, గయు—హా! పరమేశ్వరా! (అని మూర్ఛిల్లుచున్నారు)

పుష్ప—(చెవులు మూసుకొని) హరి హరీ! ఎంత కష్ట మెంత కష్టము!

గయు—(తెలివివచ్చుకొని) హా! అతిదారుణమైన యీ వచనము లెవ్వరివో కదా!

పుష్ప—దేవా! ఇది యశరీరవాణి యని తోఁచెడివి.

చిత్ర—(మూర్ఛఁ దెలిసి దుఃఖముతో) హా! హృదయేశ్వరా!

తే. గీ. దేవకీసూతి సుజనవిధేయుఁ డండ్రు
భక్తవత్సలుం డండ్రు కృపాళుఁ డండ్రు

అసుర కంఠలుంఠనమైన యతని చక్ర
మనపరాధులమీఁది కెట్లరుగునొక్కొ.

పుష్ప—అమ్మా! కాలంబు గడియదు మించుక యూరడిల్లుము.

చిత్ర—కారణం బరయనేల? చంపఁదలచినవారికి కారణ మెందుకు?

మ. బలి యజ్ఞ మొనరించె విఘ్నమునకు లోపంబెద్ది గావించె ని
శ్చలబాహాబలశాలి వాలి రఘువంశస్వామికిన్. ధారుణిన్
బలవంతు ల్బలహీనులం బొదివి చంపంజూతురే కాని, హా!
కలదే! ధర్మపథానువర్తనము లోకంబందు నెవ్వారికిన్.

గయు—ఓ వాసుదేవా! శిష్టవత్సలా!

సీ. అగ్నిసాక్షిగఁ గొన్న యంబుజాక్షిని కాని
కలనైనఁ బరకాంతఁ దలఁచి యెఱుఁగ
నాటపాటలనైన నరసి సత్యమె కాని
యనృతంబు నెన్నఁడు నాడి యెఱుఁగ
సిరులు హెచ్చుకొలంది సేవఁజేయుటె కాని
మానసంబున నిన్ను మఱచి యెఱుఁగఁ
నలుక యెంతగ నున్న నభయమిచ్చుటె గాని
శరణన్నఁ బగతునిఁ జంపి యెఱుఁగఁ
జేయరాని దుష్కార్యము ల్చేసి యెఱుఁగ
బలుకరాని దుర్భాషలఁ బలికి యెఱుఁగ
నడువరాని దుష్పథముల నడచి యెఱుఁగ
నిట్టి నను జంప కారణమేమొ యెఱుఁగ!

పుష్ప—ఓ యశరీరవాణీ! భగవంతుఁ డగు దేవకీనందనుఁడు నిష్కారణంబుగ నీ మహాత్ము నేలఁ జంపఁదలఁచె?

[తెర లో]

ఈదినమునఁ బ్రాతఃకాలమున బ్రహ్మలోకావన కుతూహలమ్మున గయుఁడాకాశగమనంబు సేయుచు యమునాతరంగిణిలోఁ బ్రభాకరునకు నర్ఘ్యప్రదానతత్పరుఁ డగు వాసుదేవుని హస్తాంజలి నిష్ఠీవనంబు వైచె. అదియే వాసుదేవునకు క్రోధకారణము.

గయుఁడు—హా! దేవకీనందనా! ఆకాశ సంచారినై ధరామండలంబున దేవర యర్ఘ్య మొసంగుచుండుట యెఱుంగక నిష్ఠీవనంబు చేసితిని. అంతియకాని బుద్ధిపూర్వకముగా నపచారంబుఁజేసి యెఱుఁగ. నీవాసమయంబున మహీతలంబున నున్న వార్త విన్న నీ చరణాబ్జంబులకడ వ్రాలక మిన్నకుందునా? నీ సందర్శనము కంటె సత్యలోకావలోకన మెక్కుడు ఫలదాయకమే? అదియునుం గాక నీకు,

శా. గంధర్వు ల్సుర సాధ్య యక్ష గరుడ ల్గారాపు భక్తుల్గదా!
గంధర్వుం డను నీదు భక్తుఁడ నినుం గాకన్యుఁ గొల్వన్గృపా
సింధూ! దోసము లున్నవారినయిన న్జేపట్టుదే దోషసం
బంధంబు ల్గనరాని నన్ను వధియింపం బూనుటల్ న్యాయమే.

చిత్ర—అయ్యో! మందభాగ్యుల నెవ్వ రుద్ధరింపఁగలరు?

మ. మునులున్ జ్ఞానులు భూసురు ల్ప్రతిదినంబు న్దేవతాదర్శనం
బున భక్తాళి కకాలమృత్యుహరణంబు న్పాపనాశంబు నౌ
నని భాషింతురు భారతీసహితు బ్రహ్మం గాంచి సేవించి వ
చ్చిన మాకు న్విపరీతమై బరిణమించె న్దత్ఫలం బక్కటా!

పుష్ప—దేవా! దేవీ!

అ. వె. ఆయు వధికమగునె యాశీర్వచనశక్తి
శాపకారణమునఁ జావుకలదె?
క్షయము, వృద్ధి, సకల జంతుజాలమునకు
గాలవశముచేతఁ గలుగుఁగాక?

గయు—పుష్పదంతా! నీమాటయే నిజమని తోఁచుచున్నది. కాదేని,

మ. చలికి న్వానకు నెండకోర్చి శతవర్షంబు ల్సమాధి న్హిమా
చలశృంగంబున నే నొనర్చు తప మీచందంబున న్నేఁడు ని
ష్ఫలమౌనే? సురలిచ్చినట్టి వరము ల్వ్యర్థంబులౌనే? దురా
శలచే స్రుక్కుటెగాని. ఘోరతపము ల్సంబాధకంబు ల్సుమీ.

ఇందు నాయదృష్ట మన్యథా యగు నేని—

తే. గీ. హోమములు యాగములు నిష్ప్రయోజనములు
నిగమపాఠము ల్నిష్ఠలు నిష్ఫలములు
అమరసేవలు నుతులు నిరర్థకములు
నీరజాక్షాది దివ్యులు నిష్కరుణులు.

చిత్ర—కటకటా! నే నింక నా యదృష్టమునే నిందించుకొనవలసి యున్నది. ఏలయన?

తే. గీ. నేను నోచని నోములు నేను మ్రొక్కఁ
బోనివేల్పు నాచూడని పుణ్యభూము,
లేను సేయని దానంబు లెందు లేవు,
ఇన్నిటి ఫలంబు లిటులయ్యె నేమి చెప్ప!

గయుఁడు—దేవీ! ఇట్లు మనయదృష్టముల నిందించుకొని వగచినఁ బ్రయోజనమేమి? నేను ప్రాయోపవిష్టుఁడనై చిత్తసన్న్యాసంబు స్వీకరించి హరిచక్రప్రయోగంబు నిరీక్షించుచుండెద. కావున నాయెడ నీ వాస వీడి యంతఃపురంబునకుం జనుము. నీ వెల్లవిధంబుల ధన్యవు.

మ. వరవంశంబున జన్మమొందితివి, నాభాగ్యంబున న్బత్నివై
చిరశుశ్రూష యొనర్చి, తెల్ల గురుల న్సేవించి మెప్పొంది తీ
సరికిన్నీకును నాకుఁదీఱె ఋణ, మోచంద్రాస్య! నన్నున్నిరం
తరమున్ నెమ్మదినుంచుకొమ్ము కరుణన్ సైరింపునాతప్పులన్.

ఓయీ పుష్పదంతా!

మ. చెలివై, చుట్టమవై, యమాత్యుఁడవునై సేవించి తిన్నాళ్ళు ని
శ్చలభక్తి న్మము; నీసహాయమున రాజ్యం బూర్జితంబయ్యెఁ బి
ల్లలకు న్జిన్నతనంబు, గోలసుమి యిల్లాలెంతయు, న్నాదు బి
డ్డలు నీబిడ్డలు, నీదె భార మిటులౌట న్బోదు నిశ్చింతతో.

చిత్ర—హా! ఎంత కష్ట మెంత కష్టము! నేను క్షమించుటకు మీకలనఁ దప్పు లెన్నఁడైన గలవే? మీవచనములు నా హృదయమును విదారించుచున్నవి. (అని యాకసమువంకఁ జూచి) ఓ చక్రపాణీ! నందనందనా!

సీ. అన్యకాంతలు తల్లులని మనంబున నెంచు
పరమ పావనుఁడు నా ప్రాణవిభుఁడు
అపకారులకు నేని హాని సేయఁగ లేని
వరకృపాళుండు నా ప్రాణవిభుఁడు
మూడు మూర్తులసేవ ముప్పొద్దు లొనరించు
భక్తశేఖరుఁడు నా ప్రాణవిభుఁడు
జగము క్రుంగినగాని సత్యంబు దప్పని
ప్రథమానకీర్తి నా ప్రాణవిభుఁడు
వేదములు నాల్గు శాస్త్రంబు లైదు నొకటి
క్రమత నేర్చిన ఘనుఁడు నా ప్రాణవిభుఁడు
ఇట్టి ధన్యు నిట్టి మహాత్ము నిట్టి ధీరుఁ
జంప నేఁటికిఁ దలఁచితో జలజనాభ!

పుష్ప—దేవా! ఈ భారము మీ సేవకుఁడు సహింపలేఁడు. అతఁడును మీ వెంట వచ్చి జనార్దన చక్రధారకెఱయై మహారాజాన కనుచరుఁ డన్నమాట సార్థకము జేసికొనును.

చిత్ర—ప్రాణేశ్వరా! పుష్పదంతుఁడు వచియించినట్లు మే మందఱము మిమ్ము ననుసరింపవలసినవారమే.

గయుఁ—మీ రెంత వెఱ్ఱివాండ్రు. త్రివిక్రమచక్రధారాగతికి నే నేగాని మీరర్హులు గారు. ఏలయన?

తే. గీ. కమలగర్భుని బొడ్డునఁగన్నవానిఁ
బాదములయందు జాహ్నవిఁ బడయువాని
శ్రీమనోనాథుఁ బరిభవించితిని గాన
దుష్టుఁడను నేనె యిందు వధ్యుఁడను నేనె.

చిత్ర—ఆర్యపుత్రా! పతివ్రతల మార్గము ననుసరింప నా కనుజ్ఞ నొసంగుఁడు. కులాంగనల కిది యుత్తమ మరణంబుగదా!

ఆ. వె. చందమామతోడఁ జంద్రికయును బోవు
మేఘమాలతోడ మెఱపుపోవుఁ
బ్రాణవిభునితోడ వరపతివ్రతపోవుఁ
బ్రకృతి ధర్మమిట్లె జరగుచుండు.

గయుఁడు—(భయముతో) అయ్యో! అదిగో రివ్వుమని వినఁబడుచున్నది. త్రివిక్రమప్రయుక్తంబగు చక్రంబు గాఁబోలు! హా! హతోఽస్మి హతోఽస్మి.

చిత్ర—హరి హరీ! ఎంతకష్ట మెంత కష్టము?

పుష్ప—(దిక్కులఁ జూచి) అయ్యో! ఇది వాయుధ్వని గాని చక్రధ్వని కాదు. భీతిచే మతి కలఁగినవారికి నన్నియు భయస్థానములే యగును.

గయు—అట్లయిన నాకొక ముహూర్త మాయువు కలదు. కావున నేను త్వరపడి చెప్పవలసినది చెప్పుచున్నాను. దేవీ! వినుము.

సీ. చిత్రసేనకుమారు క్షితి నేలుకొమ్మను
మేను పోయినదారి నేగుమనుము
తమ్ముగుఱ్ఱలమీఁద దయయుంచు మనుము నా
భృత్యులఁ బ్రీతితోఁ బెంపుమనుము
మంత్రివర్గముమాట మోళి దాల్పుమనుము
చుట్టాల నెనరుతోఁ జూడుమనుము
తర్పణంబులు నాకుఁ దఱచు సేయుమనుము
తనచేతినీళ్లె యాధారమనుము
తే. గీ. అనుఁగుబిడ్డలకెల్ల ముద్దంటిననుము
మానసంబున నామాట మఱువుమనుము
ఏనొనర్చు తప్పులు. క్షమియింపుమనుము
గురుజనంబుల బ్రతిమాలుకొంటి ననుము.

చిత్ర—మహాత్మా!

* తే. గీ. కమ్మతావుల నీను గంధమ్ముతోడ
మహితమందార కుసుమదామములతోడ
దనరు నీమేడ హరిచక్రధార చేత
కర్పణము జేసి పోదునే యంతిపురికి

పడతికి భర్తృవియోగంబే దుస్సహంబు. అఖిలోకసామాన్యమగు సమయము గాక బలవన్మరణమైనప్పుడు దుఃఖ మనుభవైకవేద్యముగాని వర్ణింపఁదలవిగాదు. హా! తనయులారా! నేను మందభాగ్యనయినను మీలో నెవరైన సవ్యక్షణంబు నుండఁగాదా? అందఱు పున్నెము లొక్కవరుసనే యుండవలయునా?

పుష్ప—దేవా! దేవీ! మీ రీవిధమున వాపోవుటవలనఁ బ్రయోజనము లేదు. ప్రాణమున్నంత కాలము బ్రతుకఁ బ్రయత్నింపవలయును గదా? మొదటినుండియు మన కనేక వరంబులిచ్చి యత్యాదరంబున మనల రక్షించిన యాపితామహు శరణంబు వేఁడుట కర్జంబు. ఆతండు భక్తజనసులభుఁడు. శరణంబవశ్యంబొసంగును

గయు—హా! ఇది యొక వెఱ్ఱి. లోకభయంకరంబుగఁ జక్రాంకుఁడు వధియింపఁ బ్రతినఁ బూన హంసవాహనుఁ డాటంకము జేసి శరణ నొసంగఁ జాలునే? అయినను ప్రయత్నలోప మయ్యెనని మీరు విచారింపకుండ నేనీతనయుని యుపదేశ మనుసరించెదను.

చిత్ర—దేవా! ఇది మహాభాగ్యము. భగవంతుఁడగు పరమేష్ఠి మీకుఁ దప్పక ప్రసన్నుఁడగును.

గయు—దేవీ! అట్లయిన నిఁక నాలస్యంబు సేయక నీ వభ్యంతర మందిరంబున కరుగుము. నీవు దుఃఖపరవశవై బాలకుల నడలఁబెట్టక ధైర్యముఁ బూని యుండుము. పరమేష్ఠివలనఁ బ్రాణరక్షణ మయ్యెనేని మిమ్ముం బదఱ నతిశీఘ్రంబునఁ జూచువాఁడ! లేకున్న నిదియే కడపటి సంభాషణము. శారదపూర్ణిమాచంద్రు నవఘళించు నీ వదనబింబంబు కడసారి చూడనిమ్ము. ఇదియే కడసారి నీహస్తపల్లవ స్పర్శనము. (అని చేయి పట్టుకొనుచున్నాఁడు)

తే. గీ. విష్ణుదేవుండు తనపట్టు విడుచునేని
బిసరుహాసనుఁ డభయంబు నొసఁగునేని
వెండి నిను జూచు భాగ్యంబులుండు నాకు;
నితరమగునేని, గడచూపు లివియె మనకు.

చిత్ర—(గద్గదకంఠముతో భర్త కాళ్ళపైఁ బడి) ప్రాణేశ్వరా! మీకు సర్వంబు మంగళమగుఁగాక! మీయాజ్ఞవలనే నన్నంతిపురికిఁ బంపుచున్నది. మనసు మనసున లేదు. నడువఁ గాళ్లు రాకున్నవి. నావలన నేరములు క్షమియింపుము. నాకు సెలవొసంగుము. (అని లేచి కొంచెము నడచి, కనలో) ఆహా! ప్రతిన యొనర్చినపుడే నాపతికి మరణంబు దప్పదనుకొంటి. ఇంక మరల నీయననుఁ జూచు టెక్కడిది? ఈ గండము గడచినచో నీయన పునర్జన్మ మెత్తినట్లే. అంతటిమహా భాగ్యం బెంతటివారికి లభించును? బ్రతికి ధరణీచక్రమునంగున్న భాగ్యభోగ్యముల ననుభవించెడు యోగ్యత యింకా నాకున్నచో నింత దూరమేల వచ్చును? ఏమయిన గానిమ్ము. ఈయనకు శుభోదర్కముగా నిష్టదైవములఁ బ్రార్థించి యుండెద గద.

సీ: నా మనోహరుఁ గాచి నన్ను రక్షింపరే
వేల్పులార! పుడమి వేల్పులార!
నా ప్రాణవిభుఁ బ్రోచి నన్నుఁ బాలింపరే
సిద్ధులార! రణప్రసిద్ధులార!
నా వల్లభుని నేలి నన్ను మన్నింపరే
యక్షులార! బలహర్యక్షులార!
నా నాథుఁ గృపనోమి నన్ను గాపాడరే
మౌనులార! సురసమానులార!
దిక్కులేని వారలకెల్లఁ దిక్కుమీర
గతిదొఱంగు వారలకెల్ల గతియు మీర
మొఱలు వినరయ్య! రారయ్య! పూనరయ్య!
గయుని రక్షింపరయ్య! నన్గావరయ్య!

(నిష్క్రమించుచున్నది)

గయు—పుష్పదంతా! నీయునికియు నాప్రయాణమునకుఁ బ్రతిబంధమే.

పుష్ప—స్వామీ! ప్రభుభక్తి ప్రేరితుఁడనై యెదురాడలేక పోవుచున్నాఁడ. కాని విడువ నా మనసొప్పకున్నది.

గయు—నీభక్తికిఁ జాల సంతసించితిని. వగపుడక్కి చనుము.

పుష్ప — నీకు సుఖప్రయాణ మగుఁగాక! బ్రహ్మ నీకుఁ బ్రసన్నుఁ డగుఁగాక! నీసద్గుణంబులు నిన్నుఁ గాచుఁగాక!

క. అపనింద మోపి తనపై
నపచారము జేసినట్టి యపరాధి మహా
కృపణుని సత్రాజిత్తును
కృపఁగాచిన నందనందనుఁ డేలుత నిన్నున్.

(అని నిష్క్రమించుచున్నాఁడు)

గయుఁడు — అమ్మయ్యా! ఇప్పుడు నాకు బంధవిమోచన మైనది. ఆలుబిడ్డలు మొదలయిన ప్రియజన సహవాస కాలమున దగ్గఱ నుండి చూచెదను.

ఆ. వె. సుఖముపడెడునాడు సుతసతీజనములఁ
జేరనిత్తుమేని జింత లడఁగుఁ
జరమదశలవారు సన్నిధి నుండిరా
జ్ఞానచిత్తమయినఁ గలఁత నొందు.

ఇంక బ్రహ్మలోకసౌఖ్యభాగుఁడను గాఁజాలను. మదీయ దీనాలాపశ్రవణంబున నా మహామహునకు ననుగ్రహము గల్గునే? కృపాసాగరుఁ డగు నిర్విధాత యేల ప్రసన్నుఁడు గాకుండును? గాకుండినఁ గర్తవ్యమేమి? కర్తవ్యమింకేమున్నది? మరణమే. ఆ! మరణం బేల కలుగవలయు? ఆర్తావనదీక్షాపరతంత్రుఁ డగు చంద్రశేఖరుఁడు లేఁడే? ఉండినమాత్రము బ్రోచునా? ఏల బ్రోవకుండును? నేను భక్తవర్గములోనివాఁడను గానా? భక్తుఁడు మాత్రము అపరాధ మొనర్చినప్పుడు దండనార్హుఁడు గాఁడా? అట్లుండ దలఁ రక్షింతురా? నాభాగధేయ మెట్లున్నదో యట్లగును. నేను మణిపురాగతుండ నగుదునో? హరిచక్రధారాహతుండ నగుదునో? ఒకవేళ మరణమే సంభవించునేని సుజనప్రాపణీయంబులగు సద్గతులఁ జెందుదునో? కుజనోద్దిష్టంబులగు దుర్గతులఁ బొందుదునో? అజ్ఞానంబున నేమి చేసితినో కాని, యెఱుక గలిగినపిదప బుద్ధిపూర్వకముగా నొక్కదోసమయినఁ జేసి యెఱుఁగ, ఊరక చింతయేల? ఎట్లయినను మంచిదే. పోయి వచ్చెదగాక.

(నిష్క్రమించుచున్నాఁడు)

రంగము—సత్యలోక సమీపప్రదేశము

గయుఁడు—(ప్రవేశించి తనలో) అహో! నిరర్గళ నిరతిశయానందమగ్నుండనై గమ్యస్థానము సమీపించుచు న్నట్లున్నాను. నే నిప్పుడు సత్యలోక సమీప భూముల నున్నవాఁడ నే. అల్లదె! మహర్షుల సకల కలుషనిష్కృతికి నిపుణమగు యోగీంద్రలోకంబై కానఁబడుచున్నది. ఇఁక నే నిలోకంబునఁ బ్రవేశించి యాదవు ననుగ్రహంబునకుఁ బాత్రుఁడనై ధన్యుండ నయ్యెద. (అని ముందుకు నడచుచున్నాఁడు.

[అప్పుడు సరస్వతీ సమేతుండై బ్రహ్మ ప్రవేశించుచున్నాఁడు]

బ్రహ్మ—సరస్వతీ! నే డుదయమున మావద్ద వరములం బడసిన మణిపురాధినాథుఁడగు గంధర్వుఁడు పొరపాటున వాసుదేవుని హస్తాంజలి నిష్ఠీవనము చేసినందున హరి వానిం జక్రనిహతునిఁ జేయ ప్రతిజ్ఞ పట్టెనని నారదుఁ డింతకు మున్నె నాకెఱింగించి పోయె.

సర—కటకటా! గయున కింతలో నెంత కష్టము సంభవించెను.

గయు—[ప్రవేశించి]

తే. గీ. సచ్చిదానందమయమూర్తి శరణు! శరణు!
శారదా సుందరీనాథ శరణు! శరణు!
సత్యలోకైకమందిర శరణు! శరణు!
జలజగర్భ! శతానంద! శరణు! శరణు!

మఱియు నో దేవదేవా!

శా. నీనిద్ర ల్ప్రళయంబు లీజగతికి న్నీమేలుకో ల్సృష్టియౌ
నీనిట్టూర్పులు వేదము ల్ప్రణవమే నీగద్దె నీమూర్తి వి
జ్ఞానైకాత్మక మీప్రపంచము సమస్తంబు న్భవద్వ్యక్తి నీ
యానందంబు ముముక్షుసంతతికి బ్రహ్మానందమో యీశ్వరా!

మహాత్మా! హిరణ్యగర్భ! ఆర్తావనదీనరక్షాపరతంత్రా!

బ్రహ్మ—గయుఁడా! నీయార్తి నే నెఱుంగుదును. నీచరిత్ర సింహమ్మున కలుక పుట్టించి యేనుఁగు శరణంబు వేఁడు లేడి కథవలె నున్నది. ప్రతిన పూనిన

వాఁడు పద్మనాభుఁడు. ప్రయోగింపఁ బూనెడి మహాచక్రము. దానినెవ్వరు నివారింపఁగలరు? అతఁడు మహావిష్ణువు, కాని మనుష్యుఁడు కాఁడు. ఆతని మహామహిమల సంగ్రహముగాఁ జెప్పెద వినుము.

ఉ. వేదము లుద్ధరించెఁ బృథివీధర మెత్తె, ధరిత్రిఁ దాల్చెఁ, బ్ర
హ్లాదునినేలె; నబ్బలి నడంచెను, మాపెను క్షత్రియాన్వయం
బాదశకంఠుని న్దునిమె నబ్ధికి సేతువు గట్టి యాతఁడే
యాదవుఁడయ్యె భూభరము నంతయుఁ బాపఁగ ద్వాపరంబునన్.

గయుఁడు—హా! హతోస్మి హతోస్మి, ఇంక నాకు దిక్కెవ్వరు?

బ్రహ్మ—ఇదిగో! జెప్పెద, వాహోవక వినుము.

తే. గీ. పద్మనాభుఁడు నినుఁ గూల్ప బ్రతిన దాల్పఁ
వానికడుపునఁ బుట్టు నర్భకుఁడ నేను
శరము నెటు వేయనేర్తు నీసమయమందుఁ
గాచినను మానినను నీలకంఠుఁ డొకఁడె.

(తెరపడును)

గయుఁడు—ఇచ్చట నింతేనది. ఇఁక కైలాసంబున కరిగి యా శేషముఁ దీర్చుకొనవలయుఁ గాబోలు! సకల భూతనిర్మాతనైన పుణీసంభవుఁడగు నయ్యరవిందసంభవుఁడు సంరక్షింపఁ జాలనప్పుడా పార్వతీవల్లభుఁ డెప్పాట నీ మృత్యువు దప్పింపనోపు? హా! ఇంక నేమి జన్మము! నిరాధారజీవితుండ నైతిని గదా! పాతాళాద్యఖిలలోకసప్తకంబైనను, పూర్వకాలంబున నాకు మిత్రుఁడు కాని వాఁడు, నేఁటిసమయంబున నట్టి ప్రియమిత్రుం డొకఁడైన గానఁబడఁడేమి? ఆదినుండియు నాదరాయత్తచిత్తుండై యా పరమేష్ఠి నా తపంబులకు, సేవలకు, మెచ్చి యిచ్చిన వరములన్నియు నిష్ఫలమయ్యెను. అట్లు నిరర్థకవరప్రదాత యగుటచేతనే కాఁబోలు కించిచ్ఛేదనామాత్రంబున బ్రసన్నుండై యడుగుటయే తడవుగఁ గామితార్థంబుల నొసంగుచు వచ్చె. హా! ఈసమయంబున నింక దిక్కెవ్వరు? అవసానకాలంబునఁ బుత్రమిత్రకళత్రబాంధవాదులు పురుషున కే సాహాయ్యంబును జేయఁ గాలరని యార్యులు వచియించు పల్కుల కిదె తార్కాణము. బ్రహ్మాండదళవిలసితయశోవిశాలుఁడ నయ్యు నేనేఁడు రణరంగ లబ్ధవిజయుండ నయ్యు జనిమావస్థయం దనదనై యుండవలసివచ్చెం గదా. అయ్యో! ఏమి యీయవస్థ, పరమేష్ఠియే యుపే

క్షించినపుడు నే ననుసరించి [illegible] అహో ! నే నిప్పుడే నిరాశాహతుఁడ నైతి [illegible] గరళకంధరు ననుగ్రహంబున నేతివిపత్తి [illegible] నేఁ [illegible] కృపాపాత్రుఁడ నగుదు నేని [illegible] నేనిప్పుడే పోయి యాతని పాదపద్మంబుల [illegible].

(అని [illegible]మించుచున్నాఁడు)

రంగము—కైలాస పర్వతము

గయు—(ప్రవేశించి తనలో) అల్లదే బృందారకబృంద సేవ్యమానంబై, శిఖరదర్శనమాత్ర భస్త్రీభూత మహాపాతకస్తోమంబై భృంగీశ్వర నందీశ్వర ప్రముఖ నిఖిల ప్రమథగణవిరాజితంబై, రజతాచలంబు [illegible] కొనిన నామనోరథంబుఁ బోలె నెట్టయెదుట గన్పట్టుచున్నది.

ఆహాహా !

మ. ఇది యానంద నికేతనం, బిదియు దేవేంద్రాది దివ్యాశ్రయం
బిది కళ్యాణనిధాన, మియ్యదియె యోగింద్రైకసంసేవితం,
బిది ముక్తిప్రమదావిహార కృతకాద్రీంద్రంబు; శోభాకరం
బిది కామాద్యరివర్గ దుర్గమ మహీభృద్దుర్గరాజం బగున్.

నే నిప్పుడు పోయి యానాగాభూషణు శరణు వేఁడెదను. (అని నడచుచున్నాఁడు)

[అంతట శంకరుఁడును పార్వతియును కైలాసంబునఁ గూర్చుండి కనఁబడుచున్నారు]

పార్వ—దేవా ! రామచరిత్రంబు మీనోటనెంతవినినను దనివితీఱకున్నది.

శంక—దేవీ ! నారాయణావతారుఁడగు శ్రీకృష్ణుని చరిత్రంబు ముందర రామచరిత్రం బేపాటి ? వాసుదేవునిలీలలు లోకత్రయగేయములు.

గయు—(ప్రవేశించి) దేవాదిదేవా ! శరణు శరణు.

తే. గీ. జయ మహాదేవ దేవేశ జయ గిరీశ
జయ శరన్మేఘ నిభగాత్ర జయ త్రినేత్ర
జయ గజేంద్రాసురవిదారి జయపురారి
జయ కరన్యస్తఖట్వాంగ జయ శుభాంగ.

సీ. ఎవ్వాఁడు నయనాగ్నిఁ గ్రొవ్విన పువ్వువిల్తు
నిమిషార్ధమందున నీరుఁజేసె
నెవ్వాఁడు చిటికెలో నేను మోములు గల్గు
వాణికగర్వుని నలువఁజేసె
గుబుసంబు పూడ్చిన కోడెత్రాఁచులగుంపు
మేన నెవ్వాఁడు దాల్చు మేటినగలు
కడలి ద్రచ్చఁగఁ బుట్టుఁ గాలకూటవిషంపు
ముద్దలేనికి వెన్నముద్దలయ్యె
బునుకదండ లెవ్వానికిఁ బూలసరులు
పులికళాస మెవ్వానికిఁ జిలుగువలువ
పూపచందురుఁ డెవ్వాని బొమిడికంబొ
యమ్మహాదేవుఁ గనుగొంటి నార్తిదీఱ.

శంక—గయుఁడా! లోకత్రయైక పూజ్యుండగు నందనందనుని హస్తాంజలి నీవు బ్రహ్మలోకమునకుఁ బోవుచు నిష్ఠీవనంబు చేసితివని మేము దివ్యదృష్టిని గ్రహించితిమి. నీ కిష్టదైవంబగు కమలాసనుఁ జేరి నీవు శరణ్యుఁడు కాఁడయ్యె?

గయు—మహాత్మా! అతం డసమర్థుఁడై నీపాలికిఁ బొమ్మని యానతిచ్చె

శంక—(తనలో)

మ. గయు నిష్ఠీవన మేలొకో పడియె నాకంజాక్షు హస్తాంజలిన్
దయయొక్కింతయులేక రోషమున గంధర్వప్రభున్ద్రుంప శ్రీ
దయితుండేల ప్రతిజ్ఞజేసె, విధియుం దర్కింపకుండ న్వెసన్
గయు నాపాలికి నేల పంపవలె, హా! కర్తవ్య మేమిత్తఱిన్.

(ప్రకాశముగా) గయుఁడా!

తే. గీ. నళిననాభు విరోధులు నావిరోధు
లతని భక్తులు నాభక్తులగుచు నుందు;
రతనికిని నాకు వేరులేదరసి చూడ
నతనివైరికి నీకెట్టు లభయ మిత్తు?

అతని చక్రప్రహారంబు మాన్ప నాతఁడే సమర్థుఁడు. కావున, నాతని పాదంబులే యాశ్రయింపుదు.

గయుఁడు—హా! కృష్ణా! హా! కృష్ణా! (అని మూర్ఛిల్లుచున్నాఁడు)

(తెరపడును)

గయుఁడు—(మూర్ఛ దేఱి) హా! యిప్పటికి నా ప్రయత్నములు భగ్నములయినవిగదా,

తే. గీ. అరిగినాఁడను కొండంత యాసతోడ
కమలగర్భుఁడో శంభుఁడో కాచుననుచు
వచ్చినాఁడను పుట్టెడు వగపుతోడ
నాశ లడుగంట దైవోపహతుఁడ నగుచు.

అపుడు నాకింక నాశ లేలాగుఁడును?

తే. గీ. ఖలుల నేనియుఁ గావఁ గంకణము దాల్చు
నళిననాభుండె భక్తుని నన్నుఁ జంపఁ
బ్రతినఁగైకొన రక్షించువాఁ డెవండు?
కంచెయే చేను మేసినఁ గలదె దిక్కు?

పోనిమ్ము. ఏదో విధమ్మున నా యవస్థలు సమర్థించుకొని మరణంబునకు సంసిద్ధుఁడనై యుండఁదగునన్న సర్వవిధముల నేరికైన నాశ్రయించి ప్రాణంబు నిలుపఁ బెట్టుకొనవలెనని యున్నది. కాని చావునకు మన సొప్పుటలేదు. ఇందాశ్చర్యమే మున్నది? మృత్యుభీతి జంతుజాలమునకు సహజంబుగదా!

ఆ. వె. ఎన్ని తెగుళులున్న నెన్ని దుర్దశలున్న
బ్రతుకఁ జూచు దేహి బహువిధముల
జావుపేరఁ దలఁపఁ జలియించు ధైర్యంబు
జ్ఞానికైన మేటి మౌనికైన.

ఈభీతి నడంచువా రెవ్వరు? ఓ మహేంద్రజాలాది దిక్పాలకులారా! ఓ యక్షులారా! సిద్ధులారా! సాధ్యులారా! విద్యాధరులారా! కిన్నరులారా! కింపురుషులారా! మీరందఱు నాకేల సాయము చేయరు? ఏమి నా బత్తి; యక్షు ... యక్షుఁడు, సిద్ధులకు సిద్ధుఁడు, దివ్యులకు దివ్యుఁడు నగు నాదిదేవుఁడు జాగ్ర ... లా రక్షించువారు! నా యదృష్టవశమున నందఱకు నామీఁద దయ

తప్పినట్లే. ఈ కాలచక్రము కూడ నేఁడు భంగపడినట్లు గన్పట్టుచున్నది. అట్లే గాకున్న నీప్రొద్దిట్లు పరుగిడ నేల ? ఓ ప్రభాకరా ! సూర్యభాగస్వుఁడగు నీ గంధ ర్వుఁడు నీకేమి యొగ్గు గావించె ? నీవు సేవింపఁ దగు వేగముగ నేల పోయెదవు? ఈవరకే క్షీణమైన నాయాయువును నీశీఘ్రగమనమున మఱింత క్షీణముఁ జేసిన నీకేమి లాభము ? ఓ పూషా ! ఓ చండకరా ! నిజముగా నిన్నుఁ బ్రార్థించుచున్నాను. కాని నాకు నేఁడు గల్గిన మహాపదకు నీవే కారణుండవు. ఎట్లంటివేని యీదినము ప్రాతః కాలమున సత్యలోకప్రయాణోన్ముఖుండనయి యుండఁగా, ప్రథమమున నీమొగము నే చూచితిని. నీముఖము నాపాలిటికి మృత్యుముఖమైనది. మహానంద నందనుఁడు నీకర్ఘ్యప్రదాన మొసంగు సమయముననే నన్నుఁ జంపఁ బ్రతిజ్ఞఁ బట్టె. ఓహో ! నేనెంత మూఢుఁడను. భగవంతుఁడును, త్రిమూర్త్యాత్మకుఁడును త్రిలోకోపకార పరాయణుఁడు నగు నీ యంశుమంతుని నిష్కారణముగ నిందించు చున్నాఁడను. ఓదేవా ! నేను మందబుద్ధినై నా యభాగ్య దోషంబునకు నీవే హేతువని నోటికి వచ్చినట్లు ప్రేలుచుంటిని. భగవానుఁడా ! నాదోషము సైరింపుము. ఇది స్వయం కృతాపరాధము గాని భవత్కృతము గాదు. ఈ యాపద నిఁక గడువఁబెట్టువా రెవరు ? ఏలోకమునకుఁ బోయి నే నిప్పుడు దాగియుండఁగలను ? ఈ సర్వప్రపంచ మున విష్ణువ్యాపకము లేని తావు గలదే ?

సీ. పాతాళమున కేగి బ్రతుక వచ్చునఁటన్న
బలిచక్రవర్తి నన్పట్టి యిచ్చు
మర్త్యలోకముఁ జేరి మనవచ్చు ననుకొన్న
నాలోకమునఁ గృష్ణుఁ డవతరించె
స్వర్గలోకముఁ జొచ్చి సౌఖ్యమొందెదనన్న
సుత్రాముఁ డాతని సోదరుండె
నక్షత్రపథమున నక్కియుండెదనన్న
భానుమండలమునఁ బరఁగునతఁడు
ఆకాశగంగలో నడఁగియుండెదనన్న
నతనిపాదములందె యది జనించె
జలధినాయకు వేఁడి శరణు జొచ్చెదనన్న
వటపత్రశాయియై యట వసించు

వనభూములందున వసియించెనటన్న
నగ్ని నన్మ్రింగు నేనాసహిత గను
గుహలలోపల దాగికొనవచ్చు ననుకొన్న
సింహరూపము దాల్చి చెలఁగునటఁ

తే. గీ. గడచెఁ గైలాస సత్యలోకముల యాస
లెందుఁ బోవుదు? గతియేమి? యెవఁడు ప్రోచుఁ
బదియు నాలుగు భువనము ల్వెదకి చూడ
నేను తలఁదాచుకొనఁదగు నెలవులేదు.

నాకు సంభవించిన యీ పెనుముప్పుకతమ్మున నే నొక నీతిని నేర్చుకొంటిని.

తే. గీ. బల్లిదుల దోషములు పొరపాటు లగును
దుర్బలుల పొరపాటులు దోషములగు
చేవగలవాని పంతమే చెల్లుగాని
బలవిహీనుని మాటలు పాటియగునె?

ఓ జగన్నాథా! ఓ దేవకీ గర్భజలధి రాకాసుధాకరా! ఓ భక్తవరద! నాపై నీ కింత యలుక వొడముటకు నా నిష్ఠీవనకారణము తగిన కారణముగాదు. పరమనిష్ఠాగరిష్ఠుఁడవై భాస్కరునకు నీ వొసఁగు నర్ఘ్యవిధికి విఘ్న మొనరించితిని. కావున నీకు నేను క్రోధస్థానమునై యుండవచ్చు. కాని నీవంటివాఁ డది గణింపఁ గూడదు. ఏమనిన, చేసినతప్పు చిన్నది మఱియు,

క. ఉరునిష్ఠలు తపములు న
ధ్వరములు తుల్యములె భూతదయకు; "నహింసా
పరమోధర్మ" యటంచుం
బరమజ్ఞానులు వచించు పలుకులు వినరో.

అదియునుం గాక,

మ. అకలంకాత్మకుఁ డంచు నెంచక మహాహంకారబుద్ధి న్శమం
తకరత్నాపహరాపవాద మిడు సత్రాజిత్తుఁ జేపట్టువా

నికిఁ బ్రహ్లాద విభీషణాది దనుజానీకంబునుం గాచువా
నికి నన్నోర్చుట భారమైన యదె తండ్రీ! దేవకీనందనా!

ఓ, నారదాది దివ్యమునివందిత! కరుణారసైకనిధీ! మాధవా! నన్నేల వధియించెదవు? (మూర్ఛిల్లును.)

[అప్పుడు నారదుఁడు ప్రవేశించుచున్నాఁడు]

నార—(తనలో)

తే. గీ. కలహభోక్తవు కమ్మని కమలభవుఁడు
నాకు విధియించినను గొన్నినాళ్ళనుండి
కటికి యుపవాసములఁ జేసి గడుపవలసెఁ
గడుపునిండిన జగడము గలుగ కునికి.

ఇప్పుడు వాసుదేవుఁడు మణిపురీంద్రుఁడగు గయుని సంహరింపఁ బూనుటచేత నాకుఁ గడుపునిండఁ గూడు కల్గునని కొంత యాస పుట్టుచున్నది. ఆయన ప్రతిజ్ఞ బీజముగఁ జేసి యొక్క కలహామహావృక్షమును బెంచి ఫలము ననుభవింపవలయును. అది యేచందమున నిర్మింతును? (అని యాలోచించుచున్నాఁడు)

గయు—(మూర్ఛ తెలిసి నారదుని జూడకయే) అయ్యో! ఆ సుదర్శన చక్రంబునకు నాకంఠంబు నెరఁజేయనేల? అనేక శత్రుదానవగర్భనిర్భేదకమగు నీఖడ్గంబున మత్కంఠంబు ఖండించుకొనియెద, (అని కత్తిని దూసి) కాదు కాదు. ఆత్మవధ మహాపాతక కారణంబు. దాని నొనర్చి పుణ్యగతులకుఁ దప్పనేల?

మ. సిరి పాణిగ్రహణోత్సవంబునఁ దనర్చె న్సాత్త్విక స్వేదసుం
దరమై యెయ్యది; యేది వామనత దైత్యస్వామియాచించె న
క్కటతో, నెయ్యది కష్టకాలమున భక్తశ్రేణిచేయూత, యా
హరిహస్తంబునఁజచ్చి యారయసుఖంబవ్వారిగాఁగాంచెదన్.

నార—(తనలో) ఆ స్ఫురించినది! స్ఫురించినది. కృష్ణార్జును లనన్యసామాన్యమైత్రి గలిగి వర్ధిల్లుచున్నారు. వారికిఁ బోరాటంబు బుట్టించుటకిది మంచియదను. పెట్టిన నట్టి జగడమే పెట్టవలయును. ఇందుఁ గృతకృత్యుండనైతినేని యాదవ పాండవ కౌరవవంశసముద్రంబులు మహాక్షోభంబు బొందును. అంతకన్నను

గావలసిన దేమున్నది? నా ప్రజయింపఁ బోవు కలహాంతరపాకములు దలంపగా నా నోరూట లూరుచున్నది. సత్వరము తత్ప్రయత్నము సేసెద. (అని గయునితోఁ బ్రకాశముగా) గంధర్వా! ఊరడిల్లు మూరడిల్లుము.

గయు—(ఆశ్చర్యముతో) మునీంద్రా! ఇదె నా సాష్టాంగవందన మొనర్చుచున్నాఁడ. మీరాక నన్ను శోకసాగరమునుండి దరిసేర్పఁ జేయునని నాకు ధైర్యము కలుగుచున్నది.

నార—దీర్ఘాయురస్తు. గయుఁడా! నీవంత భయపడవలసినది లేదు.

గయు—మహాత్మా! దుర్మదాంధ దానవ గంధసింధుర కంఠీరవుం డగు నానరకంఠీరవుండు నన్నుఁ దుదముట్టింపఁ బ్రతినఁబూన నాకు దీర్ఘాయు వెట్లు కలుగును? నన్నూరడించుటకో, పరిహసించుటకో యట్లాశీర్వదించిరని నేఁదలంచెద.

నార—ఓయీ! ఎంత వెఱ్ఱివాఁడవు? విపన్నుఁడవగు నిన్నుఁ బరిహసింతునా? నావి యూరడింపులు గావు. దీవనలు. నీదుర్దశఁ జూచి జాలినొంది నా యూహించిన పాయంబు నీకుఁ జేయవచ్చితిని. నీరక్షణకు నిరపాయం బైన యుపాయంబు కలదు. నా యుపదేశము నీ వనుసరింతువేని జెప్పెద.

గయు—అయ్యో! సురమునీంద్రా! మరణంబుకంటె నిరపాయోపాయ మేమి కలదు? అయినను హితోపదేశము జేయుఁగుమనియు నన్నీయాపదనుండి యుద్ధరించుననియు శ్రవణానందముగా మీరు పల్కుటచే మనంబున నా కోరిక లీరికలెత్తుచున్నవి. కావున మీయుపదేశంబు విన నామనంబు తత్తరపడుచున్నది.

నార—గయుఁడా! ఈ విపత్సమయంబున భవదార్తి హరింపఁగల మహాపురుషుఁ డొక్కఁడు గలఁడు. అతం డార్తావనదీక్షాపరతంత్రుఁడును, శూర శిఖామణియు, రాజన్యచూడామణియు నగు పాండవమధ్యముండగు నర్జునుండు. అతండు నీకష్టంబును గడువఁబెట్టు సమర్థుఁడు. అతని శరణు వేఁడుము.

గయు—మునీంద్రా! మీపలుకులు నాకు వింతగ నున్నవి. ఆమధ్యమ పాండవుని శరణంబు వేఁడుట, మరణంబు వేఁడుట. ఏమన బదరికాశ్రమంబున బరమనిష్ఠమై తపంబొనర్చు నరనారాయణులను పురాణమును, సకల మహీభారావతరణార్థమై పాండవయాదవవంశంబులఁ గ్రమంబునఁ బార్థకృష్ణులై జనియించిరను మిమ్ముఁబోటి మునులవలన వినుచుందు. వెండియు నమ్మహాత్ములు ప్రాణమిత్రులు బావమఱదులు. అందొకనికి శత్రుఁడు, రెండవదానికి శత్రుఁడు కాకుండునా?

నార—ఓయీ! అది నే నెఱుంగక పోలేదు. అంతమాత్రమున నీకు భయములేదు.

గయుఁ—స్వామీ! నీవు సురమునీంద్రుఁడవగుటచేతను గోవిందచరణారవిందభజనానందపరుఁడ వగుటచేతను విష్ణుపక్షపాతమును, నాయెడ గపటమును విడువవైతివని నేఁ దలంచెద. కాదేని యొకింతయైనఁ దలంకి నన్నుఁ బార్థుని సన్నిధికేల పంపెదవు? ఆ కృష్ణపార్థుల అట్టి గాఢమైత్రిం దెలియుచుండ శ్రీకృష్ణున కపచారం బొనర్చిన నాకు ఫల్గునుండు శరణ మొసంగునే? శరణార్థము వాని యంతికంబునకు నరుగుట తడవుగా నక్కిరీటి నన్నుఁ బట్టికొని వాసుదేవుని ప్రతిజ్ఞ దానే తీర్చును. నీవు కలహాశనుండ వగుటచే నావధంబును నీవిధంబునఁ ద్వరపెట్టం బోలునని తోఁచెడిని! కడతేఱిన హరిచక్రాయుధముచేఁ గడతేరవఁగాని పార్థుని గాండీవంబుచే జావను.

నార—గయుఁడా! లేనిపోని సంశయములఁ దెచ్చిపెట్టుకొనెదవేల? ఆయశోదానందనసంక్రందననందనులు పరమమిత్రులగుటచే వారన్యోన్యకార్యావలంబనులు. నిన్నుఁ గాచిన యర్జునుండు కావలయుఁగాని ముప్పది మూఁడుకోట్ల దేవతలు వచ్చియు రక్షింపఁజాలరు. ఆ సుభద్రాకళత్రుఁడు నిన్నుఁ గావఁ గంకణముఁ గట్టుకొన్నచో నాతఁడు తన మేనత్త కుమారుఁ డనియు, మఱది యనియుఁ బ్రాణమిత్రుఁ డనియు వారితోఁ బోరుసలుపక శ్రీకృష్ణుఁడు మనస్సులో నిష్టమున్నను లేకున్నను నిన్నుఁ జేపట్టితీరును. ఇదియే యిందలి పరమ రహస్యము. కావున నీవప్పాండవుని పాలి కరుగుము.

గయుఁ—అయ్యా! అతనిశరణంబు వేఁడవలయునని మనం బుత్సహించుచున్నది. కాని యే తెఱంగునఁ బోయి వానినాశ్రయింతు? నాకథ వినిన నాతఁడు శరణమిచ్చునా?

నార—ఓయీ! ఆతెఱం గెఱింగించెద నాకర్ణింపుము.

ఉ. ద్వైతవనంబుఁ జొచ్చి యల పాండవులుండెడి చోటెఱింగి, వి
ఖ్యాతుని శక్రనందనుని నర్జునుఁ జూచి నమస్కరించి, ముం
దాతని తోడుత న్శరణ మంచును బల్కి యనంతరంబునన్
నీతెఱఁగంతయుం దెలుపు నీరజనాభకృత ప్రతిజ్ఞలన్.

అట్లొనర్చెద వేని నీప్రాణంబులు నీకు దక్కును.

గయుఁ—దేవా! వ్రతము చెడినను ఫలము దక్కవలయును గదా! నేను వానిని వేఁడుదునుగాని నన్ను గాచుట కాతనికి సామర్థ్యము కలదా? కొండఱు లేనిప్రతిజ్ఞల నభినయించి కార్యము చెఱతురు.

నార—ఓయీ గంధర్వుఁడా! పార్థుని పరాక్రమం బెన్నఁడును విని యెఱుంగవా?

తే. గీ. పశుపతిని గెల్చె ఖాండవవనముఁ గాల్చె
జక్కులను దల్చె, దుష్టరాక్షసులఁ జంపె
నంతవానికి నిను గాచుటెంత నేఁడు?
లీల గుడి మ్రింగువానికి లింగమెంత?

గయు—అట్టియెడ మీహితోపదేశము శిరసావహించి యిప్పుడే ప్రతి వనమునకుఁ బోయెదను. మీ యంతఃకరణశుద్ధి యెఱుంగక నాపలికిన యవాచ్యములకు నన్ను మన్నింపుఁడు. ఇదె నమస్కరించుచున్నాఁడ.

నార—దీర్ఘాయుష్యమస్తు! గయుఁడా! మున్ననతి కేమిగాని నే జెప్పిన విధము మఱువకుము. పార్థుని గనినతోడనే శరణు శరణు వలయుఁజుమీ! కానిచో గార్యము చెడును. ఇంక నే నరిగెద.

(ముందుకు తనలో)

తే. గీ. కడిమి నభయంబు నిడకపోవఁడు కిరీటి
ప్రతిన జెల్లించుకొనకపోవఁడు మురారి
వారి కటమీఁదఁ గాకపోవదు రణంబు
నిరుపమానందవారిధి నేను దేల.

(అని నిష్క్రమించుచున్నాఁడు)

గయు—(తనలో) ఈవఱకు పితామహేశ్వరతిరస్కారంబులును నాఁగడ హితోపదేశంబును నైనవి. ఇఁక నా పాండవముఖ్యుని వేఁడవలయును. గృహవాసంబు ప్రవేశించువఱకుఁ జక్రనిహతుండను గాకుండ నేను జీవించియుందునా? ఉండనిచో నామనోవేదనయే దీఱును. ఒకవేళ దైవానుగ్రహంబున నంతవఱకుం టినా?—అహో దైవానుగ్రహం బనుచుంటి నది యుండిన నింతయేల మూఁడును? సరే పుణ్యవశమున సుఖమున వనప్రవేశను సేయుదునేని పాండవజ్యేష్ఠుండగు యుధిష్ఠిరుఁడు హరిచరణారవింద భక్తుఁడగుటచే వారి కప్రియుండనగు నన్నాదరించునా? లేదో సరిగదా! అది యట్లుండ గౌరవకురంగకంఠీరవుండగు భీమసేనుఁడు గదాదండమండితభుజుండై యుగాంతకృతాంతునిచందంబున నుగ్రుండై నన్ను జూచిన మాత్రమున సమయింపకుండునే! దానికేమి? ఊర్జితపరాక్రమనిర్జితశాత్రవవీరాద్య

నుండగు సజ్జనుండు వాడుకేమి [illegible] సన్నుతింపుచున్నాఁ? రాము లక్ష్మణసమానులగు [illegible] బాణప్రయోగము చేయుటకదా? అట్లేల చేయుదురు? వారు [illegible]. ఈ తర్కమిది మేల? కాలము మించుచున్నది [illegible].

మ. జనవంద్యుండగు [illegible] బొందు నాటన్మనం
బనుక్షేత్రంబునఁ [illegible] మొలవెనాకాకార మొక్కింత య
జ్ఞను మేఘంబు [illegible] గోష్ఠిల్లకుండన్, సుద
ర్శనచక్రానలకీల [illegible] యూశాపోతముం గాల్చునో.

(నిష్క్రమించును)

శ్రీ

ప్రచండ యాదవ నాటక

మను

గయోపాఖ్యానము

తృతీయాంకము

రంగము—ద్వైతవనమందొక యాశ్రమము

[అంతట విషాదముతో అర్జునుఁడు ప్రవేశించుచున్నాఁడు]

అర్జు—

చ. కడచునెయెన్నఁడైనఁ జిరకాలమునుండియుఁ దీఱకున్న యీ
యడవుల సంచరించువెత ? యారునె నాఁటి పరాభవాగ్ని మా
యెడఁదల నెన్నఁడేని ? యిక నెన్నటికేనియు రాజ్యలక్ష్మి చే
పడునొకో! మాయుధిష్ఠిరనృపాలునకున్ ముదమంద బందుగుల్

ఎన్నఁ డింద్రప్రస్థపురము నేలితిమో, యెన్నఁడు రాజసూయ మొనర్చితిమో, యెన్నఁడు మహావైభవంబున విలసిల్లితిమో, ఆ కథలెల్ల స్వప్నగతవృత్తాంతము లట్లున్నవి. జగజ్జేగీయమాన ప్రతాపవంతులమగు మేము కౌరవులచేత నిష్కారణముగా వంచింపఁబడి కడలేని యిడుములఁ గుడువవలసి వచ్చెగదా యని చింతించుచున్నను గొండొక కారణంబున మేము సంతసింపవలసియున్నది. ఏమన ?

సీ. ఫాలనేత్రునిఁ గెల్చి పాశుపతముఁ గొంట
కాంతారవాసంబు కతనగాదె
కాలకేయులఁ ద్రోలి ఘనకీర్తి గాంచుట
కాంతారవాసంబు కతనగాదె

యమరనాయకుని యర్ధాసనం బెక్కుట
కాంతారవాసంబు కతనగాదె
కౌరవేంద్రుని గావ గంధర్వు గెల్చుట
కాంతారవాసంబు కతనగాదె
తమ్మిచూలికి నెనవచ్చు తాపసులను
గనుట కాంతారవాసంబు కతనగాదె
ధార్తరాష్ట్రులు మాకెగ్గు దలఁచుకొన్న
గీడులో మేలు మాకొనఁగూడె నిందు.

ఈ పాశుపతాదిమహాస్త్రలాభమునకు హృదయము సంతసించుచు దాయలొనర్చిన యపకారమునకుఁ జింతించుచుండఁ గొండొక కాలంబునకైన నీవనవాస క్లేశంబు దొలఁగకుండునే?

[తెర లో]

తే. గీ. ఉదయ మారంభముగ మృగయోత్సవంబు
ప్రీతి నెఱపితిమిగద కిరాతులార!
మిట్టమధ్యాహ్నమయ్యె నిప్పట్టున నిఁక
వేఁట చాలించి యిండ్లకు వేగఁబొండు.

అర్జు—(ఆలకించి) అదిగో! ప్రాతఃకాలారంభముగ మృగయావినోదార్ధము గహనాంతరంబున సంచరించి వేఁటకాండ్రకు శలవిచ్చుచు సహదేవుం డిటు వచ్చుచున్నాఁడు. కాని యీ సుకుమారుం డధికాయాసముఁ జెందినట్లు దోఁచుచున్నయది.

[అప్పుడు సహదేవుఁడు "ఉదయమారంభ" యను పద్యమును జదువుచుఁ ప్రవేశించుచున్నాఁడు]

సహ—(తనలో) ఈవేఁటవలన రెండు పనులు సమకూడినవి. మా కాహారంబునకుఁ గావలసిన నంజుళ్ళు లభించుటయే గాక సాధుజనంబులకును సంయములకును బాధలు కలిగించు క్రూరసత్వములు వధియింపఁబడినవి. (అని చూచి, మా సహోదరుఁ డర్జునుఁ డిచ్చటనే యున్నవాఁడు. ఈ దినము నితఁ డేమికారణంబుననో వేఁట కరుగలేదు. (అని అర్జునునియొద్దకుఁ బోయి) అన్నయ్యా! మీరొక్కరే యున్నారేమి?

ధర్మ—ఈ యరణ్య[illegible] సంచరింపుచున్నాము.

తే. గీ. గౌతమగు శ్రమమ[illegible]
బోధము [illegible]
[illegible]
విమ్ము [illegible] యుముగ.

సహదేవా ! మునీంద్రులు తమ తపో జప తపంబులు మాని పర్ణశాలల కరుగుచున్నారు. క్రూరమృగములు [illegible] న్యాయలకుఁ బరితెంచుచున్నవి. ఇంతలో నేల [illegible] !

సహ—అన్నయ్యా ! ఈ [illegible] వనవాసదీక్షకు మొక్కువాఁడి గాదుగదా ! మీకుఁ దమ్ముని [illegible] పంపున జాలినొంది యిట్లనియెద రుగాని యిది యనుభవింపక తప్పునా ? అయినను మన కష్టములిప్పుడు మొట్టమొదట నుండినంత దుస్సహములుగా లేవు.

అర్జు—సహదేవా ! [illegible] కష్టములు కష్టములుగాఁ గానఁబడక మీఁదు మిక్కిలి [illegible] సుఖములుగాఁ దోఁచుచుండును.

తే. గీ. వగరుఁ జేదును నభ్యాసవశముచేత
వెగటుదోఁపక తినెడివారికి రుచించు
బాధ లభ్యాసమున సుఖప్రాయములుగ
నరులు భావింత్రు విషక్రిమి న్యాయమునను.

మన కీయరణ్యము చిరకాలమునుండి వాసయోగ్య మగుటచే సుఖాస్పదమై కానఁబడుచున్నది.

సహ—అగును. అతి దుస్సహములగు నాపద లభ్యాసమున సహ్యము లగుట లోకానుభవసిద్ధము. అయినను మనము విచారింప నక్కరలేదు. సకలలోక సంధాయకుఁడగు దేవకీతనయుఁడు మనల నీయాపత్సముద్రమునుండి దరిఁజేర్పక పోఁడు.

అర్జు—అమ్మకుఁడా ! అతఁడే మన కాపదఁ గడవఁబెట్టఁ దగినవాఁడు. ఈతఁడు కొన్ని మారులు మనపై నాతని కృపారసము ప్రవహింపలేదా ? లాక్షాగృహ దహనాది మహోపద్రవములనుండి పరిరక్షించి భద్రంబు నేకూర్చి, బలభద్రాది యదు

సీరులు వారించినను వినక సుభద్రను నాకిచ్చి పెండ్లిచేసె. అది యటుండ సభలో నార్తయై విలపించిన ద్రౌపది పన్నంబుఁ దొలఁగించె. ఆవసుదేవనందనుఁడు పాండునందనులకుఁ బరమమిత్రుఁడుగదా!

సహ—అన్నయ్యా! ఆ వసుదేవనందనుఁడు పాండునందనులకుఁ బరమశత్రుఁడా! ఏల యిట్టిదుర్భావహంబు నశ్రుతపూర్వంబు నతిగర్హణంబునగు పలుకు పలికెదరు?

అర్జు—తమ్ముఁడా! వేఁటతమకంబున నీ వెంటఁ గొండ యునక చరించుటచే నట్లంటివి. ఆ నగహారితో వైరంబు రమ్మన్నను మనకు వచ్చునా? పరమమిత్రుఁడనఁబోయి పరమశత్రుఁడంటివి. దీనికి వగవం బనిలేదు.

[తెరలో]

అయ్యా! పాండవ మధ్యముఁ డెక్కడ? ఏమనుచున్నారు? ఆచెట్టు నీడనున్న యిరువురిలో జ్యేష్ఠుఁడనియా?

[అప్పుడు గయుఁడు ప్రవేశించు చున్నాఁడు]

గయు—మహాత్మా! పాండవమధ్యమా! సంక్రందననందనా! శరణాగత రక్షణబిరుదాంక! శరణు! శరణు!

అర్జు—ఓయీ! దీనజనావనదీక్షాపరతంత్రుఁడగు నర్జునుం డీప్రభాకర నిశాకరాదిగ్రహంబులు భూమ్యాకాశాది పంచభూతములు సాక్షులుగా నీ కభయదానముచేసె? ఎవరు వచ్చి నిన్ను విడువుమన్న విడువఁను. భయపడకుము. కూర్చుండుము. (అని మీఁదఁ జేయివైచి తట్టుచున్నాఁడు)

గయు—(తనలో) అమ్మయ్యా! నా ప్రాణము లిప్పటికిఁ గుదురుపడినవి.

సహ—(తనలో) ఈతని కభయప్రదాన మొసఁగుట యుక్తమేగాని. యీ పురుషుం డెవఁడో యీతని కేమికారణంబున నెవరితో వైరము గలిగినదో యారయక ముందుగా మా యన్నగారు శరణ మొసంగిరి. (ప్రకాశముగా) అన్నయ్యా! ఆతఁ డెవ్వఁడో యరయుదమా?

అర్జు—తమ్ముఁడా! మహాభీతచేతస్కుఁడైనవానికి భయముఁదీర్చి తదనంతరమాతని చరిత్ర మడుగుట ధర్మము. కావున నాతఁడు కొంతకతడవు విశ్రమించిన వెనుక నడిగెదము.

గయు—(తనలో) ఆహా! కృష్ణుఁడు ప్రతిన జేసినదిమొదలిప్పటివఱకు నింత శ్రవణానందకరమైన మాట వినఁబడదయ్యె. ఇఁక బ్రతికితిని. ఆనారదుఁడు నాకు మహోపకార మొనర్చె. అతని మేలు మఱువఁజాల. కాని యీపాండవవీరుఁ డభయదానము జేసె. రక్షింపఁగలడా లేఁడా యని శంకించు చున్నాఁడను. ఏల

యన నుపకారము జేయఁగలిగియుఁ జేయనివాఁడును, జేయఁజాలక యాడంబరము కొఱకు జేయఁగలనని నటించువాఁడును సమానముగా నిరర్థకులు. ఇతఁ డట్టివాఁడని తోఁచదు.

అర్జు—ఆర్యా! నీ విస్మయము భ్రమయులేక చెప్ప నోపుదువేని చెప్పుము. నీ వెవ్వఁడవు? నీప్రాణాపహారప్రతిజ్ఞ గైకొన్నవా రెవ్వరు?

గయు—నే—? (అని సందేహించు చున్నాఁడు)

సహ—(తనలో) ఈతఁ డేమికతముననో తనవృత్తాంతమును జెప్ప నిష్టము లేక నా సహోదరప్రశ్నమునకు నుత్తర మీయక శంకించు చున్నాఁడు. కారణ మేమైయుండును?

అర్జు—ఓయీ! సందేహ మేల? ఇంక నా భయవర్జితుండవు గాలేదా? చెప్పుము. భయ మేలా.

గయు—నేను నిషధశైలమున నున్న మణిపుర మేలు గంధర్వరాజును. గయుఁడనువాఁడ; ఈదినమున—

అర్జు—ఆర్యా! గంధర్వ సామ్రాజ్యముండ వగు నిన్నన్యపురుషునిగా భావించితిని, ఇప్పుడు నీవు భయకారణమేమి?

గయు—ఆర్యా! ఈదినమునఁ బ్రాతఃకాలమున బ్రహ్మలోకావలోకన కుతూహలినై గగనమార్గంబున నరుగుచు నిష్ఠీవనంబు పొరపాటున నేలవైచితిని.

సహ—అదియెవ్వనిమీఁద నైనబడెనాయేమి? అయినను పొరపాటుగదా?

అర్జు—అమరదర్శనలాలసుఁ డగుట నీవతి ధన్యుఁడవు. తరువాత నేమి జరిగినది?

గయు—మదీయనిష్ఠీవనంబుఁ బ్రభాకరునికి నర్ఘ్య మొసంగుసమయమున కృష్ణునిహస్తాంజలిం బడియె. అతండు నన్ను వధియింపఁ బ్రతినఁ బూనె.

అర్జు—(ఆశ్చర్యముతో) అనిర్వాచ్యప్రభావుఁ డగు నా మహామహుని హస్తంబున నే యుమిసితివిగా! ఎంతపని చేసితివి?

సహ—అర్ఘ్యప్రదాన మొసగునప్పుడే? ఇది యతనికిఁ గోపకారణమే?

గయు—(తనలో) ఈయుద్ధమును నన్ను విడుతురాయేమి?

అర్జు—గయుఁడా! ఆమాట మొదట నేల నుడువవైతివి! నిరంకుశప్రతాపుఁడగు నాతనియెడ నీ వపచారమొనర్చుటయు నతఁడు ప్రతిన బాల్చుటయు నేను రక్షించుటయు నా?

గయు—మొదటనే యెఱిఁగినచో మీరు నాకు శరణ మగుదురా?

సహ—అంతయు సాహసము వాటిల్లె. ఈ వైపరీత్యమ్ము కతన యాదవపాండవులకు సమ్ముద్రములు ఘూర్ణిల్లు. అన్నయ్యా! యిప్పుడు కర్తవ్యమేమి?

అర్జు—అయ్యో! కడచి కూర్చుండి యసురారితో నకారణ వైరంబుఁ దెచ్చుకొంటి. గాండీవాది మహాదివ్యాయుధసంప్రాప్తికి కేవలము కృష్ణుండే కదా! గాంధారేయనిర్మితములగు మహోపద్రవములనుండి బయలుపడుట కా వాసుదేవుని కరుణయేకదా కారణము. అట్టి పాండవపక్షపాతియగు వాసుదేవునితో వైర మెట్లు తప్పించుకొందును? అయ్యో! శ్రీకృష్ణుని ... యింతకు ముందు సహదేవునితోఁ బలికితిని. అది నిశ్చయముగా ... యయ్యెనే? ఏది తెంపు? శరణాగతావనబిరుదాంకితుఁడ నయ్యు ... మహానాయకులలో నప్రతిష్ఠ గలుగక మానదు. ... వైరమా శ్రీకౌంతునితోఁ గలుగును. తమ్ముఁడా! సహదేవా! నీవు బాలుఁడవయ్యు బుద్ధిని బృహస్పతి ప్రతిమానుఁడవు కావున కర్తవ్య మిపుడు నాకుఁ దెలుపుము.

గయు—మహాత్ములారా! ... ప్రాణభయంబు లేదు. అన్యథా యూహించి ...

సహ—అన్నయ్యా! ఈ యల్పవిషయమునకై యింత చింతిల్ల నేల? ఈతఁడు పొరపాటుచే నొనర్చెనని యెఱుంగక ... ప్రతిజ్ఞ నొనర్చె. పొరపాటని యెఱింగినచో నీలని క్షమియింపఁ గోరుము.

గయు—మహాత్మా! శంఖచక్రములు ... గాని నన్ను విడువఁడు.

అర్జు—అట్లామహానియుఁడు క్షమియింపనిచో—

సహ—క్షమియింపనిచో గయుని విడుచుటయుచితమే.

అర్జు—(రోషముతో) తమ్ముఁడా! ... నిర్జించిన నన్ను శరణు వేఁడిన యీ గయుని ... పొమ్మనెదవా!

మ. నిటలాక్షుం డిపు డెత్తివచ్చినను రానీ, యున్నదమ్మూల్లను
న్విటతాటంబుగఁ జేసిపోయినను బోనీ, కృష్ణుఁడే వచ్చి వ
ద్దిటు పార్థా యననీ మతేమయినఁ గానీ లోకము ల్వ్రెగ్గిలం
బటుదర్పంబున నిల్చి యీగయుని ప్రాణంబేను రక్షించెదన్.

సహ—అట్లయిన నీ ధర్మసందేహంబు మన యుధిష్ఠిర మహారాజుగారే తీర్పవలయును.

అర్జు—ఎల్లప్పుడును మన కేమగపడియు గోవిందుఁడే యని నమ్మికొన్న యామహారాజీమాట విని వ్యాకులచిత్తుఁడగును.

గయు—ఆ యుధిష్ఠిరుఁడీ సమయంబున కంటిగాను నుపదేశించునేమో కదా!

[తర్వాత యుధిష్ఠిరుఁడు ప్రవేశించుచున్నాఁడు]

యుధి—కారణమేమి చెప్మా ?

శా. ప్రాతఃకాలమునందు లేచి వెస సంప్రార్థించి కాల్యంబులన్
ప్రీతి న్నాకు నమస్కరించి చని యా వీరుండు మాద్రేయులా
రీతిన్వేటకు నాతపంబు బలిష్ఠై పృథ్వీస్థలిన్ గాల్చెడిన్
మాతమ్ముల్ ననుజేరరేమికతనో మధ్యాహ్నమైయుండినన్.

మఱియును నీయారణ్యమునందుగల

చ. అసమమహాతపంబు వడయూనఁగలేమియుఁ జెల్లనితలన్
విసువున నిల్చిరో, విపినవీథులయం దతి దూరమేగిరో
మసలిరొ కాని తోవలను, మార్గమెఱుంగక యందునందు వె
క్కసపడుచున్నవారొ, యని గాఢవిషాదయుక్తుఁడై నెమ్మదిన్.

మాయార్జునుఁ డీదినమున మృగయాక్రీడ కరుగలేదు. (నడచుచున్నాఁడు)

అర్జు—అన్నగారదిగో యిటు వచ్చుచున్నారు.

గయు—ఆమహారాజేమి యనునో ?

యుధి—(తనలో) అదిగో నర్జునసహదేవు లేతెంచుచున్నారు. వేటకై యరిగిన సహదేవుఁ డరుదెంచె, భీమనకులులు రాలేదు. ఈ ఫాల్గుని వదన మతిదీనముగా నున్నది. సహదేవుఁడు నయితము చింతాక్రాంతచిత్తుఁడై యున్నవాఁడు. ఈక్రొత్తపురుషుఁ డెవఁడు చెప్పుమా ! (ప్రకాశముగా) అర్జునా ! నీ వదనభాస్కరబింబమింత కళాహీనమైనదేమి ? సహదేవా ! ఆ మహాపురుషుఁ డెవ్వఁడు ? అర్జునుని విచారకారణమేమి ?

గయు—మహాత్మా ! నిషధాచలేంద్రవాసుఁడను. మణిపురాధినాథుఁడను, శరణు !

యుధి—తమ్ముఁడా ! నాఁడు వరాహార్థ మయ్యంబికానాథునితో సమరం బొనర్చినప్పుడైనను నివాతకవచకాలకేయాది మహాదానవవీరుల దండించినప్పుడైనను ఖాండవంబు హుతాశనార్పణము సేయునాఁడైనను మనోవిచార మీషన్మాత్రంబైనను లేని నీకు నేఁడింత చింతయేల ?

సహ—అన్నయ్యా ! ఈ గయాఖ్యగంధర్వప్రభుండు మాధవహస్తాంజలియందు నిష్ఠీవనంబు వైచె. అందుచే జగన్నాథుఁ డాగ్రహించె.

యుధి—(ఆశ్చర్యముతో) నిశ్చయంబువై చెనా? ఇట్లయిన విచారహేతు వే!

గయు—ధర్మనందనా! ధర్మరహస్యవేదీ! నీవు ధర్మంబు వినవలయు.

అర్జు—అన్నయ్యా! విపుల సభాంతరాళమునఁ గౌరవులు పాంచాలీవస్త్రాపహరణంబుఁ జల్పుచుండ మనల కటాక్షవీక్షణంబుల రక్షించునట్టియుఁ జిన్నతనము మొదలు మనలఁ బ్రోచునట్టియు శ్రీకృష్ణ బలరాములతో నిష్కారణవైరంబు సంభవమయ్యెనని మీతో నెట్లు చెప్పుదును?

యుధి—హా! తమ్ముఁడా! వైరమా? శ్రీకృష్ణునితోడనే? యేల?

సహ—అన్నయ్యా! ఆకారణంబున మాధవుండీతని గయుని జంపఁ దలఁచె. శరణాగతుఁడైన గయుని కర్జునుఁ డభయ మొసఁగె. తదనంతరంబా కథావిధానం బరసి చింతించుచుండె.

యుధి—అయ్యో! సహోదరులారా! ఆ లోకైకపూజ్యునితో నిర్హేతుక వివాదంబు సంప్రాప్తమైనదా? అయ్యో! కురుధాత్రీవల్లభుండు కపటద్యూతపరాజితుం జేసినను, కులకాంతారత్నంబును సకల ధాత్రీనాథ సన్నిధానంబున నవమానించినను, నిరంతరభోగదాయక మహాపూజ్యసామ్రాజ్యంబు గోలుపోయినను, జననీ జనకతనయవనితాది బాంధవ సమూహంబులు దూరమైనను, క్రూరమృగానీకభీకరారణ్యభూముల సంచరించుచున్నను, దుర్యోధనపక్షపాతబుద్ధిని సమస్త బాంధవులు మనల దిగనాడినను నాజగద్రక్షకుండగు నధోక్షజు కరుణాకటాక్ష ముండినమాత్రమునఁ జాలునను కొంటి. నాభాగ్యదోషమున నాజగత్ప్రభుండును సయితము శత్రుఁ డయ్యెనుగదా. ఇంక మానవవిరోధితంబై నిష్ప్రయోజనంబై రాజ్యభోగవిహీనంబై కాంతారవాసయోగ్యంబైన యీదేహంబు విడిచి యరణ్యసీమలయందు వసియించినను జచ్చిన నొక్కటే.

మ. కురురాజెగ్గుల నెన్నిచేసినను వైకుంఠేశుఁ డైనట్టి యా
సరసీజాక్షు కటాక్ష మున్నదిగదా? చాలింక లోపంబు నా
కరయ న్లేదనుకొంటిఁగాని యిటులౌనం చెంచలేనైతి నీ
సరి కామాధవు ప్రాపువోయెఁగద నాజన్మం బిఁకం గాల్పనే?

అర్జు—అన్నయ్యా! రాజన్యవంశజుండ నగుటచే శరణాగతుం డగునట్టి యీపురుషునికి శరణు నొసంగితిని. తదన్య మెఱుఁగను.

గయు—ఓ యుధిష్ఠిర మహారాజా! మహాధర్మస్వరూపుండవై సంక్రందననందనుండు రక్షించె. మీరు తద్విఘ్నం బాచరింపవలదు.

సహ—అన్నయ్యా! దానికై చింతించిన బ్రయోజనమేమి? భీమసేనుండును, నకులుండును వచ్చినవెనుక నాచరణీయం బూహింతము.

యుధి—తమ్ముఁడా! విచారించినఁ బ్రయోజనములేదు. కాని—

తే. గీ. దైవమును సద్గురుండును దల్లిదండ్రి
చుట్టమును నెయ్య మా మధుసూదనుండె
యనుచు నెఱనమ్మికొన్న నాహరియు నేఁడు
పగతుఁడగునంచు నలజడి ప్రబలె మదిని.

అర్జు—అయిన నేమి? తద్విషయమై విచారింపకుఁడు. భీమసేనుండు వచ్చినవెనుక కర్తవ్య మూహింతము. సహదేవా! నీవు పోయి యీవృత్తాంత మెఱిఁగించి నకులభీమసేనుల నిట దోడుకొనిరమ్ము.

సహ—చిత్తము. (అని నిష్క్రమించును)

యుధి—అర్జునా! మన కొనర్చునది ధర్మకార్యమయినను, నా మనస్సు కృష్ణునితోడి పగ నొల్లకున్నయది.

సీ. కొల్పించెఁగద యింద్రఖాండవారణ్యంబు
వేలుపు లెదలోన నెఱఁగుపడఁగ
నిర్పించెఁగద నాకు నెనలేని మణిసభ
నృపకోటికెల్లఁ గన్నెఱ్ఱగాఁగ
జేయించెఁగద రాజసూయంబు నాచేత
మనకీర్తి దెసలందు మలసియాడ
రక్షించెఁగద కోక లక్షయంబుగఁ జేసి
పాంచాలి బన్నంబుఁ బడయకుండ
మిగులఁగూర్చెడు చెలికాఁడు మేనమఱఁది
చేయుచున్నాఁడు చేసెను చేయఁగలఁడు
మనకు నుపకారముల నెన్నొ మాధవుండు
అతనితో వైరమున కెట్టు లనుమతింతు?

అర్జు—అన్నయ్యా! నకుల భీమసేనులఁ దోడ్కొని సహదేవుం డిదె వచ్చుచున్నాఁడు.

[అప్పుడు భీమ, నకుల, సహదేవులు ప్రవేశించుచున్నారు]

భీమ—సహదేవా! గయుని కర్జునుఁడు శరణ మిచ్చుట యన్నగారి కొక్కరికే సంతాపహేతువుగాదు, చూడు.

ఉ. గంధ గజేంద్ర తుల్యబలగర్వతృణీకృత శాత్రవున్ జరా
సంధు నెదుర్చునాఁడును విషాద మెఱుంగక నోకించుకేని, ద
ర్పాంధులు కౌరవుల్ వనికి నంపిననాఁడును గుందఁగాని స
ద్బంధుఁడు కృష్ణుఁడిప్డు పగవాఁడగునంచునుగుందెదన్ మదిన్.

నకు—అవును.

తే. గీ. మహితకార్యగతులు దెల్పు మంత్రి యగుచు
శుభము లొనఁగూర్చు గారాబు చుట్టమగుచు
నాపదలయందుఁ బాయని యాప్తుఁ డగుచు
వెలుఁగు హరి దాయ యగు నన్నుఁ జింతఁగాదె?

సహ—అందుచేత మనయన్నగారు కార్యనిశ్చయము మీరు వచ్చినవెనుక జేయఁగడంగిరి.

యుధి—తమ్ములారా! యిటు కూర్చుండుఁడు. (అందఱుగూర్చుండిరి)

భీమ—(తనలో) కటకటా!

తే. గీ. తొల్లి గురుకుమారులు సేయు దుండగముల
రాణసెడినట్టి యీమహారాజు మనసు
పిడుగువోలిన యీమాట వినినపిదప
నెంత నొచ్చెనో యామొగం బెఱుఁగఁజేయు.

అధికారినిఁ జూచిన దొంగవలె గడగడవడంకెడు నీపురుషుఁడే గయుఁడని తోఁచుచున్నది. (ప్రకాశముగా) అన్నయ్యా! నీకు నాలుగు భుజములవలెఁ దమ్ములు నలువురు పనులు సేయుచుండ నీవింత వంతఁ జెందనేల? అర్జునా! నీవు రాజధర్మ మతిక్రమింపలేదు. కావున విచారింపనక్కఱలేదు.

అర్జు—సహోదరులారా!

తే. గీ. నిరుపమ క్షాత్రమనియెడు నెపముచేత
బాల్యమున నుండి నాబహిఃప్రాణమైన

దేవకీపుత్రుతోఁ బగఁ బెచ్చుకొంటిఁ
గొఱవి చేకొని తలఁ గోఁకికొనిన యట్లు.

ఇఁకఁ గర్తవ్య మిప్పుడు మీరు నాకుపదేశింపవలయును.

నకు—మహారాజుగారి నిర్ణయమునకే మనము బద్ధులమై యుందము.

యుధి—తమ్ముఁడా! భీమసేనా!

చ. క్రమమునఁ గౌరవాధములు కల్పనసేయు నుపద్రవప్రవా
హములకు గట్టురీతి నసురాంతకు డడ్డమునిల్చెఁ దొల్లి; యీ
సమయము నందునో మునకుఁ జక్రికి వైరముగల్గఁ దత్ప్రవా
హమునకు నడ్డులేదు వెఱలారఁగ లేరిఁక నేర్పు చాలమిన్.

భీముఁడు—అన్నయ్యా! నిజకరవాల నిక్షేపమాత్ర దూరీకృత శాత్రవుండగు పాండుధరాకళత్రుని పుత్రులమై సకలాహవవిజయసాధన చాతుర్యయుక్తులమై యుత్తమ క్షత్రియ ప్రవరాన్వయ సంజాతులమైన మన మీవిధంబున విచారింపఁ దగదు. మనయర్జునుఁడు ధర్మవిరుద్ధమైన కార్యముం జేయలేఁడు.

అర్జు—మన భీమసేనుని పలుకులు సమాదరణీయములు. ఆ గోవిందుఁడు గయుని రక్షించి నన్నొకదరిఁ జేర్పకపోఁడు. కావున వెఱవవలదు.

యుధి—తమ్ములారా! ప్రాణబంధుఁడు సఖుఁడగు నేమోయని విచారించుచుంటినిగాని వెఱచుటలేదు.

భీము—అన్నయ్యా! అశేషలోకశోభితోదర కుమారుఁడై వేదవేదాంతశాస్త్రపరిజ్ఞాతయైన యాకృష్ణుఁ డది గయుని పొరపాటని యెఱుఁగఁడా!

గయు—మహాత్మా! తప్పక పొరపాటే. సందేహము లేదు.

సహ—ఎఱుఁగునో యెఱుఁగడో మన మెట్లు చెప్పఁగలము?

నకు—ఎఱిఁగినచో నట్లేల ప్రతిన సేయును?

అర్జు—దుర్వారపరిభవజనితక్రోధంబున నిట్లనియుండవచ్చును.

భీము—ఆ ట్లెఱిఁగియు నిట్టిసమాన ప్రతిజ్ఞాభినివేశ సమన్వితుఁ డౌట న్యాయమే? అదియునుఁ గాక శ్రీదేవకీనందన కృతబహూపకారములచేతను, దద్దయు మొగమాటముచేతను నార్తజనరక్షణము వర్జించితిమేని, సకల రాజమధ్యంబున నపహాసితులము గామా? పాండురాజనందను లనంతదర్పోన్నతులను జగత్ప్రసిద్ధి యసత్యంబుగాదె? కావున గయుని విడువవలదని నా యభిప్రాయము.

యుధి—ఆమాట నిశ్చయంబు. గయునిరక్షణం బవశ్యకర్తవ్యము.

నకు—అది నాకు సమ్మతము.

సహ—ఇది నాకు నంగీకారమే.

అర్జు—ఓ సహోదరులారా! ఆ త్తరరక్షణము నృపకుమారుల కాచరణీయ మగుటచే నేనీ గయునకు శరణు నొసంగితిని. అందులకు మీ రుత్సాహకరవాక్యం బులం బలికి నాయులమట దీర్చితిరి.

గయు—మహాత్ములారా! పాండునందనులారా! మీ సహోదరపంచ కంబునకు బంచసహస్రవందనములు.

[తెరలో]

అయ్యా! పాండవు లెందున్నవారు? ఏమి! ఆ వృక్షముక్రింద నున్నారా! సరే!

యుధి—సహదేవా! వారెవ్వరో కనుగొనిరమ్ము.

అర్జు—అదిగో! నారాయణపదసేవాపరాయణుం డగు నక్రూరుం డే యిటు వచ్చుచున్నాఁడు.

గయు—(తనలో) అతఁ డామాధవునిచేతఁ బంపఁబడఁడుగదా!

[అప్పు డక్రూరుఁడు ప్రవేశించుచున్నాఁడు]

అక్రూ—(తనలో) ఆహాహా! కాలమెట్టి మార్పులఁ దెచ్చును?

ఉ. వన్నెయుఁ దెచ్చుచున్ గులమువారలకు న్నగ పెంచు కుంతికిన్
బున్నెము పంటలై తనరి పూచిన తంగెడులట్లు శోభమై
వన్నెలరాలమేడలను హాయిగ నుండఁగ జూచునట్టి యా
కన్నులఁ జూడఁగావలనెఁ గానలనుండఁగఁ బాండవేయులన్.

(ప్రకాశముగా) యుధిష్ఠిరా! జయమగుగాక! జయమగుగాక!

అర్జు—అక్రూరుఁడా! బలసాత్యకీసమేతంబుగా వాసుదేవునకు సేమమే?

యుధి—

చ. అగణిత సత్యశాలియగు నాబలభద్రునకు న్సుఖంబె? య
న్నిగమవిదుండు కృష్ణునకు నిత్యము మంగళమే? సుఖంబె స
ర్వగురుజనాళి? యాదవు లపార సుఖంబున నున్నవారొకో?
మగువలుఁబిన్నవాండ్రు మఱిమాప్రియబంధులుసౌఖ్యులేయటన్

అక్రూ—ఆ! అందరు సేమంబున నున్నవారు.

యుధి—ఉభయపార్శ్వముల సాత్యకిబలరాములు తన్నుం గొల్వ సుధర్మా మధ్యపీఠంబున వేంచేసియుండు యదుకులకమలాకరప్రభాకరుండు మమ్మెన్నండైన, దలపెట్టునే? వనవాసులగు తపోధనులు తమకడ కరుదెంచునపుడు మమ్ము గూర్చి యడుగునే?

అక్రూ—రాజా! నీవు వెఱ్ఱి యడుగనేల? వినుము.

చ. మధురపదార్థ మేదయిన మక్కువ భక్షణ సేయువేళలన్
కథ యొకండెక్కడనప్పుడొక రమ్యమహోత్సవమాచరించినం
గథ యొకం డాలకించినను గాంచనచేలముం గట్టుకొన్న మీ
విధములం దలంచి కంటం దడివెట్టని పూటయు లేదు వారటన్.

భీమ—నిరంతరకాంతారవాసుల మగుటచే మే మా రమామనోహరునకు మేనత్తకుమారుల మైనట్లు జ్ఞాపకమున్నదా!

అక్రూ—నీవిచారముచే నట్లనెదవు గాని, జ్ఞాపకము లేకేమి?

అర్జు—అయ్యా!

ఆ. వె. ఆడుమన్నవాండె యభిమన్యుం డలవొకం
దండ్రి నెన్నండైన దలంచునొక్కొ
మేనమామయొద్ద మెలంగుచుండునె భక్తి
నిపుణమతిని విద్య నేర్చునొక్కొ?

అక్రూ—ఆ జగద్భద్ర సంధాయకుని సముఖమున నున్న సౌభద్రునకు భద్రము గలుగకుండునా?

యుధి—అయ్యా! అక్రూరుండా!

చ. వనములం బాండురా జొడలు వాసినదాదిగ నేంటికైన య
య్యనఘుండె మాకుదిక్కగుట నాతండె మాకడకిప్పునిన్ గృపన్
బనుచుట నిన్ను గాంచుటనె ప్రాణములైదును లేచివచ్చె నా
వనరుహనాభు జూచునెడం బ్రాణములేగతి హాయిం జెందునో.

ఇప్పు డమ్మహాత్ముండు నిన్ను మాకడ కేల పనిచె?

అక్రూ—వాసుదేవునియెడ గయుండొనరించిన యపరాధమును మీరీ [illegible]ంబునసనే వినియుందురు. పార్థుం డాతనికి శరణ మిచ్చెనని నారదుని [illegible] విన్నవిసేయుమని యా యదుకుంజరుండు నన్నును సుభద్రను [illegible]

అర్జు—దేవి సుభద్ర గూడ వచ్చినదా ? ఆమె ఏది యెక్కడ ?

అక్రూ—అయ్యా ! ఆమె పర్ణశాలలో ద్రుపద రాజనందనయొద్ద నున్నది.

గయు—అన్నా ! ఆహాడు నారదుఁడు నాకడకు వచ్చి యర్జును శరణు వేఁడుమని నన్ను బనిచి యీమాట కృష్ణునితో జెప్పెనా !

భీము—అక్రూరుఁడా ! కృష్ణుఁడు మాతో నేమి చెప్పుమనెను ?

అక్రూ—అయ్యా ! ఇదిగోఁ జెప్పుచున్నాఁడను వినుఁడు ! ఈవరకు గయునకు మనపార్థుఁడు శరణొసంగకయుండె నేని యికముం దీయవలదు. ఇంతకు మున్నె యీపూర్వవృత్తాంత మెఱుంగక శరణొసంగెనేని తత్క్షణము యతనిని విడిచి పుచ్చునది అని.

గయు—(తనలో) అయ్యో ! దైవమా ! వీరు నన్నిప్పుడు కృష్ణుని కప్పగింతురారేమి ?

యుధి—(తనలో) అనుకొన్నట్లయినది. ఆతఁడీవిషయమున దిట్టముగాఁ బట్టుపట్టియున్నాఁడు.

భీము—అన్నా ! సందేహాయత్తచిత్తులై యిత్తెఱంగున జింతిల్లనేల ? యథోచితోత్తరము నీరాయబారినిఁ బంపుఁడు.

యుధి—అక్రూరుఁడా ! వాసుదేవునకు మాయెడగల యమితానురాగమునకు మేము కృతజ్ఞుల మగుచున్నాము. అతనితో మాకు వైరకారణము లేదు. గయుని నిష్ఠీవనం బాతని హస్తాంజలి బడుటయు నాతం డసాధారణ ప్రతిజ్ఞలఁ బూనుటయు నెఱుఁగక మా యర్జునుఁడు, గయుఁడు భయవిహ్వలుఁడై తన కాళ్ళబడి వేడ జాలిపెంపున వానిం గావఁ గంకణము గట్టె.

భీము—అప్పు డుత్తమరాజసంజాతుఁ డగువాఁడు శరణొసంగకుండ నుండఁగలఁడా ? ఆమాధవుండు మాత్ర మట్లొసఁగఁడేమి ?

అర్జు—హృదయమున జాలి యనునది గలవా రుండరు ? విపన్నుల కట్టిదశలో నభయహస్త మిత్తురు.

యుధి—అందుచేత మా యర్జునుఁ డాతనికి ప్రథమంబున నభయప్రదాన మొనర్చి వాగ్దత్తానంతర మాతని కథావిధానం బరసి యీ గయుంకు మాధవశాత్రవుండని గ్రహించి చింతించె.

అక్రూ—చింతించినఁ గార్యమేమి ? అతనియాజ్ఞ నెలవేర్చవలెనుగదా అర్జునా ! నీతో ముఖ్యముగా నీబావ చెప్పుచున్న సందేశము వినుము.

తే. గీ. ప్రాతచుట్టాలమని నొక్కి పలుకుమనియె
నొరులకై పగఁబూనుట యొప్పదనియెఁ
బడుచుఁదనపు బింకమ్ములు విడువుమనియె
దలకుమీరినపని సేయఁ దగనిదనియె.

మఱియు

మ. అవతారంబులు దాల్చినాఁడు పది బ్రహ్మాండంబు నిర్మించినాఁ
డవనీభారము మాన్పినాఁడు ఘనదైత్యశ్రేణి మర్దించినాఁ
డవమానంబును బొందినాఁడిపుడు మిమ్మర్థించియున్నాఁడు; పాం
డవులారా! యివి యెల్ల లోఁదలఁచి యిష్టంబెట్లొ వర్తింపరే.

అర్జు—అక్రూరుఁడా! అతని ప్రభావ మేమఱుంగనివారము కాము. కాని జన్మించిన దుత్తమ క్షత్రియవంశము. తాల్చినది దుర్వారమహాప్రతిజ్ఞ. ప్రతిన నెఱవేరుటలో నాకుఁ గల బింకంబును సాహసంబును దానే యెఱుంగు. ఒకవేళ పౌర్వాపర్యములు విమర్శింపక గయునకు శరణ మిచ్చుట నాతప్పైన నవుగాక. మించునదానికి నేమి సేయఁగలము? నాకుఁ బరమాప్తుఁ డగుటచే నేను లోకనింద పాలుగాకుండునట్లు తాననుగ్రహింప వలయును. అతఁడు గయుని గరుణించి క్షమియించినచో లోకము నాతని యౌదార్యమును గొనియాడు మఱియు—

మ. కోటి యొసంగిన న్విడువఁగూడదు వీనిని జక్రపాణి మో
మోటముచే గయు న్విడిచి పుచ్చితిమేని జనంబులెల్ల ఛీ!
యేటికి ధర్మరాజు చదువేటికి భీముని బాహువిక్రమం
బేటికిఁ బార్థులావనుచు నెల్లపుడు న్మము బ్రువ్వఁ దిట్టరే?

భీమ—అక్రూరుఁడా! ప్రతిన నెఱవేర్చుట ముఖ్యముగదా! ఆ ప్రతిజ్ఞా సంపూర్తికై కాద మేమిట్లు వనాంతరంబున నుండుట—

అర్జు—వ్రతసంపూర్తికిఁ గాదె పూర్వకాలమున ధర్మనందన నియుక్తుండనై యొక వత్సరంబు సర్వతీర్థాభిగమనంబు చేసితిని.

అక్రూ—ఆమహాత్ముని ప్రతినమాత్రము నెరవేరవలదా? దానికేమి మా శ్రీకృష్ణుని వర్తమానంబునకు నుత్తరమేదో యొసంగుఁడు.

యుధి—ఇచ్చుట కేమున్నది? శ్రీకృష్ణునితో నా పలుకులుగా నిట్లు విన్నవింపుము.

సీ. సకలసద్గుణ గణ్యు నారాయణుండు తాను
బాంధవుం డగుట మాభాగ్యమనుము
బాల్యకాలమునుండి పాండవు లనయాన
నెన్నఁడు జవదాఁటి యెఱుఁగ రనుము
పన్నిసారులు వార లెంచిన మావాఁడు
గావించు తప్పి దొక్కటియె యనుము
పరులకై మాతోడఁ బంతగించుట యెల్లఁ
దనవంటివానికిఁ దగనిదనుము
ప్రాయమున నీవు దనకన్న బాలుఁడైన
మొద్దు గేల్వట్టి పలుమాఱు మ్రొక్కెననుము
పాండుపుత్రులు విడరాని బంధు లనుము
గయుని క్షమియించి పార్థునిఁ గావుమనుము.

గయు—(తనలో) ఈ యుధిష్ఠిరుఁ డంపుచున్న వినయగర్భితసందేశము బట్టి దేవకీనందనునకు జడిసియున్నట్లు గనఁబడుచున్నది. వీరు నన్నుఁ ద్రోసి వేయరుకదా!

భీమ—అక్రూరుఁడా! కృష్ణునితో నావాక్యముగా నిట్లనుము. నాఁడు జరాసంధునిచే బంధింపఁబడిన వసుంధరాధవులందరు నిన్ను శరణు వేఁడిరని యట్టి శరణాగతరక్షణంబునకంటె సత్కార్య మెందు లేదనియుఁ జెప్పి నన్నుఁదోడ్కొని పోయి యాజరాసంధుని వధియించి రాజుల రక్షించిన నాఁటి వాక్యంబు జ్ఞప్తికిఁ దెచ్చుకొని, గయుని రక్షింపుమనుము. క్షమియింపనొల్లఁడేని వెండియు నిట్లనుము—

చ. ప్రియమగు రాజ్యవైభవము శ్రీయును బంధులు మెట్టుఁ బాసినన్
దయయును సత్యవాగ్రతియు ధర్మపథైకవిహారవాంఛ ని
ర్దయతరమైన క్షాత్రము నిరంతరము న్మముఁ బాయకున్న వ
వ్యయముగఁ గాన నాగ్రహము నందకు నందకుమార దీనికిన్.

అక్రూ—మీయిరువురి అభిప్రాయము గయుని విడువకుండుట సూచించుచున్నది. అర్జునా! నీ భావ మేమి చెప్పుమనియెదవు?

అర్జు—నీయెడ మాయొప్పకారంబుల మఱువను.

మ. అతిరాగంబు సుభద్రపైఁ బొడమ సన్యస్తాన్యకామస్థితిన్
మతి యొక్కింతయుఁ బ్రాజ్యరాజ్యపదవిన్యస్తంబు గాకుండనే

యతిగా నుండినవేళలం బిలిచి నెయ్యంబొప్ప నీ సోదరీ
పతిగా జేసిననాఁటి మేటికృప నాపైఁ జూపవే శ్రీహరీ.

ప్రాణంబులు మాయధీనము చేసిన విపన్నునిఁ బగతుని కాపాడ్గించి శరణాగతత్రాణ బిరుదాంకమగు భరతవంశమునకుఁ గళంకము తేజాలనని మనవి జేయుదము.

నకు—అయ్యా! నేనిట్లంటి ననుము.

తే. గీ. వగచి శరణు జొచ్చినవాఁడు భక్తవరుఁడు
మించి శరణ మిచ్చినవాఁడు మేనమఱఁది
పరుఁడెవం డిందులో నీకు బద్మనాభ!
యాప్తు లొనరించునది నేరమగునె చెపుమ.

సహ—అయ్యా! సహదేవుఁ డిట్లనియెనని విన్నవింపుము.

ఉ. కాచినవాఁడ వీవ మముఁ గౌరవు లెగ్గొనరించుచోఁ గృపం
జూచినవాఁడ వీవ మధుసూదన నేరము లెన్న నేటికి
న్నీచరణారవిందముల నెమ్మది నమ్మినవారమే గదా!
కాచినఁ గావకున్నఁ గలకాలము నీయదె భార మచ్యుతా!

అక్రూ—సరే! అందఱ సందేశములఁ జెప్పెద. అట్లయిన గయుని విడువరుగదా! కృష్ణునిమాట తిరస్కరింపఁ దలఁచినారా?

అర్జు—అట్లెవరు చేయఁదలఁచినారు?

అక్రూ—మీ మాటలయం దంతకన్న నర్థమేమున్నది?

భీము—అందలి యర్థమేమో స్పష్టముగా నీవే చెప్పుము.

అక్రూ—చెప్పనక్కరలేకయే తెలియుచున్నది. అట్లయిన యుద్ధమునకు సిద్ధమగుదురా?

భీమ—చేయవలసివచ్చినచో నట్లే చేయుదుము.

యుధి—అంతదూరము రానేల? సామముచేతనే కార్యము సాధింపఁబడుగాక!

అక్రూ—దూరము రాకేమి? నీతమ్ములు జలవంతులు గావున గయుని విడువనంటివి. లేకున్నచో మాధవునకుఁ బ్రతికూలము సేయుదువా?

భీము—ఇందుఁ బ్రతికూల మేమున్నది?

అక్రూ—అంతయుఁ బ్రతికూలము, సగర్వము.

అర్జు—గర్వమేమియును లేదు.

అక్రూ—అవును కక్షసాధించుట మాత్రమున్నది.

యుధి—మాకక్షియు లేదు, వినయమే.

అక్రూ—సరియే. నేనట్లు చెప్పెదను నాకు సెలవొసంగుడు. అయ్యా! మధ్యమపాండవా! అన్నసంపున సుభద్ర యీ విషయము నీతోడం గొంత ప్రసంగింపవచ్చినది. ఆమె తన సందేశము నీకు విన్నవించుటనుక నేను పర్ణశాలలోనుండి యువ్వల నాదేవిం దోడ్కొని ద్వారకానగరంబునకు బోవుదును.

అర్జు—నే నిప్పుడే యామెతో మాట్లాడెదను.

యుధి—నకుల సహదేవులారా! మీయిరువు రీతనిని పర్ణశాలకుం దోడ్కొని పోయి సన్మానింపుడు.

నకుల-సహ—చిత్తము (అని అక్రూరుడు, నకులుడు సహదేవుడు నిష్క్రమించు చున్నారు)

గయు—ఆర్యులారా! ఆనారాయణుఁడు కోపావేశమున మీపైదండు విడిసి దారుణసంగ్రామంబున మీరు నన్నెట్లు గాపాడెదరో? నీటముంచినను పాల ముంచినను భారము మీయదియే.

యుధి—గయుఁడా! నిర్భయచేతస్కుఁడవై వర్తింపుము. ఆ సుభద్రా గ్రజుఁ డెవరు? నీ సుభద్రాకళత్రుఁడు నిన్ను రక్షించు! ఈభీమసేనుఁడు నిన్నుఁ గాచు!

అర్జు—గయుఁడా! పాండుపుత్రులు జీవించియుండు నంతకాలము నీవు భయపడవక్కఱలేదు.

యుధి—తమ్ములారా! వాసుదేవుఁడేమి చేయునని మీరు తలంచెదరు? నిజముగాఁ గయ్యమున కియ్యకొనునా?

భీమ—నిస్సందేహముగా నతఁడు మనతో సంగ్రామము చేయవచ్చును.

యుధి—ఆహా! ఎంత వైపరీత్యము. తనకు దగ్గఱచుట్టములమై ప్రాణ సమానమిత్రులమై తన్నే నమ్ముకొనియున్న మనతో నతఁడు పోర నిచ్చగించునా?

అర్జు—అన్నయ్యా! మీకిది యాశ్చర్యముగా నున్నదా? రాజులకు నెయ్యములు క్షణభంగురములు. పూర్వబాంధవ్యమును జిరమైత్రిని రాచవారు సరకు గొనరుగదా! చూడుము!

చ. పొడమమె యొక్క వంశమునఁ బ్రోదినిగాంచమె యొక్కయింటనే
కుడువమె యొక్కపొత్తునను గొండికనాఁడొక యొజ్జయొద్దనే
వడయమె విద్యల న్మనము వారలు, నీకరణి న్మెలంగినన్
బొడమగ నేఁటికయ్య పౌరవు ల్మనకు న్గురుజాతితోడుతన్,

యుధి— (విచారముతో) తమ్ములారా! ఉపకారమునకుఁ బోవ మన కపకార మెదురయినది.

భీము— అన్నయ్యా! అజ్ఞాతనిర్గమనానంతరమున మీరింత చింతాక్రాంతులుగా నేల? వాసుదేవునితోఁ బగ సాధింపవలసె నెట్లుగదా యని మీకుఁ జింతగా నున్నదా? ఈమాత్రమునకే మీరింత విహ్వలచిత్తులైనచో మన యజ్ఞాతవాసానంతరమున రాఁబోవు మహాయుద్ధంబున గాంధారేయ, సింధునాయక, రాధాతనూభవ, కుంభసంభవ, శారద్వత, మందాకినీనందనప్రముఖ కౌరవాగ్రేసర కల్పితానల్ప వ్యూహంబుల నెట్టులంగున భేదింపఁగలము? పాంచాలరాజతనయా పరాభవదావానలంబు నెట్టులంగున జల్లార్పఁగలము? ఆ దామోదరుఁడు వచ్చిన సోదరుఁడు వృకోదరుఁడు లేఁడే! ఒకవేళ మీరా నారాయణచక్రానలజ్వాలలకు భయపడితిరేని యదువృష్ణిభోజకుకురాంధక సైనికగర్వనిర్భేదకముగా గదామాత్ర ద్వితీయుఁడనై నే నొక్కఁడఁ బోరుదు. అర్జునా! సందేహించెద వేమి?

అర్జు— అన్నయ్యా! సందేహమా! అట్టి మందభాగ్యుఁడను గాను. మహాసంగరరంగంబున ననంగమర్దనుని భంగంబునొందించి తదుత్తమాంగంబు మున్‌గాండీవ ప్రహారలక్షితంబు గావించిన శూరుఁడ నని నీవెఱుంగవే? ఈ ఫాలనేత్రుండే గాదు ఫాలనేత్రుఁడు ప్రమథగణపరిసేవ్యమానుఁడై వచ్చిన వచ్చుఁగాక! త్రయస్త్రింశత్కోటి నిర్జరగణంబులతో పాకశాసనుండు వచ్చిన వచ్చుఁగాక! ఇంచుకేనియు వెఱవను వెనుదీయను. గయుని గావవలయు నొండె; నేఁ జావవలయు నొండె. పేర్మి మెచ్చవలయును, యశము హెచ్చవలయును. ఆనరహరితోఁ బోరెద. జయము గోరెద.

యుధి— తమ్ములారా! శూరశిఖామణులచే నలంకృతంబగు భరతకులంబున జనియించి నేను వెనుదీయుదునే? ఏకార్యమయినను ప్రారంభించిన వెనుక దానియంతంబు గనుగొనుట ధీరోదాత్తలక్షణంబు. కావున నేనును రణమునకు సిద్ధముగ నున్నవాఁడ మీకొక్క రహస్యం బెఱింగించెద వినుఁడు.

తే. గీ. దివిజు లొక్కొక్కవేళ శోధించుచుంద్రు
జనుల సత్యనిత్యతఁ గడుఁ శ్రమము పఱచి,
దివిజనాథుండు శిబిని శోధింపలేదె?
అల హరిశ్చంద్రు గాధేయుఁ డరయలేదె!

అట్లుచే మన సత్యనిత్యత శోధింపఁదలఁచి వాసుదేవుం డింత పట్టుపట్టి యున్నవాఁడేమో యని తోఁచుచున్నది. కాన గయుని విడువరాదు.

భీమ—అన్నయ్యా! మీరు లెస్సగా నాలోచించినారు.

అర్జు—అటులైన నైయుండవచ్చును.

యుధి—తమ్ములారా! మీ కింకొక్క పరమార్థ మెఱిఁగించెద. సావధానులరై వినుఁడు.

తే. గీ. కమలనాభుని సాయంబు గలుగఁబట్టి
యలరుచున్నారు పాండవు లంతెకాని
సహజముగ వారు దుర్బలుల్ శౌర్యహీను
లనుచు జగతిలో మన కపఖ్యాతి గలదు.

ఇప్పుడు వాసుదేవునకుఁ బ్రత్యర్థులమై సంగరమందు నిల్చితిమేని మనకా యపఖ్యాతి మాను.

భీమ—ఈమాట నేనీవఱకే చెప్పితిని.

అర్జు—నిజము నెఱింగి మాటలాడితిరి.

గయు—(తనలో) అహా! ధర్మరాజు కడుపులో నెంతెంత యాలోచనలున్నవో? గడుసుఁదనమున వీనికెవ్వరు సరిరారు.

యుధి—సోదరులారా! ఈ గయుని సంరక్షించుటచే లోకమున నొక్క నీతి నేర్పఁగలము. లోకంబున బలవంతులు, ధనవంతులు, దుర్బలులను, నిరాపరాధులను బాధింపఁజూచుచుందురు. బలవంతులకు జంకియు ధనవంతుల కెదురుచెప్పలేకయు లోకులు సాధారణముగ బలహీనులపక్షమునకె చేయుదురు. మన మిప్పుడీ గయుని విడిచినచో రాఁగల యుగంబుల జనంబులు బలపరాక్రమసంపన్నులగు పాండునందనులే పూర్వకాలంబునఁ దమమాట నిలుపుకొనలేకపోయిరి. ప్రాకృతనరులము మన మెంతవారమని మనలనే యుదాహరణముగా గ్రహించి సత్యవ్రతమును బరిత్యజించి నీతికి దూరులై చరియింతురు. అన్నమాటకుఁ బట్టుబట్టి మన మీగంధర్వసార్వభౌముని పరిరక్షించినచో మహోపకారియు మిత్రుఁడు దగ్గఱిచుట్టము నగు శ్రీకృష్ణునంతవానిమాటనైనను బాటింపక పాండునందనులు సత్యవాక్పరిపాలనము జేసిరని జనంబులు చెప్పుకొని మనలం గొనియాడి నీతిమంతులై వర్తింతురు. మన మొకవేళ రణమున శ్రీకృష్ణుని గెలువలేక మృతినొందినను బాండవేయులు ధర్మకార్యార్థమై శరీరత్యాగము చేసిరను సత్కీర్తి జగంబున నిల్చును.

మఱియు

క. తన దేహము తన గేహము
తన కాలము తన ధనంబు తన విద్య జగ
జ్జనములకై వినియోగిం
చిన నరుఁడే నరుఁడు వాఁడె వెందును దివమున్.

భీము—అన్నగారి పలుకులు వేదవాక్యములు.

అర్జు—అన్నయ్యా ! మీ యుపదేశములవలన ధన్యులమైతిమి.

గయుఁడు—పాండవేయులారా ! లోకమున మీరే సత్యనిత్యులు. భరత కులదీపకులగు మీరు చిరంజీవులై వర్ధిల్లుదురుగాక !

యుధి—తమ్ములారా ! మనము పట్టణాలకుఁ బోవుదము రండు.

అర్జు—అన్నయ్యా ! సహదేవుఁడు సుభద్రను వెంటఁబెట్టుకొని నాకడకు వచ్చుచున్నాఁడు. మీరు ముందరుఁగుడు. నే నిప్పుడే వచ్చెదను.

యుధి—తమ్ముఁడా ! అటులే చేయుము. కాని స్త్రీస్వభావముచేతనో, భ్రాతృస్నేహముచేతనో, యాదవపాండవవైరముచేతనో, యొకవేళ సుభద్ర వ్యత్యస్తముగా మాటలాడిన నీవామెపై నలుగవలదు.

భీము—అర్జునా ! సందేశసంపుటలో నీవు భీమసేనుని తమ్ముఁడవ వనిపించుకొనుము.

అర్జు—యథోచితముగా వర్తించెద. మీరరుగుఁడు.

(అప్పుడు భీముఁడు, యుధిష్ఠిరుఁడు, గయుఁడు నిష్క్రమించుచున్నారు)

[అంతట సుభద్రను వెంటబెట్టుకొని సహదేవుఁడు ప్రవేశించుచున్నాఁడు]

సహ—(తనలో) అర్జునునకుఁ దనకు సంధిచేయుమని శ్రీకృష్ణుఁడే సెల వంపియుండవచ్చును కాని,

తే. గీ. ప్రథమమందున నక్రూరు పలుకులనెడి
రవరుపలుకుల నొక్కింత రవిలియున్న
యీధనంజయు క్రోధాగ్ని. యీమృగాక్షి
మాట లనియెడు సమిధల మండకున్నె ?

(ప్రకాశముగా) అమ్మా ! అన్నగారదిగో నక్కడ నున్నారు. సమీపింతము రమ్ము.

సుభ—అయ్యా ! నాకంటె ముందుగా మీయన్నగారి కెఱింగింపుము.

అర్జు—(సుభద్రను జూచి తనలో) కటకటా! ఈమెను నే జూడవాలు పట్టుటకే యశక్యముగా నున్నయది.

మ. అతి నిశ్వాస పరంపరాకలుషితంబై యున్న నెమ్మోముతో
సతమౌ భర్తృవియోగదుఃఖమునఁ గార్శ్యంబొందు నెమ్మేనితో
ధృతియెల్లం జెడియున్న నెమ్మనముతో శ్రీకల్గియున్ లేకయున్
బ్రతిపద్భాస్వర తారకేశకళరీవన్ భామ గన్పట్టెడిన్.

సహ—అన్నయ్యా! సుభద్రాదేవి యిదె మిమ్ము దర్శింప వచ్చినది.

అర్జు—తమ్ముఁడా! చూచుచున్నాఁడను. (తనలో) ఈ కళ్యాణిని నేఁ గనుంగొని యెంత కాలమైనది? నాఁ డేకాబ్దవాసదీక్షితుఁడనై ఇంద్రప్రస్థ నగరము విడిచినప్పుడు కదా ఈ దేవిముఖమండలంబు కన్నుల కరవుఁదీర నేఁగాంచుట ఎంతలెంతలు రాజరాజులు తన్ను మేల్పడి వరియింప వచ్చిన వారిని కాక నన్నుం జేపట్టినందుకు సుతసమేతయై పుట్టినింటఁబడి యుండవలసివచ్చె.

సుభ—ప్రాణేశ్వరా! జయమగుగాక! జయమగుగాక!

అర్జు—దేవీ! నిన్నుఁ జూచుటకు సిగ్గుపడుచున్నాఁడను. ఏమంటివేని,

మ. అనుఁగుంజెల్లెలవై ముకుందునకు నాకర్ధాంగివై పాండురా
జునకుం గోడలవై మహామహిమతో శుద్ధాంత కాంతాజనం
బనయంబు న్భజియింపఁ దేజరిలు నీకారాటము ల్దప్పలే
దనఁగా; నింక ధరిత్రి నేగరిత సౌఖ్యంబందు నవ్వారిగా.

సుభ—ప్రాణేశ్వరా! దైవవైపరీత్యమునకు మీ రేమి చేయుదురు? నా విషయమై చింతింపవలదు. ఏలయన,

మ. అనుఁగుంబిడ్డవై మహేంద్రునకు, లోకారాధ్యుఁడౌ వాసుదే
వునకు న్మేనమఱందివై, సఖుఁడవై భూవంద్యుఁడౌ ధర్మరా
జునకు న్దమ్ముఁడవై హరుం గెలిచి యాసుత్రాము నర్ధాసనం
బునధిష్ఠించిన నీవె యిట్లయిన మాబోంట్లా సుఖం బొందుటల్.

అర్జు—దేవీ! వత్సుఁ డభిమన్యుఁడు సుఖియై యున్నవాఁడే?

ఉ. ఎన్నిదినంబులయ్యెఁ గని యేనభిమన్యునిఁ గన్నులార, నా
కన్నకుమారు మోము నెలకాలయు నెవెన్నెలమున్నువోలె; నా

కన్నులనుండి బాష్పములు గాఱవుఁగా, వెతఁబట్టి తెప్పు దే
నున్న తెఱంగుచేఁ, బ్రతికియుంటియుఁ దీరినవాఁడనే సుమీ !

సుభ— అమంగళము ప్రతిహత మగుగాక ! ప్రాణేశ్వరా ! మీరట్లు పరితపింపఁదగదు ? బిడ్డడు కుశలియై యున్నవాఁడు మీరు వచ్చిన కాలంబున వానిం గనుఁగొనఁగలరు.

సహ— పుత్రవియోగ మతి దుస్సహమైనది గదా !

అర్జు— దేవీ ! చిరవియోగగ్రహణముచేత మాటుపడియున్న నీముఖచంద్రమండలము మరలఁ గనఁబడుటచేతను, మన యభిమన్యుకుమారుని కుశలవార్త శ్రవణపర్వంబుగా నీముఖంబున వినుటచేతను, నా కలమటఁ దీఱెను. ఇప్పుడు ద్వైతవనంబునకు నిన్నుఁ దోడ్కొని తెచ్చినపని వినఁగోరుచున్నాఁడను.

సహ— అక్రూరుని వెంట వచ్చుటచే నీవు సందేశార్థము వచ్చినదని కొనియెద.

సుభ— సహదేవునిమాట నిజము. అక్రూరముఖంబున మీరు మాయన్నగారి ప్రతిజ్ఞాదిక మెఱిఁగియు నతనిపలుకు లొకవేళ మీరు నిరాకరించినపక్షమున భరతకులదీపకులగు మిమ్ము ప్రతిమాలుకొని యెట్లయిన స్వబంధుజనవిరోధము నివారింపుమని మాయన్న నన్నుఁ బంచె. నాకు మీయెడఁగల చనువుపెంపున నేను నందుకియ్యకొని వచ్చితి గావున మీరు గయుని విడిచిపుచ్చుఁడు.

అర్జు— దేవీ ! సకల ధర్మపరిజ్ఞానము గలిగి నీవిట్లనెద వేల ?

క. తగుదునని ముందు శరణిడి
పగవానికి వాని నిచ్చుపక్షంబున నా
కగు దోసము నరకంబును
మొగమాటము దప్పఁగాదె మోక్షంబునకున్.

సుభ— ప్రాణేశ్వరా ! మనకాపద్బాంధవుఁ డగు నమ్మహానుభావునకు బరాభవ మొనర్చినవారికి శరణమిచ్చుట ధర్మమే ? యుక్తకర్మమే ?

అర్జు— దేవీ ! ఏతచ్చరిత్ర మెఱుఁగక శరణ మిచ్చితిని. అందు కిప్పుడేమి చేయుమనియెదవు ?

సుభ— అట్లెఱుంగక చేసితిరి గావున నెఱిఁగి యాతని వారి కప్పగింప వలయును. అదియే నేఁ జేయుమనునది.

అర్జు— (రోషముతో) దేవీ ! క్షత్రియాన్వయజాతవు, విరుద్ధప్రలాపంబు లాడ నేల ? ఈ పార్థునియం దట్టి యధర్మకార్యం బే యవసరమందైన నెందైనఁ

మ. జననం బొందితి రాజవంశమున; హస్తంబందున స్దాల్చినాఁ
డను సుక్షత్రియ లాంఛనంబులగు ఖడ్గంబు న్దనస్సు న్దగం
బున వీరుండని కొంత పేర్వడితి, శంభుంగెల్చి మెప్పించితిన్
బనుపం జెల్లునె యిట్టి కానిపనికి న్నన్నున్ విచారింపఁగన్.

సుభ—అతఁడు నారాయణ కళావిర్భూతుఁడనియు దశావతారధారి యనియు నతనికోపం బనివార్యంబనియుఁ గ్రొత్తగా మీకు నేనిప్పుడు చెప్పనక్కఱ లేదు. మీరు వృధాయాసంబుగ గంధర్వునకు శరణునొసంగుటయేగాని చక్రహస్తు హస్తంబున నతండు సంహరింపఁబడకపోఁడు. మీదుమిక్కిలి మీచిరస్నేహబంధము విడిపోవుటయే దీనిఫలము.

అర్జు—ఏమి! గయుఁడు సంహరింపఁబడకపోఁడుగా? మీయన్న దశావతారవర్తియైనను సరే యతని పెంగమాటమున సహజకులాచారధర్మమైన శరణాగతత్రాణబిరుదంబు గోలుపోదునే?

సుభ—విడువనిచో యుద్ధంబునకు రమ్మని యమ్మహాత్ముఁడు సెలవిచ్చె.

అర్జు—(కోపముతో) యుద్ధసన్నద్ధుఁడవు గమ్మనినంతనే మహాభీతచేతస్కుఁడనై గడగడవడంకి గంధర్వుని నీయన్న పాదములపైఁ బడవేయుదుననుకొంటివి కాఁబోలును. కంఠగతప్రాణుండగువఱకు నీరాజకంఠీరవుండా నరకంఠీరవునితో సంగ్రామం బొనర్చు. భయములేదు. దేవి! ఇంతటి యుపదేశము చేయుటకా యంతదూరమునుండి వచ్చితివి?

సుభ—దేవా! మీకు నేధర్మము నుపదేశించుటకు రాలేదు. దయామయులగు మిమ్ము నేవేడుకొనవచ్చితిని. పలుమారులు మీ కుపకార మొనర్చిన మేనమఱందితో మీరు కయ్యమున కియ్యకొనినయెడల జగజ్జనములు మిమ్ము విశ్వాసఘాతకులందురేమో యని భయపడుచున్నదానను.

*ఆ. వె. అల్పునొకని కతన నతిమైత్రి గల మీరు
పోరు సేతురేని పొందు విడిచి
పరనృపాలురెల్ల పరిహసింపరె మిమ్ము
సేగిగాని లేదు శ్రేయమిందు.

అర్జు—అట్లు న్యాయాన్యాయ విచారము లేక లోకులు పలుగాకులై నన్ను విశ్వాసఘాతకుం డనినచోఁ దమ పాపంబులఁదామే నశియింతురు, అతండు

మా కమితోపకారంబులు సేసిన సధర్మకార్యమునకు నన్ను బురికొల్పినపుడు నే నతని యాన మన్నింతునా ? పాటివారు నవ్వనవ్వుదురుగాక ! గయుని విడువను.

సుభ—ఈపాటివిషయమున నర్ధాంగమైన నామాటమన్నింపఁగూడదా? మేనమఅందలై, యిల్లాలై, చిరసహవాసినియైన యాముదాని కింతమాత్రపుఁ జనువు చెల్లదా ?

అర్జు—ఈవిషయంబునఁ గాక యన్యవిషయంబుల నీచనువులు చెల్లు.

తే. గీ. అన్నియెడలను నేను మీయన్నవోలెఁ
జిగురుబోండ్లమాటలె పాటిసేయుదునని
తలఁచివచ్చితి కాబోలు చౌత్యమునకు
నెలతలా రాజనీతులు నేర్పువారు ?

సుభ—అయ్యో ! పట్టినపట్టు విడువరెట్టు కొట్టుకొందు. నిరంకుశప్రతా పుండగు నారాయణుని చేత మీకపాయంబు శంకించుచున్నదానను.

అర్జు—(కోపముతో) మూర్ఖురాలవై సహోదర బలదర్పంబులు ప్రతిక్ష ణంబును శ్లాఘించి బెదిరింపఁదలంచు చుంటివా ? అవును ! నిన్ననవలసిన పనియేము న్నది ? ఇది మీ స్త్రీజాతి కున్న లక్షణమేకదా ? ప్రాణనాథుఁ డెంత పరాక్రమ వంతుఁడైనను నెంత రసికాగ్రేసరుఁడైనను నెంత ప్రేమాతిశయము గలవాఁడైనను గాంత మగనిం జులకనఁజేయును. పుట్టినిల్లనఁ దన సంచప్రాణము లర్పించును.

తే. గీ. మగువమీఁదను బతికెంత మక్కువైన
మగనిమీఁదను సతికెంత మమతయున్న
నువిదకును గాపురం బెంత యొప్పియున్న
బుట్టినింటికె కడుగూర్చుఁ బొలఁతి యెపుడు.

అధి కైశ్వర్యంబులఁ దూలఁదూగుచున్న సోదర ప్రముఖ బంధుజనంబులఁ జూచిన నీకన్నులకుఁగాలకేయాది దానవశిక్షకుఁడును ఫాలలోచనజేతయు నగు భర్త యధమాధముం డట్లు గానంబడుచున్నవాఁడు గాఁబోలును. తేజోబలదర్పవిహీ నుండ నగు నాకిచ్చి వివాహముజేసి మీయన్న నిన్ను శాశ్వతదుఃఖము పాలుచేసె.

చ. పగతురచేత జూదమున భాగ్యము గోల్పడియున్నవాని నె
వ్వగ విపినాంతరంబులనె వాసము నిచ్చలు సేయువాని నీ

మగఁడని చెప్పుకొన్న నభిమానము గల్గదె సాధ్విపాట నీ
కగు దలవంపులన్ మఱచి యక్కటటు లోర్చితి వింతకాలమున్

మఱియును నో మానవతీ!

ఉ. సంతతవైభవోన్నతులు శౌర్యనిధు ల్పురకీర్తనీయ ధీ
మంతులు నీసగర్భులనుమాట యెఱుంగుదు: వారిమ్రోల నే
నెంతటివాఁడ నెట్లయినఁ గృష్ణున కేను మఱందినంచు నీ
కొంతుఁడనంచు వద్దనినగాని తలంపకపోరు ఘూజనుల్.

యాదవులతోడి చుట్టఱికమున నయినను మాకించుక పేరుప్రతిష్ఠలు గల్గు చున్నయవి. అది యటుండనిమ్ము.

తే. గీ. ఉవిద సందేశమున కిప్పు డుత్తరంబు
విను ము త్రికరణశుద్ధి గావింతు నేను
విజయుఁ డనిలోన బ్రాణము ల్విడుచుఁగాని
బెదిరి గంధర్వు నెన్నఁడు విడువఁడనుము.

ఇంక నీవరుగవచ్చు.

సహ—అమ్మా! అన్నగారి ఆగ్రహప్రకారము మేఱమీఱినది. మీరింకఁ జెప్పఁదగదు.

సుభ—(పాదములపైఁ బడి యేడ్చుచు) ఓభరతకులేంద్రా! రాజకంఠీరవా! గాండీవమునుండి వెడలు బాణములకంటె నెక్కుడు చుఱుకుదనంబుగల పలుకులచే నొప్పించి నన్నేల తూలనాడెదరు? "పాండవు లరణ్యవాసగతులగుట యాదిగా నీవు మాగృహమున నున్నందుకే నీపతి మాపై విశ్వాసహీనుఁడై యుద్ధమునకు సిద్ధమయ్యె" నని నాసహోదర భార్యలగు సత్యభామాదులు నన్ను దెప్పుదురు. ఆనింద కోర్వలేను. అందుచేనైన నన్ననుగ్రహించి నామనవిం గైకొనుఁడు.

అర్జు—అట్లయిన జ్ఞానహీనలగు నామానినుల సమక్షమునకుఁ బోవలదు. మత్సన్నిధి నీవిపినంబున నే యుండుము. మీవదినెలచే నివు నిర్హేతుకముగా నింద నీయవు కావద్దు.

తే. గీ. మాకు మీయన్న కట్టు సిరు ల్లేకయున్న
పర్ణశాలలనుండి దుంపల భుజించి

బ్రతుకవచ్చును మాతోటిపాటు నీవు
మగనితోడిద లోకంబు మానవతికి.

సుభ—నే నీసందేశము మాయన్నగారి కెఱింగింపవలయునుగదా!

అర్జు—సరే! అట్లయిన నీవు ద్వారకానగరంబునకుఁ బోవచ్చును.

సుభ—అట్లయిన నాముద్దు చెల్లింపరా?

అర్జు—నీ ముద్దు నీ వివాహకాలము నాఁడే చెల్లినది. ఇంక నీవరుగుము.

సుభ—(తనలో)

*మ. విడువం డర్జును డీగయుం బ్రతినలన్ వెస్నుండు పాలింపఁ జూ
చెడు వీరిద్దరు నిష్ఠురోక్తులను నా చిత్తంబు నొప్పింతురీ
నడుమన్ నేగడుగుందగా వలసె, హా! నాచేత నిందేమి య
య్యెడు దైవం బెటు సేయఁగాదలఁచునొ ట్లయ్యెడు నన్నిపయిన్.

(అని నిష్క్రమించుచున్నయది)

సహ—అన్నయ్యా! భర్తను సోదరునకును వైరము గలుగ నను భయంబున సంధిచేయుందలంచి వచ్చిన యబలను మీ రిట్టి కఠినోక్తుల నొప్పింపఁ జెల్లునా?

అర్జు—తమ్ముఁడా! అబల యబల యట్లుండక కార్యభారములఁ దలవేసికొనుటచే నిట్లు పడవలసియుండు.

[తెర లో]

ఓ యర్జున సహదేవులారా! మా ధ్యాహ్నికంబుల నిర్వర్తించుటకుఁ బర్ణశాలకు రమ్మని యుధిష్ఠిరమహారాజుగారు మీ కానతిచ్చియున్నారు.

ఇద్దఱు—ఇదిగో వచ్చుచున్నాము.

శ్రీ

ప్రచండ యాదవ నాటక

మను

గయోపాఖ్యానము

చతుర్థాంకము

రంగము—ద్వారకానగరము శ్రీకృష్ణుని యంతఃపురము

[అప్పుడు నందకుఁడను వృద్ధకంచుకి ప్రవేశించుచున్నాఁడు]

నంద—(తనలో) ఆహాహా! ముసలితనము కడు దరిద్రునకైనను సౌకుమార్యము దెచ్చిపెట్టును.

తే. గీ. తరుణవయసున నాయొడ ల్దాచుకొనక
యంతిపురి నూడిగము చేసినట్టి నేను
బలముచెడి నేఁడు ముదిమిని బరులచేతఁ
బనులు చేయించుకొనుచుంటిఁ బ్రభువుఖ్యాతి.

కావుననే దయామయుఁ డగు వాసుదేవుఁడు ముసలితనముచేఁ జేవచెడి యున్న నన్ను జాలినొంది శ్రమకరములైన కార్యములయందు నన్ను నియోగింపక యలఁతి పనులఁ జేయుటకయి పనుచుచుండును. యజమానుఁడు జాలికలవాఁడు. కానియెడల సేవకుల నరకబాధలను భూలోకమందె యనుభవింతురు. సరే యిప్పుడు వాసుదేవుని యానతిచొప్పున సాత్యకి బలరాములను బిలుచుకొని వచ్చెద. (అని కొన్ని యడుగులు నడచి) ఎవరో వచ్చుచున్నారు! అక్రూరుని సందేశ మేమైనదో కనుఁగొనవలెనని నామనస్సు కుతూహలపడుచున్నది. ఈవచ్చువాని కాజాడ తెలియునేమో యరసెదను.

[అప్పుడు కాశికుఁడు ప్రవేశించుచున్నాఁడు]

కాశి—(తనలో) "పాండవులపాలికి జనివచ్చిన యక్రూరుని సందేశము సత్వరము వినఁదలఁతుఁ గావున వానిఁ దోడ్కొనిరమ్ము" అని వాసుదేవుఁడు నన్నుం బనిచెం గాని యక్రూరుని సందేశమంత వినదగినదిగా నున్నట్లు గన్పట్టదు. అతనిమాట వినినపిదప యాదవ పాండవవైరానలము ప్రజ్వలింపక మానదు.

నంద—అహో! ఎవరు? నీవా? (అని దగ్గఱకుఁ బోయి) నాయనా! కాశికుఁడా?

కాశి—అవును. ఇప్పు డెచ్చటికి బోవుచున్నావు?

నంద—అక్రూరసందేశము బలరామ సాత్యకి సహితుఁడనై వినఁగోరుచున్నాఁడను గావున వారిని బిలుచుకొని రమ్మని వాసుదేవుఁడు నా కానతిచ్చె. ఇప్పుడు వారినిఁ దోడ్కొనివచ్చుటకుఁ బోవుచున్నాఁడను. నీ వెందేఁగుచున్నావు?

కాశి—అక్రూరునిం బిలువుమని వాసుదేవుఁడు నన్నుఁ బనిచె. నాతనిం బిలిచి యిప్పుడే నే వచ్చుచున్నాఁడను.

నంద—(రహస్యముగా) అయ్యా! అక్రూరుఁడును సుభద్రయు ద్వైతవనమునుండి నిన్ననేయి ప్రొద్దుపోయి వచ్చిరి. ఇంకను దమ సందేశముల వా రెఱిఁగింపలేదు. కాని వారి రాయబారము మఱియొకలాగయినదని యొక కింవదంతి యున్నది. ఇది నావలన విన్నట్లు నీ వెచ్చటఁ జెప్పఁబోకు. ఇది పరమ రహస్యము.

కాశి—సరే అట్లే చేసెదను.

నంద—ఇంక మనపనులమీఁదఁ బోదము.

(అని యిద్దఱు నిష్క్రమించుచున్నారు)

ఇది విష్కంభము

[అప్పు డంతఃపురమున నొక గదిలో బలరామ సాత్యకి కాశికులతో
కృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు]

బల—తమ్ముఁడా! అక్రూరుఁ డింత యాలస్యము చేయుచున్నాఁడేమి?

కృష్ణ—కాశికుఁడా! అక్రూరుఁ డేమి చేయుచున్నాఁడు?

కాశి—అయ్యా! సత్వరమే రమ్మని చెప్పి వచ్చితిని. ఈపాటికి బయలుదేరియుండును.

సాత్య—కాశికుఁడా! అతనిముఖవైఖరిని బట్టి సందేశార్థముల నేమైన గ్రహింపఁగలిగితివా?

కౌశి—నేను గ్రహింపఁదలఁచితినిగాని నా సందమును గ్రహింపనిచ్చినది కాదు.

సాత్య—అన్నయ్యా! మా సుభద్ర మెట్టినయింటనుండి వచ్చినది కదా సందేశార్థము లామెవలన వినలేదా?

కృష్ణు—సుభద్రయు నగ్రజుండు నేక కార్యార్థ సంఘటించెనే యగ్రజా రునివలన తద్వృత్తాంతము వినఁజాలుము.

బల—తమ్ములారా! పాండునందనుల పేదపఱచుటన మిత్రులుగాఁ బ్రవర్తించెదరని మీరుఁ దలఁచెదరు?

కృష్ణు—అన్నయ్యా! తలఁచుటకేమున్నది? పాండునందనులు మనకుఁ జిరమిత్రులగుటచే మఱియొకలాగున వర్తింపరు. అన్నదమ్ములాకజేశ గమనిని విడుచుట కొడంబడకున్నను బార్థుఁడైనను మనతోఁడఁ బెనఁగఁ గల సంబంధబాంధవ్యములబాటించి నా సందేశంబును గౌరవించును. పార్థుఁడు నా బహిఃప్రాణము గదా?

సాత్య—అన్నయ్యా! అన్నదమ్ము లొప్పుకున్నదన నేల? ఆ ధర్మనందనుఁడు నీగీచినగీటు దాఁటసాహసించునే?

బల—(పరిహాసముగ) తమ్ముఁడా! గోపాలకృష్ణా! భీమసేనుఁడు గదా యుద్ధమర్మముల నాకడఁ గఱచిన ప్రియశిష్యుఁడగుటచే మనమాట శిరసావహించు; సహదేవుండు మానసంబున నీమహిమ మెఱింగినవాఁడే. అతఁ డన్యథా యెట్లెంచు?

కౌశి—ఇఁక నకులుఁడు మనకు పరమప్రియుఁడే. అందు మనమాట లొప్పుకొననివారెవరు?

బల—తమ్ములారా! మీ మాపై నూహఁజేసి పృథానందనులనుకూలవర్తనులగుదురని యెంచుచున్నారు. కాని నేనట్లు తలంపను. తాను శౌర్యరాశి యని గర్వించు పార్థుఁడును, ధర్మస్వరూపుఁడనని చెప్పుకొను యుధిష్ఠిరుఁడును వీరరసావతారుఁడనని విఱ్ఱవీగు వృకోదరుఁడును నా మాట మన్నింతురని నమ్మను. రాజసూయము నాఁటవోలె వారు బలగర్వితులై యున్నవారు.

సాత్య—అక్రూరవచనంబులు వారిపూన్కి మాన్పజాలకున్నను సుభద్ర పలుకులైన కొంతపని సేయును.

తే. గీ. బలము గలవారు ధీయుతు లౌపాండుతనయు
లనుట సత్యమే యగుఁగాని యనిశము వారి
బలమునకు శాంతభావంబు వన్నెవెట్టు
విద్యకు విభూషణంబగు వినయవృత్తి.

కృష్ణ—అన్నయ్యా! పాండునందనులు బలగర్వితు లనుట యశ్రుత పూర్వము.

కౌశి—వారిశాంతత్వము, వినయము జూడకపోము. ఈకన్నుల కీరెప్పలు దూరముగావు. అదిగో అక్రూరుఁడు వచ్చుచున్నాఁడు.

కృష్ణ—అతనిరాక శుభావహముగుఁగాక!

[అప్పు డక్రూరుఁడు ప్రవేశించుచున్నాఁడు]

అక్రూ—(తనలో)

*తే. గీ. ద్యూతకార్యంబు నెఱపుట దుష్కరంబు
కత్తిపై సాముచేయుటగాఁ దలంతు
బరులు పలికెడు నప్రియభాషణములు
స్వామికి నివేదనము సేయవలయుఁగాన.

ఆ పాండవులీగతి నొనర్తురని స్వప్నమందైనను దలఁపనైతిని. ఆమాట కృష్ణునితో విన్నవించిన నతఁడాగ్రహించి పార్థునితోఁ బోరును. కలహకారిని నిఁక నేనౌదు. ఈసందేశమునిమిత్తము కృష్ణుఁడు నన్నేల బంపవలయును? సరే! విచారించిన ఫలమేమి? సందేశార్థము తెలియింగింపకఁ దప్పదుగదా! (దగ్గఱకుఁ బోయి ప్రకాశముగా) శ్రీకృష్ణ సాత్యకి బలరాములారా! జయమగుగాక! జయమగుగాక!

కృష్ణ—అక్రూరుఁడా! రాకబార మటుంచి, ముందీమాట చెప్పుము.

ఉ. ధర్మపవతారుఁడగు ధర్మజుఁడున్నె ప్రమోదియై; గదా
మర్మవిదుండు భీమునకు మంగళమేగద సేమమౌనె స
త్కార్ముకపాణి పార్థునకు ధన్యసురూపవిలాసు లాకవల్
నిర్మలసౌఖ్యపాత్రములె, నీరజలోచన కృష్ణ కేరునే.

అక్రూ—ఆఁ; సుఖముగానే యున్నారు.

కృష్ణ—

క. ఆవనభూములలో వా
రేవిధి నున్నారు? పార్థుఁ డేమనె? నకటా?
యేవురు మునుపటు లున్నా
రా? వన్నె దొరంగినారా? శ్రమ మొందుటచేతన్.

అక్రూ—కలవాటు చెప్పుటకే వచ్చినాను.

బల—అక్రూరుడా! సకలవార్తలు వెల్లడించుటయైనది గావున ముందీ మాట చెప్పుము.

శా. ఉన్నారా? సదయుండు ప్రైతపసమం దుత్సాహియై పార్థుతో
గన్నారా? మిము గాంచురాజు వినయం బా కారుణ్య మేపారగా
విన్నారా. మేముపుత్తు ప్రేమయు మావిజ్ఞప్తి; వర్జింతుమం
చన్నారా గదయుం? బ్రీతిం జెప్పంగదవయ్యా నీదు సందేశముల్.

కృష్ణ—ఇప్పటికేమున్నది? కయ్యమునఁ దప్పక వారు పరిత్యజింతురు. అక్రూరుడా! అంతేగాదు?

సాత్య—అక్రూరుని నోటనుండియే వినవలెను.

అక్రూ—అంతేకాదు. కొంత వ్యతిరేకమున్నది.

బల—(తనలో) అదియే నేను వ్యతిరేక మనుచున్నాడను. వారిధైర్యము నేనెఱుంగనా? నాదాగనమును నోడంగియుండరు.

కృష్ణ—ఆ వ్యతిరేక మేమెఱుంగుదును. కయ్యము విడిచి వారికిఁ బొనరించిన యపరాధమును క్షమింపుమని యందురు.

అక్రూ—అందుకు వ్యతిరేకమున్నది.

బల—అహా! నవ్యతిరేకము ఇతరము అనుచున్నవే? విసిగింపకేదో చెప్పు.

కృష్ణ—అక్రూరుడా! వెంకీగవచనములచే నేలకాలయాపనము చేసెదవు? గుర్రయుండు గయుండు డెందున్నవాడు? పార్థుడు వాని విడుచునా? లేదా?

బల—ఈశని వైఖరి నవలోకింపఁ పాండునందను లతిక్రాంతమర్యాదులై ప్రవర్తించుచున్నట్లు తోచుచున్నయది.

అక్రూ—దేవా! అవధరింపుము. నేను ద్వైతవనంబున కరిగి పాండురాజకుమారుల సందర్శించి వారిచే సత్కరింపఁబడితిని. వారు మీకుశల మడిగిరి.

బల—కుశలప్రశ్నల కేమిలే, ముందుకథ గానీ.

అక్రూ—పిదపనంతరము వారికి మీసందేశ మెఱిఁగింప నందఱు అన్నివిధముల ననిరి.

కృష్ణ—(కోపముతో) ఏమి! అందఱున్నివిధముల ననిరిగా? తరువాత దరువాత.

అక్రూ—శరణాగతు విడిచి భరతకులమునకుఁ గళంకముఁ దేఁజాలనని పార్థుఁ డనియెను.

కృష్ణ—ఏమి? అర్జునుఁడే యట్లనుటకు సాహసించెనా? ఆ మూఢ చిత్తులచేత గృష్ణుఁ డిప్పుడు నిశ్చయముగా వంచింపఁబడినాఁడు.

ఉ. అవినయప్రవర్తనము లాప్రియపూర్వకభాషణంబులా
కేవల నమ్రభావములు క్రించుదనంబని యెంచలేక హా!
బావయుఁ బ్రాణమిత్రుఁడును పార్థుఁడు నాకనుగొంటిఁగాని
వాఁ డీవిధి భంగపుచ్చునని యేఁగలనైనఁ దలంప నెమ్మదిన్.

బల—(కోపముతో) ఆ మహాద్రోహచేతస్కుండగు పాండవమధ్యముని దుర్గుణంబుల నీవు నేఁడు గ్రహించితివి కాని నేను మొదటనే యెఱుఁగుదును. ఏతత్కారణమున వానికాకాలమునందు మన సుభద్ర నా కౌంతేయునకు వివాహముఁ జేయవలదని బహుహితోపదేశముల నేనొనర్చినను మదాజ్ఞాతిరస్కార మొనరించి సుభద్ర నర్జునుని కొసంగితివి. ఇది నీ స్వయంకృతాపరాధమే.

కృష్ణ—ఓరీ! కృతఘ్నుఁడా! మధ్యమపాండవా! ఆత్మలాభపరాయణుఁడవై చిరకాలంబపరిమితమైత్రి జేసి యీయవసరమున మోసపుచ్చితివి గదా! కపటాంతరంగుఁడ వగు నీమాయాసముద్రమున మగ్నులమై మేము నిర్హేతుకముగా మోసపోతిమి. ఖాండవదహనాటికాలంబులఁ జేసిన మహోపకారములనైనఁ దలంచి యాగయుని విడువవచ్చునే! ఇంతవాఁడవని యెన్నఁ డెఱుఁగను.

తే. గీ. ఆత్మలాభపరాయణు లగుచు నరులు
ప్రాణమిత్రులవలెనె గన్పట్టుచుందు
రవసరము దీఱ నందరు నవఁగుచుంద్రు
నిజహితుండు లేఁ డవనిలో నిశ్చితంబు?

సాత్య—వారివిషయమున మాధవునకు వ్యతిరేకముగా వర్తింపరాదు.

కాశి—అంత కపట ముండుటచేతనే వారికి నరణ్యవాసము గల్గినది.

బల—ఆ పరమకృతఘ్నుండగు శ్వేతవాహనుం డాతని వంచింప ధర్మతనూభవుఁ డెట్లు నచియించెను? అది కూడ వివరము చెప్పుము.

కృష్ణ—ఆ ధర్మనందనుఁడు తద్వ్యతిరేక మెట్లు చెప్పును? అతఁడు నామమాత్రమున ధర్మరాజుగాని నీమమున ధర్మరాజు గాఁడు. అయిన నతఁ డేమనెనో చెప్ప?

అక్రూ—అయ్యా! అతని మాటలు మన మెఱుఁగమా? ఎప్పటియట్లు నీళ్ళు నములుచు పర్యవసానము దేలనిమాటలతో గయునిరక్షించి పార్థుని గావుమని వినయపూర్వకముగా బలికె.

కృష్ణ—ఆ కపటవినయములు నాకు బాగుగాఁ దెలియును. ఆయనతో నేమి? ఓరీ! మధ్యమపాండవా! మత్కృతోపకార జనితవిశ్వాసంబునను నీవు గయుని నొసంగనక్క ఱలేదు. మనయిరువురి చిరతరబాల్య ప్రవర్ధమానస్నేహముచేత నైనను నామాట మన్నింపవచ్చునే? భవత్ప్రాణసదృశమిత్రుఁడ నగు నాకుఁ బరాభవము జరిగిన నీకు మాత్రము కాదా? అట్టి విచారం బీషన్మాత్రంబు నీకేల లేదు? ఓ పాండవులారా! మదీయ ప్రాణ సదృశమిత్రు లనుకొని యుష్మత్కపట భావం బెఱుంగలేక మీకొఱకై యాసుయోధనాది కౌరవులతో నిర్హేతుకవైరంబు దెచ్చుకొంటి. అన్నివిధముల మీకతన నష్టమే కల్గెను ఏమిది?

చ. ఎవరిని బ్రాణమిత్రులని యెంచితివో పిననాఁటఁగోలె నీ
వెవరికిఁ గూర్పుఁగాఁదలఁతు వెల్ల వసుంధర దాయగూల్చి? నీ
వెవరిని ధర్మమూర్తులని యెప్పుడు మెచ్చుచునుందువట్టి పాం
డవు లరులైరి సుమ్మిపుడు నాకును నీకును బంధుకోటికిన్.

బల—తమ్ముఁడా! ఏమిది యననేల? ఏమో నీవెఱుఁగవా?

ఓ కౌంతేయులారా! ధార్తరాష్ట్రులు మహాపకార మొందించిరని యుష్మద్విషయమై దుఃఖమును బొందితిమి. మీకన్నఁ గౌరవులే మంచివారని యెంచవలసివచ్చె.

సాత్య—అన్నలారా! ఆగ్రహింపకుఁడు. అవిశ్వాసఘాతకు లాత్మకృత దోషఫలం బనుభవింపకపోరు.

కృష్ణ—ఆకపటాత్ముల కనంతపరాక్రమవిజృంభితులమని మహాగర్వంబు గలదు. తద్గర్వంబు సర్వంబు ఖర్వంబుగా నొనర్తు; ఆమూర్ఖాత్ముల కాత్మనిర్మూలనకాలంబు సమీపించుటచేతనే యింత దుర్బుద్ధు లుద్భూతమైనవి. లేకున్నఁ జిర మిత్రుండనగు నాతోఁ గలహింతురా? ఇట్టి నిరపకారచేతస్కుండ నగు నాకే పగదలపెట్టినపుడు ధార్తరాష్ట్రులతో వైరసంపాదన చేయరన్న నాశ్చర్య మేమున్నది? ఓరీ! యర్జునా! బావమఱది వనుకొంటిఁ గాని యింతవాఁడవని యెఱుంగను. ధర్మనందనా! యుష్మద్భక్తి యెందఱేఁగినదయా! ఆబలగర్వితుఁడగు అర్జునుఁడొకవేళ నజ్ఞానంబున నట్లొనరించినను సకలధర్మాధర్మకోవిదుండవై, మత్ప్రభావ విదుండవగు నీవైనను మందలింపవలదే?

కాళి—తమ్మునిఁ జీవాట్లుపెట్టుటకు నాధర్మనందనునకు మాత్రమెక్కువ జ్ఞానమున్నదా?

కృష్ణ—కుటిలాత్ముడయిన గయుని విడిపింపుమన్నావా? ధనంజయుండు ప్రతిన [illegible] మస్తకఖండనప్రవీణంబగు చక్రంబున కాహుతి [illegible]! [illegible] వర్తిత [illegible] హైన వాహకంబున నీయంగాక! అగ్రజా! [illegible]

([illegible] నిష్క్రమించుచున్నాడు)

సాత్య—అన్నయ్యా! [illegible] వినదము.

కృష్ణ—ఆ మాటయు ఐద్వ్యతిరేక [illegible]? [illegible]

బల—ఆయిన నది కూడ [illegible]

కాశి—అన్ని మాచ్చాటలను [illegible]

[అర్జునుడు విచారముతో సుభద్ర ప్రవేశించుచున్నది]

సుభ—(తనలో) ఈమాత్సర్యం [illegible] గాంభీర్యమును నధికాగ్రహంబు దాల్చినట్టున్నాడు. నేనెట్లు పోగలను? ఏమని [illegible]? మా యన్నయ్యను బ్రతిమాలుకొని ప్రాణేశ్వరునితో యుద్ధము [illegible] చేసిన. ఆ దాన యంత నిష్కారణముగాం [illegible]. ఈ మన [illegible]? (అని దగ్గఱకు బోవు చున్నది)

సాత్య—అమ్మాయీ! యిటు రమ్ము! ఆపాండవులు వారి గ్గ అన్నగారికి సవిస్తరముగా విన్నవింపుము. వారేమనిరి? గయుని నొప్పగించిరా?

కాశి—మనమాట మన కొప్పగించిరి.

కృష్ణ—అమ్మా! నీ ప్రాణేశ్వరు వచోగుంఫనను [illegible] నీనోటి నుండి యాకర్ణింపఁగుతూహలమగుచున్నది. చెప్పుము.

సుభ—అన్నయ్యా! ఆపాండవులందరు ముఖ్యముగా నీ [illegible] యు గయుని విడువనొల్లనివార ర మీ కేమని [illegible] విన్నవింతును? అందురు..

కృష్ణ—అమ్మాయీ! అతఁడా నామగ్గులమట్టగు? ఎండకన్నెఱుంగని శుద్ధాంతకాంతను నిన్ను దారుణారణ్యభూములకుఁ దన్నునుగుంపఁ బంపెనిరని యైన విచారింపక యింత సేయునే? అతని గర్వాంధకారంబు మాదీయ చక్రానలజ్వాలల ధ్వస్తమగుగాక! గయుని రక్షించుటగాదు, తన ప్రాణములను రక్షించుకొను మనుము. ఐశ్వర్యంబు దొలఁగి యారణ్యవాసముల నొనరించునపుడే యింత దుర్మ దంబు బలసినది. ఇంక భాగ్యదశలో నెట్లుండునో?

బల—ఆ మహామూర్ఖులకేమి చూచుకొన్న ద్రుళ్ళుపాటో! ఘోషలలోచను గెల్చిన గర్వంబున మత్తిలియున్న వారని తోఁచుచున్నయది. ఈ హాలాయుధుండు వారి త్రుళ్ళడంపకపోఁడు.

సత్య— వారు నిశ్చయముగా నిందుఁ జొరఁబాఱనర్హురు.

కాళి—(తనలో) ఇంతె గాదు నేఁడు. నన్నింకఁ జూడఁగూడదని కాఁబోలును.

సుభ—అన్నగారూ! యిది న్యాయము. నీకును బాల్యము వారియెడ నధిక మైత్రి నెఱపుటచే సిద్ధించినది. న్యాయము గాదు. యేమనఁగాక మీరిరువురును బదరికాశ్రమవాసులు గారా? యిట్టి వారినపవాదు పాలించి నీమఱఁదిని రక్షింపుము. పెద్దన్నయ్యా! నీవైనను జెప్పవేమి?

కృష్ణ—ఆ బ్రాహ్మణసేవకుని యాటవిప దమై నాసరసం బలుకకుము. లోకభీకరగు ఘోర సంగ్రామమునందుఁ బగవారిని శిక్షించుట యే గాని రక్షించు టెప్పటికిని? ఆ బాహువీర్యపుంఖము గాపాడు పురుషుని నీ వెట్లనుచుంటివి. అయిన నట్టి తేజశ్శాలిని గావ నాతరమా?

తే.,గీ. రాజసూయంబుఁ జేసిన రాజుగాను
 చెనటి చైద్యులఁ జంపిన జెట్టిగాను
 ఘాలలోచను గెల్చిన బంటఁగాను
 వారిఁ గావంగ నేనెంతవాఁడ? నబల.

సుభ—(గుఱిఁజూచి) అన్నగారూ! ఎఱుంగక శరణు నొసంగె. అద్దానఁ దప్పేమున్నది?

బల—ఆహాహా! అయ్యయ్యో! ఏమి యీపలుకులు, అతఁ డెఱుంగక చేసెనా? సరే! ఎఱింగి సంతాపపడెనా?

కృష్ణ—ఎఱుంగక యీయనకు శరణు నొసంగెనా? తప్పే లేదాయేమి? ఆహాహా! ఏమి నీపతిభక్తి బుద్ధి! ఎంత గురుతరాచారవర్తనుండైనను నీప్రాణేశ్వరుఁడే నిరపరాధిగాను నేరుగాను నీయుద్దేశించి పోఁచుచున్నది గాఁబోలును. అవును తప్పు నీమగనిది గాదు; నాదే.

సీ. నీనాథునకు నేను మేనమఱందినై
 యుదయంబు నొందుట యొక్కతప్పు
అన్నయానతిఁ ద్రోసి యామహాత్మునకు ని
 న్నుద్వాహ మొనరించు టొక్కతప్పు
చిన్ననాటనుగోలెఁ జెలిమిమై వారికి
 నుపకారములు సేయు టొక్కతప్పు

గర్వితమతి వారు గావించు దౌష్ట్యంబు
నొప్పరికించుట యొక్కతప్పు
ఒప్పులే మేము సేయుట యొక్కతప్పు
దప్పు చేయక యుంటయే గొప్పతప్పు
అన్నితప్పులు మాయందె యున్న వబల!
తలఁచిచూడఁ బార్థునియందుఁ దప్పుగలదె.

కళ్యాణీ! ఇంత నిన్ననవలసిన పనిలేదు. స్త్రీబుద్ధి యల్పతయే దీనికిఁ గారణము.

ఉ. వంతయొకింత లేనటుల బాల్యమునుండియుఁ బుట్టినింటివా
రెంతటి భాగ్యమిచ్చినను నేత్రియఁ జూచినగాని కాంతకున్
సుంతయు బ్రేమముండదిక సోదరులాదిగ బంధుకోటిపైఁ
గాంతలు మధ్యవచ్చిన మగండనినం బడి చత్తు రెంతయున్

మఱియు

తే. గీ. సారెచీరలు నగలును జాలఁ గొనుచుఁ
బుట్టినిండ్లు గుల్లలుచేసి పోయి సతులు
తుదకు మగనిపక్షముఁ జేరి యెదురగుదురు
మగనిపైఁ గూర్మి యధికంబు మగువ కెపుడు.

సుభ—అన్నయ్యా! ఇవి ములుకులుగాని పలుకులు గావు. (అని ఏడ్చుచున్నది)

కాశి—మా చెల్లెలి నిమిదేండ్లకొకసారి యొకచీర గట్టుకొని యిల్లంతయు దోఁచుకొని పోట్లాడుచుండును.

బల—(నిందాగర్భముగా) అమ్మాయీ! దుఃఖాతిశయము నొందనేల? శంకరవిజయగర్వోన్మత్తుఁడు, ఖాండవదహనకృతకృత్యుఁడు, ద్రోణాచార్య ప్రియశిష్యుఁడునైన నీ ప్రాణనాయకుం డర్జునుఁడుండ విచారింపనేల? అతనికి మావలన భయములేదు. మమ్మతఁడే నిర్జించును. ఇఁక దుఃఖాతిరేకము నొందకుము.

ఉ. మగఁడు దరిద్రుఁడైన నపమార్గచరుండయి నింద్యుఁడైననున్
మగువ కతండె వేల్పతఁడె మాన్యుఁడగుంజుమియొక్కవేళనే
మగువకునే నెదన్ వలపుమాసిన లోకుల నిందకోడి తా
మగనిని గారవించఁగద మంగళసూత్రముమీఁది భక్తిచేన్.

అమ్మాయీ! చాలు ఇంక మాకుఁ జక్కఁట్లు చెప్పక పొమ్ము.

కృష్ణ—అమ్మాయీ! కలుమాటలేల?

తే. గీ. సుదతి రెంతు పద్ధతులు దెల్పెదను వినుము
మగఁడు బ్రతికెనా నీయన్న బ్రమగ్గెననుము
అన్న జీవించెనా భర్త సున్నయనుము
వెడఁగుమాటలు చాలించి వేగజనుము.

సాత్య—అమ్మా! అన్నగా రాగ్రహాయత్తచిత్తులైనారు. ఇపుడేదియు పలుకక పొమ్ము.

కాళి—అబ్బా! ఈ మహాత్మున కీదినము పూర్తిగా నాగ్రహమువచ్చినది.

సుభ—(తనలో) ఆపాండవమధ్యమునకు నీయాదవకుంజరునకుయుద్ధంబు తప్పదు. నడుమ నీ మరణంబు నాకు వచ్చినది. కృష్ణార్జునులు సామాన్యులు గారు. అవల మగనికైనను నీవల నన్నకైనను హానిరాకమానదు. ఏమిచేయుదును? ఈ యన యొద్దకు మావదెనలు రుక్మిణీ సత్యభామలను మా యమ్మను బంపెదను. అప్పుడైనను మాయన్న శాంతింపవచ్చును.

(నిష్క్రమించుచున్నది)

సాత్య—అన్నయ్యా! ఈ సుభద్రహృదయవ్యథ వర్ణింపనలవిగాకున్నది.

తే. గీ. భ్రాతృపక్షంబుఁ బలికిన భర్త యలుగు
భర్తృపక్షంబు బలికిన భ్రాత కినియు
నడుమ నిష్కారణంబుగ నలుఁగు నీమె
వెనుక గొయ్యి ముందర నుయ్యి యనుట నిజము.

కృష్ణ—అన్నయ్యా! ఇంక సమరసన్నాహ మే కర్తవ్యముగదా! (అని చూచి) రుక్మిణి యేమో యిటువచ్చుచున్నది. ఈవిషయమై గాదుగదా!

[అప్పుడు రుక్మిణి ప్రవేశించు చున్నది]

రుక్మి—(తనలో) పాపమా సుభద్ర గడుఁజిన్నవోయియున్నది. ఎట్లయి నను వీరల శాంతింపఁజేయవలయు. (ప్రకాశముగా) ప్రాణేశ్వరా! జయమగుగాక!

సాత్య—అమ్మా! యిటు రమ్ము.

కృష్ణ—దేవీ! అంతఃపురకాంతల విడనాడి యిచ్చటి కేల వచ్చితివి? ఈయవసరంబున నీయెడ నేఁ గావింపవలసిన కార్యములేవియు మిగిలియుండలేదు గదా?

బల—అర్జునపక్షపాతియే యాతని నేఁడు తోడితెచ్చెనని నేఁదలంచెదను.

కాశి—(తనలో) ఇప్పుడు భార్యాభర్తృ వివాదమును గూర్చి ప్రసంగింతురు. కాన నేను కొంత తప్పుకొనెదను (అని ప్రక్కకు పోవుచున్నాఁడు)

రుక్మి—ప్రాణేశ్వరా! అర్జునుఁడు—

కృష్ణ—అయినా పార్థుని గెలిపింపఁగనే యెంచెదవు.

బల—(తనలో) స్త్రీలు బుద్ధిహీనలు. అసందర్భసంభాషణముఁ జేయుదురు.

రుక్మి—

తే. గీ. తొలుత నేకొట్టవచ్చిన బలుఁదుటెట్టు
సవ్యసాచి రక్షణము కర్తవ్య మిపుడు
ప్రీతితోడఁ బెంచిన విషవృక్షమైన
స్వయముగా నాశనము సేయఁజనదు నరుఁడు.

దేవరకుఁ దెలియని సంగతులు లేవుగదా! మావంటి యబలలచేఁ జెప్పించుకొనవలయునా? గయుఁడు మీ శత్రుఁడని యెఱిఁగి పార్థుఁడు శరణుగాఁ జేరెను. ఎఱుఁగక గయుఁ డగ్గఱఁ జేరెను. అని యెఱుఁగక అర్జునుఁడు శరణమయ్యెను. దానిని మీ రెఱుఁగక యాగ్రహించుచుంటిరి. కావున పార్థునిఁ బ్రోవవలయును.

కృష్ణ—(కోపముతో) విదర్భ రాజపుత్రీ! నీ యధిక ప్రసంగములు చాలింపుము. నీభర్తవగు నాకు మహాపరాధము గావించిన గంధర్వాధముని రక్షింప గంకణము గట్టుకొన్న నీ విక్రమ్యునిపై నను్రగహము నీకుఁ గలిగినది గాని నాకు గల్గదు. అతనితో యుద్ధసన్నద్ధులను గావలదేమి? ఇది నీ నేరము గాదు. నాడు సకలరాజసమక్షంబున నే దలఁగొరుగసిగ్గుచేఁ బావక యింకను జీవించియున్న యా రుక్మి చెల్లెలవు గావా నీవు? మీది మానహీనమైన జాతిగదా! అభిమానము మీ వంశమున నావశ్యకమైన దొరకదు.

బల—ఓ వైదర్భీ! పురుషులు యుద్ధము చేయుదురు. సంధి యొనర్తురు. ఆగాదవ అంతఃపుర కాంతవగు నీకేల?

కాశి—నాకు భార్యయే యున్నపక్షమున నామె గీచిన గీటు దాటక యడుగులను మడుగులొత్తుదును!

రుక్మి—దేవా! నన్నుం దిట్టినను బార్థునిఁ గావుము, అది చాలును.

కృష్ణ—నీయవినయంబునకు నిన్నుఁ దిట్టకమానను; పార్థునితో యుద్ధము చేసెదను. ఇంక నీవచనములు చాలును. ఇప్పుడు నీ యాలోచన సెవ్వ రడిగిరని చెప్పితివి. అదియునుఁగాక—

శా. నీలేనవ్వులు నీయొయ్యారములు నీనేర్పుల్ విలాసంబులున్
గేళీమందిరమందె గానిపగవానిం జెంపుచోఁ గావు నూ
బాలుం జాలను గట్టిపెట్టుమిఁక నీచాతుర్యముల్ కృష్ణునిన్
స్త్రీలోలుండని యెంచబోకు మిఁక నీచిత్తంబులో సుందరీ!

సాత్య—అమ్మా! అన్నగా రాగ్రహపరవశులై యున్నవారు. ఈసమయంబున శాంతిజేయ మనతరముకాదు.

రుక్మి—(తనలో) ఈయన కతికోపము గల్గినది; పట్టమహాదేవి ననియు నేఁజెప్పిన వినకుండురా యనియు గర్వించి వచ్చినందుకు నాకవమానము గల్గునట్లు తిరస్కరించుటయేగాక మావంశమును గూడ నిందించిరి. మగవారిని నమ్మరాదు. తమయక్కఱతీరువఱకు బ్రతిమాలి పిదప దాసికంటె హీనముగా జూతురు.

కౌశి—మహాత్మా! దేవిగారి విన్నపం బిట్లు తిరస్కరించుటకు దేవరకు భావ్యంబుగాదు. మీరింత కోపింపఁదగదు.

కృష్ణ—కౌశికుఁడా! నీ బ్రహ్మచర్యప్రమర్కటచేష్టలు మానుము.

కౌశి—అయ్యా! ఈ మర్కటశబ్దము సార్థకమే. ఏలయన నేను మీ మిత్రుండను. పూర్వము రామావతారమునందు మీకు మర్కటములు మిత్రములే గదా! ఈ యవతారమునందు నేను మీసఖుండను గనుక నేను నొక కోఁతినే. నా కందుకుఁ జింతలేదు.

సాత్య—అన్నయ్యా! మావదినె సత్యభామాదేవి యిటు వచ్చుచున్నది.

బల—గోపాలకృష్ణా! దక్షిణనాయకుఁడ వగుటచేఁ గాంతాజనంబునకు నీకడఁ జనవులు మెండుగ నున్నవని తోఁచుచున్నయవి. ఈ రుక్మిణీ సత్యభామలు నీకు గలిగిన వేర్పవచ్చుటయే దీనికిఁ దార్కాణము.

[అప్పుడు సత్యభామ ప్రవేశించుచున్నది]

సత్య—(తనలో) పట్టమహాదేవి యయ్యు రుక్మిణి తిరస్కరింపఁ బడినది గదా! నేఁ జెప్పినచో వారు తప్పక విందురు. (ప్రకాశముగా) ప్రాణేశ్వరా! ఈ దినమున నేదియో నూతనముగా నున్నట్లున్నది.

కృష్ణ—పురుషులకు రాజనీతి నుపదేశింపఁ గాంతలు వచ్చుటయే నూతనము.

సత్య—దేవర కాగ్రహము నిక్కముగా వచ్చినట్లున్నది.

కృష్ణ—ఆ! ఆగ్రహ మింతటితో వదలునది కాదు.

సత్య—నామనవి యించుక వినుడురా!

కృష్ణ—దుర్వినయము నింతకు నుపసంహరించిన బాగుండును.

సత్య—ప్రాణనాయకా! మన పార్థునితో యుద్ధము మానవలయునని వేడుకొనుచున్న దానను.

కృష్ణ—పార్థునితో యుద్ధము మానవలయునుగా? పార్థునితో మాని యెవ్వరునితో జేయుమనియెదవు. లేక, యంతఃపురంబున నీవలె గాజులు తొడిగించుకొని కూర్చుందునా? భయలజ్జావినయవిహీనవై బలుక నేల? నీకు లజ్జ యెక్కడిది? పూర్వకాలంబున స్యమంతకమణి కాపవాదము మాపై మోపిన సత్రాజిత్తు పుత్రికవు గాదా?

ఉ. ఆవిధిఁ బారిజాతకుసుమార్థము సర్వసుపర్వకోటి సం
భావన పావనంబయి సమంచిత కాంచన సత్కిరీట శో
భావిమలంబునై యలరు భర్తృ శిరస్స్ఫుట మద్భుతంబుగాఁ
గావరమొంది నీయెడమకాలను దన్నవె కాంత దుర్మతిన్.

అట్టి నీకు వినయాదిగుణము లెట్లు గలుగును?

సత్య—దేవా! నిరర్థకంబుగా నవనింపనేల? అతఁడు నిర్దోషియగుటచే నేనట్లు చెప్పితిని. పురుషులవ్యవహారములలో సంబంధము కలుగఁజేసికొనుట నాదియే తప్పు.

బల—అతఁడు నిర్దోషుఁడను వాక్యపిశాచమింకను నిన్ను వదలలేదుగా?

సత్య—(తనలో) పురుషులనెన్నఁడు నమ్మరాదు. వారు మనసిచ్చిన ట్లగబడుచుఁ దుదకీచందంబున మోసపుత్తురు. ఇంక నేనిచ్చట నుండనేల?

(నిష్క్రమించుచున్నది)

బల—కాంతలకుఁ బురుషు లెంత చనవొసంగదగు నంతియ యొసంగవలయు. చనవు లెక్కువ యగునప్పుడు వారు కార్యంబుల లాఘవగౌరవంబుల నరయలేక యన్నిటం బ్రవేశింతురు.

కాశి—నేను వివాహము చేసికొని భార్యకు లోకువగా నుండక ప్రతిదినము శిక్షింతును.

సాత్య—అన్నయ్యా! అభిమన్యుకుమార సమన్వితంబుగా నమ్మగారిట వచ్చుచున్నారు. వారు నిందుకే వచ్చియుందురు.

[అభిమన్యసమేతంబుగా దేవకి ప్రవేశించుచున్నది]

అందఱు—అమ్మా! నమస్కారము (అని మ్రొక్కుచున్నారు)

అభి—మామలారా! అభివందనములు.

దేవ—మీకు లేకలేక యొకచెల్లెలు గల్గినది. మీరు దాని నింతకాలము నుండియుఁ గడుగారాబమునం బెంచుచు దద్భర్తయగు పాండవమధ్యముని వేవిధముల గన్పెట్టుచున్నవారు. అదిగాక పాండుపుత్రులు మేనత్త కొడుకులుగదా.

కృష్ణ—అంత గౌరవపురస్కారముగా జూచుటచేత నే యింతవచ్చినది. మఱియుఁ జుట్టరికముమాట దలపెట్టకు. ఏమనిన ?

తే. గీ. మేకవన్నియ బెబ్బులు లెమ్మెఱుఁగు గలుగు
తేనె పూసిన కత్తులు తెలియరాని
తత్పయోముఖ విషకుంభ తతులుగాక
వారు మేనత్తకొడుకులు గారు మాకు.

దేవ—కుమారా! అట్లు వచియింపకుము. లోకంబుల నాడు పడుచుం గంటెను, మఱుగులకంటెను నాత్తబాంధవ్యము లెక్కుడు లేవుగదా! అట్టి మఱందిపై నీకనిమిత్తాగ్రహం బేల ?

బల—అమ్మా! నీకనిమిత్తమనియే దోచుచున్నదా ?

దేవ—ఒకవేళ నపరాధియైనను మఱది యగుటచే వానిని క్షమియించి గాక వలయును. వాని నాదినుండియు నీవపరిమితానుగ్రహమునఁ బ్రోవలేదే. వృక్షశాఖలకుఁ బురుగులు పట్టుటచేతఁ జెట్టు నిర్మూలించునట్లు గయుని గారణంబున నర్జునుని శిక్షింతురా ? మీయిరువుర మైత్రి యెవఁడలంచి యుండవచ్చునే! అబ్బాయి! బలదేవ! కృష్ణున కంత దురాగ్రహము గలిగినప్పుడు నీవైన మందలింపవలదా ? కాశికుఁడా! నీవును నూఱకుంటివా ?

కాశి—అందఱుఁ గూడ నన్నే చీవాట్లు పెట్టిరి, ఊరకుండక నేనెవ్వరి నేమనను ?

కృష్ణ—అమ్మా!—నేనొక మాట చెప్పెద వినుము.

ఉ. నా కపరాధము న్సలిపినాఁడు గయుండని లోనెఱింగియే
యాకరణిన్ వడిన్ శరణమిచ్చిన యల్లుఁడె యిష్టుఁడయ్యెఁ...

కాకపటాత్ముపై నలిగి యాత్మపరాభవ మాచ్చు పుత్రుఁడే
నీకిట దుష్టుఁడయ్యె నిఁక నిన్ననవేఁటికి? దూరెద న్విధిన్.

జల—అమ్మా! ఈవిషయంబున నీవు న్యాయముగా నాలోచింపలేదు. సుభద్ర దుఃఖాతిరేకమ్మును జూడలేక మమ్ము శాంతింపఁ జేయు నిట్లనియెదవు.

దేవ—కుమారా! అతఁడు దుష్టుఁడు గాఁడు. నీవు దుష్టుఁడవు గావు. నీకోపాతిశయముచే నీకట్లు తోఁచుచున్నయది.

కృష్ణ—అమ్మా అట్లు గాదు.

చ. తనయులకంటెఁ బుత్రికలెఁ దల్లికిఁ దద్దయుఁ గూర్తు రంచుచే
ననయము నాఁడువారలకు నల్లునిపై ననురాగ ముగ్గలం
బని బుధులందు రాపలుకు లన్నియు నిక్కములయ్యె నాకతం
బునఁ గొడుకెట్లు వోయినను బుత్రికయల్లు డునున్న జాలొకో.

దేవ—కుమారా! అతికష్ట ప్రసంగములచే నన్నేల బాధించెదవు? నీయిష్టము వచ్చినట్లాచరింపుము. దాన నేమి కల్గునో.

కృష్ణ—అమ్మా! కల్గుట కేమున్నది?

ఆ. వె. శత్రుఁడైన గయుని సంహరింపఁగఁ గల్గు
బల—దురమునందు పార్థుఁ ద్రుంపఁగల్గు
సా—యదుకుమారులైన ననిలోనఁ దెగగల్గు
కౌశి—శంకయేల మనకు జయము గల్గు.

దేవ—అట్లు కృతనిశ్చయులగు మీతో నేఁ జెప్పవలసిన దేమున్నది? ఎన్నిసారులు చెప్పినను శాంత మిఁకుమనియే.

బల—

ఆ. వె. జన్మమెత్తినయది క్షత్రియవంశంబు
హస్తమందు నున్నయది కృపాణి
యలుకఁ దాల్చినయది యనివార్యశపథంబు
ఇంక శాంత ముండుటెట్లు తల్లి.

అభి—మాబాబయ్యగారికైకి మీరు యుద్ధమునకుఁ బోదురా ?

కృష్ణ—ఓరీ వత్సా ! ఎంతవాఁడవైతివిరా ?

ఉ. బుడుతఁడవీవు చూపులకు బుద్ధికిఁ దక్కువగావు క్రీడికిన్
గొడుకవె సుమ్ము! నీదు జనకుండె ఘనుండనిపింతువెప్పుడో
యడుగక బాల్యకాలమునుండియు నన్ బెంచినయట్టిమాకు మా
యెడఁగల నీకృతజ్ఞతను నీగతిఁజూపితి బాలు డింభకా !

దేవ—ఓరీ ! పూర్ణుడా ! తల్లినైన నాయెడల గల భక్తి యిట్లున్నది. ఇంక నీముద్దు చెల్లుననియా నీవెట్టి. మనము పోదమురా ! అఖిలబాధలకు నోర్చి పెంచి పెద్దవాఁడుగఁ జేయునంతవఱకే తల్లిదండ్రులకు కాని తరువాత మాప్రసక్తి యేల ? పోదమురా.

కాశి—అడ్డాలనాఁటే బిడ్డలు గాని గడ్డాలనాఁడు బిడ్డలుగారు.

అందఱు— అమ్మా ! నమస్కరించుచున్నాము.

(దేవకీదేవి యభిమన్యుఁడు నిష్క్రమించుచున్నారు)

కృష్ణ—అన్నయ్యా ! ఇంక గయు సంరక్షణప్రతిజ్ఞాధురంధరులగు నా పాండునందనులపై దండెత్తిపోయి గయుని శిక్షింపవలయుఁగదా. ఆ గంధర్వుని విడువకున్న ఫల్గునితో యుద్ధసన్నద్ధులమగుట మీకెల్లర కిష్టమేనా ?

అందఱు—ఇష్టమే. అందు దప్పేమున్నది ?

కాశి—నాకిష్టము లేకపోయినమాత్రమున యుద్ధము తప్పునా ?

కృష్ణ—అట్లయిన యదువృష్టి భోజకుకురాంధకవంశోత్తంసులగు శూరాగ్రేసరుల దండనాథులుగా నియమించి తూణీరబాణాసనకరవాలభిండివాలచక్రాది సాధనముల నాయత్తముగావించి ద్వారకానగరవినిర్గమనం బొనర్తము. అగ్రజా ! ఈ మహాసైన్యమునఁ బ్రద్యుమ్నసాత్యకిప్రముఖకుమారులతిరథులై యుండవలయును. పుష్కరకుంతిభోజప్రభృతులు మహారథులైయుండ నానతిమ్ము. సాంబచారుదేష్ణాదు లతిరథశ్రేష్ఠులుగా నుండ జెప్పఁబడును. ఉద్ధవాక్రూరాది యాదవుల సమరథులుగా నుండునట్లు జక్కఁబఱుపుము. కొదువ బాలు రర్ధరథులుగా మెలఁగవలయును. ఈ మహాసైన్యవార్ధికి నీవు ప్రధానసేనాధిపతివై యుండి యుద్ధమును నిర్వహింపవలయును. మఱియు నీమహావ్యూహసంఘటితసైన్యంబుల ద్వైతవనాంతరస్థిత పాండవాశ్రమంబునకు గొనిరండు.

బల—గోపాలకృష్ణా! అట్లవశ్యము చేయుదును.

సాత్య—అట్లయిన వేగ మరుగుదము రండు.

కృష్ణ—(తనలో) అహాహా! కాలమహిమ!

*మ. కలనైనం దలపోయలేదుగద యాకౌంతేయవర్గంబుతోఁ
గలహంబే నొనరింపఁగాఁ దగిన దుష్కాలంబు ప్రాపించునం
చలతింబోవునె యీకృధాగ్ని యనివార్యంబైన కాలంబె మి
క్కిలి యాశ్చర్యములైనమార్పులను గల్గించుంగదాధారుణిన్

(అని అందఱు నిష్క్రమించుచున్నారు)

శ్రీ

ప్రచండ యాదవ నాటక

మను

గయోపాఖ్యానము

పంచమాంకము

రంగము—ప్రదేశము : ద్వైతవనము

[అప్పుడు యుధిష్ఠిరుఁడు, భీముఁడు, అర్జునుఁడు ప్రవేశించుచున్నారు

యుధి—భీమార్జునులారా!

తే. గీ. కమలనాభునితోడుతఁ గలహమొల్ల
భీతహృదయుఁడౌ గంధర్వు విడువనొల్ల
జుట్టఱికము ధర్మము నాకుఁ జూడ సమమె
యేది విడిచి యేది యొనర్తు నిప్పుడేను?

ఎట్లయినను ధర్మము నిమిత్తము యుద్ధమే కర్తవ్యము. మీరు సన్నద్ధులై యుండుఁడు. మఱియు నీయరణ్యమునఁ గల కిరాతులెల్ల మనకు సాయముచేయు నట్లు జక్కఁబఱుపుఁడు.

భీమ—అన్నయ్యా! సమవర్తిపరివర్తిత దండంబుభాతిని గదాదండంబు మదీయహస్తంబుననే యున్నది.

అర్జు—అన్నయ్యా! గాండీవమును ఫాలనేత్ర వేదుర ప్రసాదలబ్ధ మగు పాశుపతాస్త్రమును, గరమలంకరించుచున్నయవి.

యుధి—గయునిరక్షణ మవశ్యమగుగాక! ఉభయులకు నిరపాయకర మగు సాహసంబు సమాప్తి యగుగాక!

[అప్పుడు తొందరతో నొక భటుఁడు ప్రవేశించుచున్నాఁడు]

భటు—దేవా! ఇఁక నెక్కడి జయము! ఇంక నెక్కడి జయము!

అర్జు—ఓరీ! ఏమిరా! చెప్పు చెప్పు!

భటు—మహారాజా! దుర్యోధనుఁడు భీష్మద్రోణాది యోధులతో సైన్యంబులఁ గైకొని కృష్ణునకు సహాయుఁడై కౌరవులు మనవైపు వచ్చుచున్నాఁడు.

భీము—హా! దురాత్మా! పాండవ విద్వేషీ! భరతవంశ జలధి బడబానల మాయోపాయ సాధనా! యావత్ పాండవ నిర్మూలనోత్సుక వైరసముద్రంబు సంక్షోభించి శ్రీకృష్ణసహాయుండవై మమ్ము వధియింపవచ్చితివిగా! అన్నయ్యా! ఆ మహాదురాచరణుఁ డనేకపర్యాయములు ధైర్యమున మనపై వచ్చుచున్నాఁడు. వాఁడు ఘోష యాత్రకు వచ్చి గంధర్వపరిభూతుఁ డగునప్పుడు వానిని మనము రక్షించితిమి. అప్పుడు మన ముపేక్ష యొనర్చినచో, గంధర్వు లామదాంధుని బంధింతురుగదా! అయిననేమి? ఈముహూర్తమున నాసూత్రుని సమవర్తిపురమున కంపెద.

మ హా స్ర గ్ధ ర

తొలుదొల్లన్ రాజరాజు న్ననిమి దరమున న్దుష్టనయ్యంగరాజు
న్గలహీను న్దుస్ససేను న్గురుసుత శతమున్ క్షోణిపాల్సేసి యంతన్
లలనారత్నంబు కృష్ణన్ బట్టిన యవమానమ్ము నేఁజీగి ధాత్రీ
తలము న్నొక్కిచ్చువాఁడ న్ధరణిప! యదిమీఁ దన్ననున్ బంపు వేగన్.

అర్జు—అన్నయ్యా! శాంతింపుఁడు! శాంతింపుఁడు!

యుధి—తమ్ముఁడా! ఊరకుండుము! దుర్యోధను నభిప్రాయ మింకను గనము. ఏకార్యమునకు వేగిరము పనికిరాదు. అతఁడొకమంచితలంపున వచ్చెనేమో?

భీము—మంచితలంపు నాతని దహనముచేసినను గానఁబడదు.

యుధి—మఱియు క్షత్రియధర్మంబు ముందు యుద్ధమునకు సన్నాహింపదు.

భీము—(కోపముతో) ఆబాల్య విరోధిత పాండవుఁ డగు మూర్ఖుఁడును, విషభోజనంబు పెట్టిన ఖలుఁడును, విషోరగంబులఁ గరపించిన పాపాత్ముండును, జలంబున బాఱఁద్రోయించిన దుర్మార్గుండును, ద్రుపద రాజపుత్రీవసన కేశాకర్షణుఁడగు నికృష్టుఁడును, మనలఁ గపట దురోదర పరాజితులఁ గావించిన నీచుండును నగు దుర్యోధనుఁడు మీకాప్తుఁడు. భవదాజ్ఞాపాశబద్ధుఁడనై యసమర్థుఁడనైతిని గాని లేకున్నచో—

అర్జు—అన్నయ్యా! ఇది వేళగాదు. ఆకర్ణుఁ జూచి నే నెట్లూరకుండ గలనోగద! రంగత్తుంగతరంగసంగతంబగు తరంగిణిం జొచ్చి పంకజంబుల నిర్మూలనంబుజేయుమాతంగంబట్లు, కురుసైన్యంబులఁ జెండాడెదఁ గాని సమయముగాదు.

యుధి.—తమ్ములారా! కర్ణదుర్యోధనులపై నాగ్రహింపకుఁడు.

భీము.—సరే! మీయిష్టము (అని ముఖము పెడమఁ ద్రిప్పుచున్నాఁడు)

[అప్పుడు కర్ణదుర్యోధనులు ప్రవేశించుచున్నారు]

దుర్యో—అంతటిదృఢతరస్నేహ పాశబద్ధులగు కృష్ణార్జునులకు విరోధము గల్గుట యత్యంతాశ్చర్యమే. అంగరాజా!

తే. గీ. పార్థుఁ డల కృష్ణునకు బహిఃప్రాణమండ్రు
కృష్ణుఁ డల పార్థు నర్ధశరీరమండ్రు
వారి కిప్పుడు వైరంబు వచ్చె ననఁగ
నమ్మఁజాలక యున్నది నా మనస్సు.

కర్ణ—రాజా! కృష్ణుఁడు పాండవులతో విరోధించెను కారణం బిది. చతుర్దశాబ్దమున పాండవధార్తరాష్ట్రులకు నత్యంతదారుణసంగ్రామంబగు. కృష్ణుఁడు పాండవమిత్రుఁ డగుటచే నప్పుడు తత్పక్షంబునఁ జేరవలయును. చేరినచో మన కోడును. అందుచే నిప్పటినుండియు వారితో విరోధసంపాదనము చేసి యాసమయంబున మనతో గూడి యాత్మప్రాణసంరక్షణంబు చేసికొనఁదలంచెను.

దుర్యో—శహబాస్; అంగరాజా! లెస్సగా నాలోచించితివి? కాని నాయభిప్రాయ మెఱుఁగుదువా? ఆబాల్య ధార్తరాష్ట్ర కల్పితాపత్పారావార మగ్నులుగాక పాండవేయులు వర్ధిల్లుటకు శ్రీకృష్ణుఁడు కారణము. అట్టి శ్రీకృష్ణుని పాండవులసహాయులమయి మన మంత మొందినచోఁ గౌంతేయులొక్క ముహూర్తంబున మడియింపవచ్చును. ఆతలంపున వచ్చితిని గాని పాండవులపై దయచే నేను రాలేదు. అదిగో ధర్మనందనుఁ డచ్చట నున్నవాఁడు. వానిదగ్గఱ కరిగెదము.

యుధి—తమ్ములారా! కర్ణదుర్యోధను లిట వచ్చుచున్నారు. ఏమనఁబోకుడు.

దుర్యో—అన్నయ్యా! ధర్మనందనా! వందనము. వందనము.

కర్ణ—రాజా! జయమగుగాక! జయమగుగాక!

అర్జు—(తనలో) ఈ గాండీవ నిర్ముక్త శరములచే నాచేతులు ఖండించిన బాగుండును?

యుధి—దుర్యోధనా! బంధుమిత్రయుతముగ నీకు కుశలమే గద?

భీము—(తనలో) యోగక్షేమవిచారకులైన మీరింకుండఁగఁ గొఱతయేమి?

యుధి—అంగరాజా! నీకభ్యుదయమే?

అర్జు—(తనలో) అసురాత్ములకభ్యుదయమే నిరంతరముగలుగుచుండును,

దుర్యో—ఆ! బాంధవవ్రాతమునకు నాకుఁ గుశలము. మీకు మంగళమా?

కర్ణు—రాజా! నాకు క్షేమమే! మీకు మంగళమా?

యుధి—(దుర్యోధనునితో) ఏమి చెప్పుదును? మా యోగక్షేమము లిట్లున్నవి.

సీ. సంతానములు మాకు సంతానములు గాఁగఁ
జింతలవి నిరంత చింతలుగను
సహకారములు మాకు సహకారములుగ మా
రేఁడులన్నియును మారేఁడులుగను
మాకందభూజాళి మాకంద మగుచుండ
ద్విజతతుల్పిచ్చలు ద్విజతతులుగ
భూధరావళి యాప్తభూధరావళిగాగ
వనములే యుద్యానవనములుగను
నాఁడు కల్లజూదమునందు నోడుటాది
నీవలకు నొక్కరీతిని గేవలమ్మృగ
ములముగాక కేవల మనుష్యులముగాక
బ్రతుకుచున్నాము తమ్ముఁడా వనములందు

భీమ—దుర్యోధనా! యుష్మత్కల్పితానేక మాయాసముద్ర మగ్నుల మగు మాపై దండెత్తవచ్చితివా? నిర్హేతుకజాయమానప్రేమాతిశయమున మత్సహాయమునకు వచ్చితివా? అట్టి దుర్బుద్ధి నీకుదయింపదు, గాని—

దుర్యో—అన్నయ్యా! గత విషయ ప్రసంగమేల! మన మిరువురము భ్రాతృతనూభవుల మగుటచే, మనలో మన మెట్లు గలహించినను నన్యుఁడగు శ్రీకృష్ణుఁడు మీపై వచ్చుటనుఁ జూచి యుపేక్షింపఁ బాడిగాదని మీసహాయార్థమై కురుసైన్యంబులతోడను భీష్మాదులతోడను వచ్చితిని.

భీమ—శ్రీకృష్ణుం డన్యుండును నీవు బాంధవుండవునా?

యుధి—తమ్ముఁడా! దుర్యోధనా! చక్కని పని చేసితివి. నీకు బంధుప్రేమ గలదు.

అర్జు—(తనలో) మీకొఱకై యిట్లనుకొనుచున్నారు.

కర్ణు—ఈ సుయోధనున కత్యంత బంధుప్రేమ గలదు. నాఁడు ఘోషయాత్రాసమయమున వీరికి మీరొనర్చిన యుపకారము స్మరణకుఁ దెచ్చికొని మీకు సహాయము చేయుఁదలంచి వచ్చె.

అర్జు—కర్ణ! అంగరాజా! ద్రౌపది వస్త్రవిల్లాకర్షణము చేయునపుడును, ద్రౌపదీ పరిహాసకాలమునను, ఘోషయాత్రాసమయమునను మీ బంధుప్రేమ ఏమైనది? నేఁడును దురుద్దేశముగాని మఱియొకటిగాదు.

దుర్యో—(తనలో) ఈతఁడు నా యభిప్రాయము నెఱింగినాఁడేమి?

(తెర లోఁ గలకలము)

యుధి—అదిగో మహాత్ముఁడగు శ్రీకృష్ణుఁడు సైన్యముతో వచ్చెను.

భీము—సరే! రానిమ్ము మనము యుద్ధసన్నద్ధులమై యున్నాముగద!

దుర్యో—గదాదండ మిదిగో! కృష్ణు నిటు రానిమ్ము.

కర్ణు—సేనా బలరామ సుభద్రాపతులకు తెలుపను, రానిండు.

అర్జు—(ధర్మరాజుతో) అన్నయ్యా!

ఆ. వె. మూఁడు కన్నులవాని ముద్గరంబున గెల్చి
వేయి కనులవాని వెఱపుమాన్చి
ఖ్యాతిగాంచినయట్టి నీ తమ్ముఁ డున్నాఁడు
తమ్మికన్నులవానిఁ దాఁక నిపుడు.

[అప్పుడు శ్రీకృష్ణబలరాములు ప్రవేశించుచున్నారు]

యుధి—తమ్ములారా! వాసుదేవ సంకర్షణులు రండు. (అని తమ్ములతో లేచి యెదురు నడచి) యదుకుంజరులకు స్వాగతము!

కృష్ణ—కురువృషభునకు సంతోషము.

బల—రాజా! యుధిష్ఠిరా! నీ కభ్యుదయమగుగాక!

కృష్ణ—ధర్మరాజా! నీ సహాయార్థులై భీష్మద్రోణ సమేతముగ కురుసేనలు నయితము వచ్చియున్నవి. ఇంక గయుని విడువరుగదా?

యుధి—ఎట్లు విడుతును. ధర్మవిరుద్ధమని నీవెఱుఁగవా?

భీము—సమస్త వేదాంతవేద్యుఁడవగు నీవది సమగ్రముగ విచారింపుము.

అర్జు—బావా! గురుజనసన్నుతికార్యము గాదు.

నకు—కానియెడల యుద్ధసన్నద్ధుఁడవు గమ్ము.

దుర్యో—గురువులగు మీతో యుద్ధ మొనరింపవలసివచ్చె క్షమింపుడు.

కర్ణు—ఖడ్గము ధరింపనంతవఱకు గురుబంధు విచారము. ఆవెనుక లేదు,

భీము — దేవా! అజాతశత్రూ! ఇంక నాకు సమర సన్నాహమున కనుజ్ఞ నిమ్ము.

యుధి — ఉభయులకు నిర్వ్యాఘాతముగా రణము గాక!

(అప్పుడు కృష్ణార్జునులు తక్కఁ దక్కినవారందరు నిష్క్రమించుచున్నారు)

కృష్ణు — అర్జునా!

తే. గీ. తలఁపవైతి నీకును నాకుఁ గలుగు చెలిమిఁ
దలఁపవైతి చుట్టఱికపు ధర్మమైన
ఫాలనేత్రునిఁ గెలిచిన బంటవగుటఁ
దలఁనాఁడవు గాఁబోలు దర్పమొకటె.

అర్జు — అయ్యా!

తే. గీ. దర్పముగలాఁడనంచు నేఁ దలఁపలేను
పూర్వమైత్రినిఁ దలఁపక పోవలేను
మానధనుఁడ నగుట, నీకు మఱఁది నగుట
దలఁచినాఁడను క్షత్రియ ధర్మమొకటె.

కృష్ణు — అర్జునా! నా మేనత్తకుమారుఁడవై నాయనుంగు సహోదరియగు సుభద్ర పెనిమిటివాట మఱందివై యాప్తమిత్రుండవైన నీ కింత దురాచరణంబు కర్తవ్యమే? అఖిల రాజవంశములలో నాకు బరాభవము దెచ్చుట నీకు భావ్యమే?

అర్జు — స్వామీ! యుష్మద్ద్రోహము గోచరముగాని యంశము చతుర్దశభువనములయందును లేదు. నేను నీతో గలహోత్సాహినై యుంటినో, లేక యీ యనివార్యవైరమునకు దుర్భర విచారాక్రాంతచేతస్కుండనైతినో నీవ యెఱుంగుదవు; నేననేకవిధంబుల నీతో స్పష్టీకరింపనేల?

కృష్ణు — అవును. అనిమిత్త విరోధములకు నీమస్యాత్రవిచారము నీకుఁ గల్గిన నింత సాహసమునకేల సమకట్టెదవు? ఆబాల్య ప్రవర్ధమాన స్నేహులమగు మన కిర్వురకు పగ గల్గుటకు భువనములెల్ల నత్యంతాశ్చర్యము నొందుచున్నవే? నీహృదయస్థితాభిప్రాయమును నీ లోకవిరుద్ధకార్యములే చెప్పుచున్నవి. ఈకృష్ణ సాత్యకి బలరామ ప్రముఖులు నివాత కవచ కాలకేయాది దానవ వీరవిజయుండగు నీ ప్రథితప్రతాపానలమునందర తృణప్రాయులైయున్నారు. మేమెంత తేజోవిహీనులమైనను నీబావమఱందులము గాకపోముసుమా?

అర్జు—దేవా! అనిమిత్తజనిత యాదవపాండవ వైరానలదంద్యమానమగు నాహృదయారవిందము నీనిష్టురాలాపములచే నేల మఱింత బాధించెదవు?

కృష్ణు—అర్జునా! నేబాధించెడునదేమి? అదియెల్ల స్వయంకృతాపరాధమే కాని మఱియొండు గాదు. నాచేతనైనంతవఱకు సుభద్రాద్రౌపదులచే రాయబారమంపి యెట్లయిన సంధియొనర్చుమని యడిగినను నీవియ్యకొనక తుదకింత దెచ్చితివి. ఇప్పుడు నేను స్వయముగా బ్రతిమాలుచున్నాను. నెయ్యము మాని కయ్యమున కియ్యకొనఁజూచుచుంటివి.

అర్జు—నేననేకవిధముల నీమృదుపదారవిందవందన మొనర్చి ప్రార్థించితినని సుభద్రాద్రౌపదులతోఁ జెప్పి పంపించితిని. అయినను నీవు క్షమింపవైతివి.

కృష్ణు—అయ్యో! క్షమించెడువాఁడను నేనా?

సీ. ధార్తరాష్ట్రులు వృకోదరు నీసుమెయిఁ బంపి
విషభోజనంబులు పెట్టునాఁడు
నెనరొకింతయు లేక నిదురించుతఱి వాని
నంబులఁ బఱఁద్రోసి యలరునాఁడు
వారణావతమందుఁ జేరిచి మిమ్మెల్లఁ
గౌరవుల్ లక్కయిల్ఁ గాల్చునాఁడు
కొలువులో యువరాజు గురుజనంబుల మ్రోల
నువిదగట్టిన కోఁక లొలుచునాఁడు
రాజసూయార్థమై బృహద్రథ తనూజు
భీమసేనునిచేతఁ జంపించునాఁడు
మీకుఁ జుట్టంబనైతినిగాక; నేఁడు
బాంధవుఁడ నౌదునే నేను ఫల్గునుండ.

కృష్ణునితోఁ బనిదీఱినది గావున నతనిని మీరు నిరాకరించుచున్నారు. ఏఱుదాఁటి తెప్ప గాల్చినట్లయ్యె. ఇట్లు కృతఘ్నుఁడ వగుదువని యెన్నఁడెఱుఁగ.

అర్జు—నీవనేకోపకారముల నొనర్చి విపన్నులగు పాండవులను గాపాడినమాట నిజము. వానిఁ దలఁచి యిప్పుడు మమ్ముదెప్పిన కార్యమేమి? మేము కృతఘ్నులమో కామో జగ మెఱుంగు. అయినను ప్రస్తుతాంశ విచార మొనర్పవలయును గాని గతజల సేతుబంధన మేల?

కృష్ణ—అంతుచేత క్రోధవ[illegible] [illegible] [illegible] [illegible] [illegible]

చ. చెలిమి యొనర్చినార [illegible] [illegible] [illegible] పాయవా
జలజదళాక్షులం గలసి [illegible] [illegible] యున్నదై[illegible]నున్
మెలఁగితి మొక్కప్రాణమున [illegible] [illegible] గానవేఁడుము
ద్దులమఱఁదీ! గయున్విడువ [illegible] [illegible]జేతుబరావు నిన్ననిన్.

అర్జు—దేవా! [illegible] [illegible] [illegible] [illegible] కొని యల్ప జ్ఞానసమేతమనస్కుఁడ నగు నా[illegible] [illegible] [illegible] [illegible] శోకము మన్నగ

తే. గీ. మిగుల నుపకారియైనను మిత్రుఁడైన
గానిపని సేయుమన [illegible] నరుఁ[illegible]
అరసి పాలిచ్చి పెంచిన యమ్మయైన
విషము బెట్టినఁ గు[illegible] [illegible] ప్రియసుతుండు॥

కావున నీమాట [illegible] [illegible] [illegible] క్షమింపుము.

కృష్ణ—అర్జునా! దేహం[illegible] అనిత్య[illegible]. [illegible] శాశ్వతంబు. అపకీర్తి కారము [illegible] నన్ని[illegible] [illegible] [illegible] జగంబుల జనంబులు [illegible] చంద్రతారార్కమై [illegible] [illegible] నిందింతురు. నింద [illegible] కష్టము గావున గయుని విడువుము.

అర్జు—

శా. దేవా! నీవనిన ట్లనిత్యమ యగుం దేహంబు సంసారమున్
జీవంబున్ క్షణభంగురములు [illegible] బుద్బుదప్రాయమౌ
భావంబందిది నేనెఱింగియు గయు న్వర్జించునేని[illegible] జనుల్
హా విప్రచ్యుతధర్మచిత్తుఁడసరే యాచంద్రతారార్కమున్.

ప్రజలు కృతఘ్నుఁడని నన్ను నింగించుటకంటె [illegible] శరణాగతుండని యొక్కఁడుగా నిందింతురు. అనుడి కోర్వజాలంగాన గయుని విడువను.

కృష్ణ—అర్జునా! ఈ [illegible] నిమిత్తమై నాతో వివాదమున [illegible] కొంటివేని నీకు రానున్న లాభముల నేకములు [illegible]. ఈసను [illegible] నన్ను మెప్పింతువేని నీకీధరామండలమంతయు పట్టంబు గట్టెద. నిన్ని దేవదానవమానవాదులలో నసమానచరిత్రునిగా నొనర్చెద. శ్రేయస్కరుండ [illegible] యట్లు చేయుము. సామ్రాజ్యసంపాదనమే యుత్తమరాజధర్మము గద!

అర్జు—మాధవా! మా ప్రపితామహాదు లుచ్ఛ్రాఖ్యాములగుటను, ధర్మమార్గవర్తనులగుటను నాటనుండి మాకింతవరకు భోగభాగ్యములను శరణాగత సంరక్షణాది ధర్మకార్యాచరణమునఁ గలిగినయట్టి యానంద మాసర్వంసహా పరిపాలన మొనర్చునపుడుఁ గలుగదు. రాజ్యపాలకుం డీలోకమునఁ బూజ్యుఁడు. అదియును మనుజుల చేతనే ధర్మపథగామి యనుభవములోఁ బూజ్యుఁడు. నామనంబున ధర్మేతరవృత్తి నొత్తిల్లగు.

మ. చనినా రార్యులు చక్రవర్తులు మహీచక్రంబుఁ బాలించి ధ
ర్మనిరూఢిన్, జనకాది క్షోణీశ మహారాజు ల్మహేంద్రాభులై
చనుచో వారలు మూటగట్టుకొని యైశ్వర్యంబు గొంపోయిరే?
యనఘా రాజ్యములేల వైభవములేలా ధర్మముల్లేనిచోన్.

కృష్ణ—ఆహాహా! నీవంత ధర్మపథసంచారివి; నేనంత యధర్మోపదేశకుఁడనా? కాంతారనివాసులగు యోగీంద్రులకన్న విరాగివలెఁ గన్పట్టుచున్నాఁడవు. అంత రాజభోగపరాఙ్ముఖుఁడ వైనచో రాజసూయాది మహాధ్వరంబులఁ జేసి రాజసంఘంబుల వధింపనేల? తద్ధనరాజ్యంబుల గైకొననేల? ఆమాటల కేమి గాని నేనొక్క యంశంబు జెప్పెద వినుము.

అర్జు—ధర్మవ్యతిరిక్తము గాకున్నచో వినియెద.

కృష్ణ—ధర్మమనగా నెట్టిది?

అర్జు—శాస్త్రదూష్యము, లోకవిరుద్ధముగానిది ధర్మము.

కృష్ణ—లోకాచారమునకు ధర్మమునకు సంబంధములేదు.

అర్జు—అట్లయిన నామనస్సున కష్టమైనచో వినియెద.

కృష్ణ—నీకిష్టముగానిది ధర్మముకాదా యేమి?

అర్జు—అవునో? కాదో? ఈ వితర్కమేల? చెప్పదలఁచినదానిం జెప్పుము.

కృష్ణ—నీవును నేనును బ్రాణమిత్రులము; బంధువులముగదా?

అర్జు—ఆమాటయం దబద్ధమేమున్నది?

కృష్ణ—అట్టియెడ నాకపకార మొనర్చిన దురాచారుండు నీకుగూడ నపకారము చేసినట్టుగాదా? నా కఖిలలోకముల నవమానము సంఘటిల్లినయెడ నది నీకు సంప్రాప్తమైనట్టుకాదా? సమస్త విషయములందును నేను నీకార్యముల నావిగా భావించుచుండ నీవిట్లు చేయవలెనా? నేవధించెద నన్నవానికి నీవు శరణొసంగవచ్చునా? మన ముభయుల మాదురాత్ముని దండహస్తునిపాలి కంపవలెను.

అర్జు—నీ వానతిచ్చినదంతయు నిజము కాని యధర్మమువలన నేను భయము పడుచున్నాఁడను.

కృష్ణు—నీకట్టి భయంబు వలదు. నేను నీకు వయోజ్యేష్ఠుఁడను. గురుజనంబు లానతిచ్చునప్పుడు, కొండిక వాఁడు ధర్మమని యధర్మమని విచారింపక యేపనియైనం జేయఁదగు. తొల్లి భార్గవరాముఁడు పితృనియోగంబునఁ దల్లితల గండ్రగొడ్డటఁ ద్రెవ్వవేసె. దీర్ఘతముని తనయులు మాతృశాసనంబునఁ దండ్రిని జలములఁ బాఱఁద్రోసిరి. కావున ధర్మసూక్ష్మంబు నెఱిఁగి వర్తింపుము.

అర్జు—దేవా! అధర్మనీతుల నుదాహరణముగఁ గొననేల?

సీ. అనినమాటను దప్పుట నుచితంబని గదా
దశరథేశుఁడు కాలధర్మమొందె
నిత్యసూనృత వచోనియతుఁ డౌటనె గదా
మన హరిశ్చంద్రుండు మాలఁ గొలిచె
నాడి తప్పుట దోసమని గదా కొంకక
శిబి మేనికండలు చెండి యిచ్చె
సత్యవాక్పాలనాసక్తి గల్గుటఁ గదా
కువలయంబును బలి గోలుపోయె
నంతదూరము పోనేల యజ్ఞనాథ!
తనదు పలుకులు నిలుపంగఁ దలఁచికాదె
యఖిల సంపదలకు బాసి యడవులందు
దగని యిడుమలు గుడుచు మాధర్మరాజు?

కృష్ణు—నే నెన్ని విధములఁ జెప్పినను మూర్ఖత విడువకున్నావు. మన పూర్వవృత్తాంత మెఱిఁగించెద నించుక వినుము. బదరికావనమం దత్యంత నిష్ఠాగరిష్ఠులైన నరనారాయణు లిర్వురు తపఃపరతంత్రులై యుండుదురు. అందు నరాంశమున నీవును, నారాయణాంశమున నేనును సకల సర్వంసహా భారావతారణార్థంబు పాండవ యాదవ వంశంబులందు గ్రమంబుగ నుదయించితిమి. నావాక్యముల యాథార్థ్యము తెలియంగోరెద వేని చూడుము. (అని కనుల దుడుచుచున్నాఁడు)

...—ఔరా! మహాత్మా! చూచితివి. ధన్యోస్మి! ధన్యోస్మి!

తే. గీ. అంతకాని యంతకున్న నవతరించి
యంత వానికి నంతవాఁ డగుచు
నెంతలెంతలో కార్యంబు లెనసిచేసి
యింతటి మహాత్మ్య మొనరింప నెట్టులోర్తు.

కృష్ణ—అర్జునా! మాహాత్మ్యము నన్నదే చెచ్చెనా? అనేక విధముల నవతారములు బోధించితిని ఏ వేళను నీవు చెవిఁ బెట్టక సమరోత్సాహపరతంత్రుఁడవైతివి గదా! ఇదిగో! నా యీ సురాసుర యక్ష రాక్షస కిన్నర పన్నగ సిద్ధసాధ్యవిద్యాధరగంధర్వగరుడులు నుతించు సంగ్రామమున కియ్యకొనరు నీవు బాలుఁడవు ప్రాణంబుండఁ బాయకొనుము. నరకాసుర మహాదానవు లనేకులు నా చక్రానలజ్వాలల ప్రగ్గిరి. చక్రమహిమం బించుక వినుము.

9035

సీ. నీలకంధర మహానిశితశూలముఘాటి
కోర్చిన నొకవేళ నోర్వవచ్చు
ప్రళయకాల పయోద భయదనిర్ఘాతాలి
నైచిన నొకవేళ నైఁపవచ్చు
మృత్యుదేవత నోటి రెండుకోఱలఁ జిక్కి
బ్రతికిన నొకవేళ బ్రతుకవచ్చు
బాడబానల శిఖాజ్వాలి కావలిమ్రోల
నిల్చిన నొకవేళ నిలువవచ్చుఁ
గాక సైరింపవచ్చునే కదనమందు
శివునికైనను శారదాధవునకైన
గుహునకైనను శతకోటివహునకైన
జండతను సాటిలేని నాచక్రధాటి.

అర్జు—మాధవా! క్షత్రియవంశ సంజాతుఁడనై ఖడ్గంబు హస్తంబున ధరించి యుద్ధసన్నద్ధుఁడనై యుండ నింక వేఱ యడుగ నేల? దేహత్యాగమున కియ్యకొనినట్లే.

కృష్ణ—ఓయీ ఫల్గునా! నేననంతకోట్యవతారధారినై రక్షోరాజవర్గంబుల వధియించితిని. విధివిద్ధెలఁ గాని గరువడిగ జలధిఁబడిన దుడుకు సోముకుని

గడ తేర్చి వేదంబులు వేధ కొసంగిన మీనమూర్తిని. క్షీరసాగర మథనకాలంబున మందరోర్వీధర మెత్తి సురాసురుల సంరక్షించిన కూర్మరూపుఁడను. ఇంక ననేకావతారంబుల నెత్తితిని. నీకొక్క తార్క్ష్యాణము (?) జూపెద! అట్టి మహా మీనావతారము ప్రళయకాలమందు నిజదంష్ట్రాతలంబున నిలిపె. అదె గతౌనకగ (?) మధ్యంబున నా మీనమూర్తిం జూడుము.

[అప్పుడు సముద్రములో మత్స్యావతారము కనఁబడుచున్నది]

అర్జు—(చేతులు మోడ్చి) హే కల్పావసానకాలోద్వేలాంభో మహారత్నాకర సంచారపరాయణ! సోమకాసుర దుర్వార గర్వాంబుద మహాఝంఝానిలా! జగత్ప్రళయ సమయ సప్తమనార్షి సమన్విత లోకాధార! పాహిమాం, పాహిమాం, దేవా! శ్రీకృష్ణ! నీయనుగ్రహమున మహాయోగీంద్రదుర్లభుఁడగు శ్రీమన్నారాయణ ప్రథమావతారదర్శనము గలిగినది. ధన్యాత్ముండనైతిని.

కృష్ణ—అర్జునా! ఇప్పటికైనను మదీయ ప్రతాపజ్ఞానము గలిగినదా? గయుని విడిచెదవా?

అర్జు—ఓ మధుసూదనా! నీయవతారసందర్శనానంతరమున నాకు సమరోత్సాహ మధికమగుచున్నయది. ఎట్లనిన? నీవు సమస్త భూతాంతర్బహిస్సంగతుఁడవు; అనంత బ్రహ్మాండమండితోదరుఁడవు; నిఖిల చరాచరపతుఁడవు; పరాత్పరుఁడవు. అట్టివానిని

మ. నినుఁ గయ్యంబున నిల్చి గెల్చితిన యేనిం గాంతు లోకత్రయం
బున మున్నెవ్వరుఁ బొందఁజాలని యశంబు న్నాకయుద్ధంబునన్
నిను నిర్జింపఁగలేక కూలితినయేని న్నీదు హస్తంబునన్
ప్రణుతిం గాంచుచు జారగొందుఁ గద వీరస్వర్గమున్ హాయిగా.

కావున రణమే నిశ్చయించుకొంటిని.

కృష్ణ—(తనలో) ఎన్ని విధంబుల బోధించినను నీతండు మనోవికారముఁ జెందకున్నవాఁడు. ఇంక నీతనియెడఁ గాఠిన్యము వహించి చూచెద. (ప్రకాశముగా) అర్జునా! యెన్ని విధంబులఁ జెప్పవలయునో యన్ని విధంబులఁ జెప్పితి. కాని నీమనంబు వివేకము నొందదయ్యె. ఇంక నీమనోనిశ్చయ మెద్దియో చెప్పుము.

అర్జు—మాధవా! గయుఁడు నిరపరాధుం డగుటచే నవధ్యుఁడు.

కృష్ణ—(కోపముతో) మూఢుఁడా! ఆ గయుండు నిరపరాధుఁడా? అట్లయినచో లోపంబు నాయందున్నట్లున్నయది. ఇంత దురాచరణుఁడవని మున్నెఱుంగక బలరామాదియదుపుంగవులతోఁ గలహించి నా చెలియలు సుభద్రను నీకిచ్చి వివాహము చేసితిని.

అర్జు—(కోపముతో) నీచెలియలిని నాకేల యొసంగితివి? మఱియొక మహారాజకుమారున కర్పింప లేకపోతివా! ఇంతమాత్రపు కన్య దొరకకపోయిన నెడల బ్రహ్మచారినై యుందునే?

కృష్ణ—ఓ కృతఘ్నుఁడా! నీ వాప్తబాంధవుఁడవని ధార్తరాష్ట్రులతో నీమూలమున నిర్హేతుకముగ వైరముఁ దెచ్చుకొంటిని. ఇంతవాఁడవని నాఁడే యెఱిఁగినచో జాగరూకతతో నుండియుందునుగదా!

తే. గీ. వేమునకుఁ బానకము బోసి పెంచినట్లు
ద్రాఁచుబాముకు బాల్వోసి గాచినట్లు
జిన్ననాఁటనుండియు నేను జేయు మేలు,
పార్థ! నీదెస యెంతయు వ్యర్థమయ్యె.

అర్జు—వాసుదేవా!

తే. గీ. కదలిలోపలఁ జక్కెర కలపినట్లు
బూడిదను మంచిపన్నీరు పోసినట్లు
వినయగర్భితమైన నా విన్నపంబు
నిష్ఫలం బయ్యె నీదెస నీరజాక్ష!

కృష్ణ—ఓరోరి పరాక్రమ లవ దుర్విదగ్ధ! నీ దుర్వినయ ప్రసంగంబులు చాలును. గర్వాంధుఁడ వగు నీవు నాకు బాంధవుఁడవు కావు నీ ముఖదర్శనము పాతకహేతువు. నీవు కలకుం బొమ్ము. (అని తన్నుచున్నాఁడు)

అర్జు—దేవా!

సీ. గజ్జెలందియలును ఘల్లుఘల్లని మ్రోయ
నహిమౌళిఁ దాండవం బాడెనెద్ది?
భువనపావనమైన దివిజస్రవంతికిఁ
బ్రభవకారణమౌచుఁ బరఁగెనెద్ది?
స్వారాజ్యమును గొన్న వైరోచనునిఁ ద్రొక్కి-
పాతాళభూమికిఁ బంచెనెద్ది?
పక్షిశాపవశమున గతిలేక పడియున్న
చట్రాతి నాతిఁగాఁ జలిపెనెద్ది?

యాదిలక్ష్మి నిచ్చెడువేళ నర్థిరాజ
కనకపుంబళ్లెరంబునఁ గడిగె నెవ్వఁ
డట్టి శ్రీపాదపంకజం బనుదినంబు
నాకతనదేహమును దాఁకి నవయుచుండు.

కావున నీచరణారవిందంబు చేపట్టిన గోపాలా! యాతని నెమ్ము.

కృష్ణ—ఓరీ! మూఢుఁడా! నివాతకవచ కాలకేయాది మహాదానవ వీరు లను సంగ్రామరంగంబున భంగము నొందించితి నని మహాబలవంతుఁడ ననుకొంటివి? కోమలజ్ఞాపరాక్రమహీనుండవై పొంద మొత్తైన నను చుంటివి. ఇదియా నీ వివేకంబు.

అర్జు—(కోపముతో) ఏమేమి నేను నాపరాక్రమహీనుఁడనా? మదీయ దుర్వారప్రతాపాదులు నీకెట్లు తెలియును. ఆగ్నేయ త్రిశూలాయుధము లను బాహుశాస్త్రంబులు నాచేత నున్నవి. ఇంకను శివుని యొసంగినట్టి కటాక్షదత్త పాశుపతాస్త్రం బిదిగో!

కృష్ణ—ఆ; నీపాశుపతాస్త్రమహాత్మ్యంబును గాండీవాస్త్రపటుత్వంబును నడుగనేల? అథమాధములై తేజోవిహీనులగు నివాతకవచ కాలకేయాదులను గెలుచుటయుఁ దనకుఁ దానై యొడఁబడంచి నిచ్చిన శంకరుని నిర్జించుటయు నొక మహాప్రతాపంబనియా యూహించుకొనుచుంటివి? అదియునుఁ గాక నిందు మగతనము లేక సగ మాడుదియగు మహేశ్వరుఁడు ప్రసాదించిన యస్త్రములా మమ్ము వెఱపించునవి!

అర్జు—(కోపముతో) ఏమి యుగ్రుఁడు నిందు మగతనము లేనివాఁడా! అతఁడు సగ మాడుదియే యగుఁగాని నీవు పూర్ణముగ నాడుదాన వగుదువు. నిరంతరనారీలోలుఁడవు. నీవు శంకరుని పౌరుషము నెంచ చక్కఁబలేదు. అజ్ఞానుని తుచ్ఛులగు నరకాసురాదులం గెలుచుట యనుకొంటివి కాఁబోలు!

కృష్ణ—అట్లనుకొనలేదు. గురుబంధుజనసమక్షమున నిండోలగమునఁ బగతుండు భార్య నీడ్చి కొకలూడ్చుచుండగ నప్రయోజకునట్లు చూచుచు నూరకుం డుట యనుకొంటి. సిగ్గునఁ దలవంచుకొనక యింకను ప్రగల్భములేల కొట్టెదవు?

అర్జు—మేము ధర్మమునకుఁ గట్టుబడి యుండుటచే నూరకుండవలసి వచ్చెను గాని మగంటిమి చాలక యూరకుంటిమా? ఈ యరణ్యవాసానంతరము మేము ధార్తరాష్ట్రశతనిర్మూలనము చేయునపుడే మాపరాక్రమ మెఱుఁగఁగలవు.

కృష్ణ—ఈప్రగల్భములకేమి? మందాకినీనందన కుంభసంభవ రాధేయ ప్రముఖ వీరయోధకల్పితమగు క్షాత్రాస్త్రసైన్యము నీచే నవలీలగ నిర్మూలింపఁబడుట కంత తేజోహీనము గాదు. ఎన్ని మాఱులో పొందుదువు? ఇప్పుడు నా చతుర్బాహువులబారినుండి తప్పించుకొనుము.

అర్జు—ఆ! నీ చతుర్బాహువులును, చతుర్లక్ష గోగణపరిపాలనంబున కైనను చతుస్సహస్రకామినీ వృథాలింగనంబులకైన నక్కఱకు వచ్చును. చతుర్దశ విద్యల నేర్చి చతురంగబలోపేతుఁడై చతురుపాయముల నెఱిఁగి చాతుర్వర్ణ్య ధర్మ ప్రకారమున జతురంభోధిపరీత భూతలముఁ జతురతతోఁ బాలించు విజయుని గెలుచుటకు నీచతుర్బాహువు లుపకరించవు.

కృష్ణ—(మహాగ్రోషముతో) ఏమీ! నీవాచాలత్వము మేలమీఱుచున్నదే? ఇట్లతిక్రాంత మర్యాదుఁడవై వదరుచున్న నీదు శిరస్సు నిప్పుడే మదీయ చక్రంబున కెరచేసెదఁ గాచుకొమ్ము.

అర్జు—నీచక్రాయుధప్రతిమానమగు గాండీవ మున్నది.

కృష్ణ—ఓయీ! మూర్ఖుఁడా! మృగములఁ జంపు కిరాతుని విధమున విల్లుచేఁబూనినమాత్రమున నెవరికి వెఱపు గలుగును?

అర్జు—నేఁ గిరాతుఁడను. నీవు గారడీ విద్యలవాఁడవు. అందుచేత నీ గారడీవానికరిముసందుండు పెసమువంటి చక్రము ధరించిన నీవును హాలికునివిధమున నాఁగలి భుజమునఁ దాల్చు నీసహోదరవీరుఁడు బలభద్రుండును నాకు వెఱపుఁ గలిగింపఁగలరా?

కృష్ణ—ఓరీ! నిర్నిమిత్తమహత్పరివాదశీల! లోకైక పూజ్యుఁడగు మా యన్నమాట లిచ్చటఁ దడవనేల? మీ యన్నవలె మా యన్న జూదరి గాఁడు.

అర్జు—ఓ ఆత్మశ్లాఘపరాయణా!

క. మాయన్నకు మీయన్నకు
నేయంశమునందు సాటియే లేదుసుమీ :
మాయన్న ధర్మరాజగు
మీయన్న యధర్మరాజు మృషగాదు షౌరీ :

కృష్ణ—అతనిని మాకడఁ బ్రశంసింపకుము. తల్లి పుట్టినయింటి ప్రశంస మేనమామలయొద్ద గాదు.

ఆ. వె. పేరు ధర్మరాజు పెనువేప వి త్తంద్రు
ఘాట తేనెతేట మనసు విషము

నేతిబీరకాయ నీయుధిష్ఠిరశబ్ద
మెఱుకలేనివాని యెదుటఁ బొగడు.

అర్జు—చిరసహవాసము చేసియుఁ గప్ప పద్మసౌరభమును గ్రహింపఁజాలనట్లు చిరపరిచితుఁడవయ్యు నీవు యుధిష్ఠిరాదులగు మత్సోదరుల సౌజన్యమును గ్రహింపఁజాలవైతివి. వేయేండ్లు తలక్రిందుగ దపముచేసిన మీరు మాకు సాటిరారు.

కృష్ణ—నిజము, నిజము, ఏలయన?

సీ. నీచముచ్చము నాక రాచపాడి దొఱంగి
బిడియ మించుక లేక బిచ్చమెత్తి
జనవిరుద్ధంబుగ సైదోడు లేవురు
వెలఁది నొక్కర్తునే పెండ్లియాడఁ
గొలువుకూటమునందు గురుజనంబుల మ్రోల
సుదతిఁ బందెముపెట్టి జూదమాడ
సిరులెల్లఁ గోల్పోయి సిగ్గునఁ దలవంచి
కట్టుగుడ్డలతోడఁ గానకేగ
నీవు నీయన్నదమ్ములు నేర్తురిగాక
నేర్తురే మమ్ము బోటులు నిశ్చయముగ
జలధివలయిత ధారుణీచక్రమందు
మీసహోదరులకు సాటి మీరె సుమ్ము.

అర్జు—అవస్థాభేదము వచ్చినప్పుడు భిక్షాటనమనుచితముగాదు. ఇందుకు నీవే ప్రమాణము.

తే. గీ. అదితి కశ్యపులకు గుజ్జువగుచుఁ బుట్టి
యడుగుకొనలేదె నేల మూఁడడుగు లీవు?
నీవు నేర్చిన విద్యయే నీరజాక్ష!
భిక్షమెత్తుట యిది క్రొత్తవిద్య గాదు.

కృష్ణ—భిక్షాటనము చేయఁగలవుగాని మేము చేసెడు మహాకార్యములు నీవు చేయఁగలవా?

అర్జు—మీరు చేయుపనులు మేము చేయఁగలమా?

సీ. అల్లుఁడా! రమ్మని యాదరమ్మునఁ బిల్చి
బంపుమామను బట్టి చంపఁగలమె?
జలకేళి సవరించు జవరాండ్ర కోకల
నెత్తుకపోయి చెట్టెక్కఁగలమె?
యిల్లిల్లుఁ దిరిగి వ్రేపల్లెలో ముచ్చిలి
మిసిమిముద్దలు దెచ్చి మ్రింగఁగలమె?
గొల్లబొట్టెలఁ గూడి కోలసేకొని కానఁ
గదుపుల నేర్పుతోఁ గాయఁగలమె?
తల్లిదండ్రులు పరుల కీఁదలఁచుకన్య
బలిమిమైఁ దెచ్చి భార్యగాఁ బడయఁగలమె
దుష్టులనువంక వీరులఁ ద్రుంపగలమె
అనపరాధుల దండింప నరుగఁగలమె?

కృష్ణ—ఓ యవివేకీ! మేము చేసిన యుపకారములన్నియు ద్వేషబుద్ధిచే నపకారము లెట్లయ్యెనో యట్లే మావిక్రమములీలలు నీకు దుర్నయములట్లు దోఁచుచున్నవి గాఁబోలు!

అర్జు—మీరు మాకొనర్చితిమని మాటి మాటికిఁ జెప్పుచున్న యాయుపకారము లేవియో వినఁగోరెద.

కృష్ణ—అర్జునా! అవి నీ కెంతిలో మఱపునకు వచ్చినవి. మయసభాప్రాప్తికి గారణుఁడను నేను గానా?

అర్జు—ఒక్కమయసభకే కాదు. పాండవధార్తరాష్ట్రనిర్హేతుక వైరమునకుఁ గూడ నీవే కారణుండవు. ఆ సభ నీవు మా కిప్పించుటచేతనే దుర్యోధనుఁడోర్వలేక యమ్మంత చేసె.

కృష్ణ—ఓయీ కృతఘ్నుఁడా! నీ దుష్పాండిత్యముచేత నాచేసిన మేలు కీడగుచున్నదని యీవఱకే చెప్పితిని.

అర్జు—ఉపకారాపకారములు విధినిర్ణీతములై సంభవించును గాని నీవు చేసెడు నదేమి? ప్రభాకర నిశాకర వంశోత్తంసులగు రాజన్యచూడామణుల నెల్ల నెవ్వరు బాగుచేసిరి? వారిని నీవే రక్షించితివా?

కృష్ణ—అట్లయిన [illegible] నొక్కి [illegible] లేదా !

అర్జు—ఆ [illegible] యొనర్పకేమి ? నీవు చేసిన [illegible] సాక్షిగ [illegible] సంహారము. రాజ్యభ్రష్టత గలిగె. [illegible] గలిగి సుఖింతుమేమో ?

కృష్ణ—ఆహా ! దైవమాయా ! [illegible] కిగుఫుగను.

చ. కలహముపుట్టఁ దొంటియుపకారము లెగులగుం బ్రియంబునన్
మెలఁగెడు ప్రాణమిత్రులును మేటి విరోధులె యౌదు రెట్లనన్
జలివడకించు కాలమునఁ జక్కఁగ భానుని యెంచఁ బ్రాగియు
జ్జ్వలమగు వేసఁగిన్నరుఁడు భాస్కరతేజము మెచ్చునే యెదన్ ?

అట్లయిన నర్జునా ! నీవు గయుని విడువవా ?

అర్జు—(బింకముతో) నే విడువను.

కృష్ణ—నిశ్చయమే.

అర్జు—ముమ్మాటికి నిశ్చయమే.

కృష్ణ—అట్లయినఁ [illegible] నిశ్చయింపుము [illegible] ?

అర్జు—అది వేఱుమాట. జయాపజయనిర్ణయము [illegible] [illegible] !

కృష్ణ—సరే ! యిఁకఁ దెలిసినది.

క వి రా జ వి రా జి త ము

చెడియెద వంచు ననేకవిధంబులఁ జెప్పిన యొప్పులు ద్రోసియుటన్
వెడవెడ బింకము లేటికి బోయెదు వీరరణంబునఁ జూడు మిఁకన్
గెడపెదనొక్కముహూర్తములోపలఁ గృష్ణుఁడు మిట్టిపుడాలమునన్
గటపటిసారి నినుం బ్రతిమాలెద గార్యముఁ దుంచినఁ గాదునుమీ.

అర్జు—

క వి రా జ వి రా జి త ము

శరణము వేఁడిన భీరువు గానక శత్రున కిచ్చిన పక్షమునన్
ధరణిజనంబులు బ్రువ్వఁగ దిట్టరె ధర్మము దప్పితివంచు నను
మరణము నొందిన నీకరమందిట బ్రమందెద నంతియకాని మహా
నరకము భూజననిందను బొందగ నామన నొప్పదుసుమ్ము హరీ !

కృష్ణు—అట్లయిన నిన్ను నా మనసేని సహింపఁగూడదు. (అని చక్రము చేతఁబట్టుకొని కత్తి కుడిచేతఁ బట్టుకొని) ఇదె నా చేయు ఖడ్గంబునకు నిన్నెఱచేయుచున్నవాఁడ కాచుకొమ్ము. (అని వేయుచున్నాఁడు)

అర్జు—(తప్పించుకొని) బావా! నిదేటమైనది?

కృష్ణు—(కోపముతో) ఇదిగో నిపుడు చూచుకొమ్ము. (అని మరల వేయును.)

అర్జు—(మరల తప్పించుకొని) బావా! అపజయము నీదేకదా?

కృష్ణు—(రౌద్రముతో) హా! మూర్ఖచిత్తా! ఇదె కడ తేరితివి. (అని గొట్టుచున్నాఁడు.)

అర్జు—(మూర్ఛిల్లుచున్నాఁడు)

కృష్ణు—(తెల్లపోయి కొంతసేపు చూచి) కటకటా! ఈ యర్జునుఁడు కడతేరెఁ గాఁబోలు! కోపంబు తన మనస్సు రాయి చేయుచుగదా!

తే. గీ. చుట్టములమీఁద నెనరును జూపనీదు
నెచ్చెలులమీఁది రాగంబు నిలుపనీదు
ధర్మమిది యధర్మ మిదంచుఁ దలఁపనీదు
క్రోధమేమి సేయింపదు కుపితుచేత.

అక్కటా! నేనెంత కష్టకార్య మొనరించితిని!

తే. గీ. మనమలర మేలములఁ జేయు మఱఁది యగుచుఁ
జిత్తరంజన మొనరించు చెలువుఁ డగుచు
బ్రాణమునకంటె నెక్కుడు ప్రాణమగుచుఁ
జెలఁగు నరుఁ జంపుకొంటి నాచేతులార!

ఎంత ధైర్యముఁ బూనుదమన్న నా శైశవ ప్రవృద్ధ స్నేహంబు కలఁచుచు ధైర్యంబు నిలువకున్నది. హా! పాండవమధ్యమా! హా! నివాత కవచ కాలకేయ మదాపహరణ ప్రవీణా! మాయాకిరాత శూలనేత్ర జైత్రా! సుభద్రాకళత్రా!

చ. అవినయ బుద్ధినై మొదట నంబయు బంధులు కామినీజనుల్
బవరము సేయఁగాఁ జనదు పార్థునితో నని యెన్ని చెప్పినన్
జెవినిడ కీయకార్యమును జేసితి నక్కట; యింక నాసుభ
ద్ర వదన మెట్లుగాంతుఁ నిక ద్వారక కేక్రియఁ బోదు? ఫల్గునా!

ఆ. వె. ఎవనిమోముఁ జూచి [illegible]
నట్టి పరమమిత్రుఁ డరిగెఁ గాన
నెవని కతనఁ గలిగె [illegible]
నడఁచి ప్రాణములను విడుచువాఁడ.

అయ్యో! ఇప్పుడు నా కర్తవ్య మేమి? రణమునఁ దీ పరిత్యక్త ప్రాణుఁడగు పార్థునిమిత్తము విచారించుటయు నుచితము గాదు. కావున నీక ట్లిటు చేసెద.

ఓరోరి గయుఁడ! ఇదిగో! చచ్చితివి. (అని వెళ్ళఁబోవుచున్నాఁడు)

[తెర లో]

హా! హతోస్మి! హతోస్మి!

అర్జు—(మూర్ఛ తెలిసి) ఓకృష్ణా! నిలు నిలు; దీనగతుఁడగు పరితప్తుఁడగు నీయర్జునుఁడు జీవించియుండ గయుఁడెవనికి నీవరుగఁగలవా?

కృష్ణ—(తనలో) ఈతఁడు ప్రాణములేనివాఁడని మానస్సునకు సంతసము గల్గుచున్నను వీని మొండితనమున మొదటఁ గొట్టునప్పుడు ప్రాణము లేవకుండఁ గొట్టితినని విచారింపవలసివచ్చుచున్నది. (ప్రకాశముగా) అర్జునా! నీవుండవు, గయుఁడుండఁడు.

అర్జు—మాధవా! ఇదిగోఁ గాచికొమ్ము. (అని బాణము విడుచుచున్నాఁడు)

కృష్ణ—(మూర్ఛిల్లుచున్నాఁడు)

అర్జు—(తెల్లఁబోయి చూచి) ఆహాహా! దైవ మెంత నిష్ఠురమైనది! పాండవకులపరమాప్తుండగు కృష్ణునిసహితము నాచేతఁ జంపించినది. హా! మాధవా! సత్యభామాధవా! పాండునందనక్షేమంకర! హా! చతుర్దశభువనగురూ!

చ. భుజగశయాన! హా! పరమపూరుష హా! యదువంశచంద్ర! నే
విజయుఁడ కన్నుఁదమ్ములను విచ్చి కృపామతిఁ జూడవేమి? నీ
భుజముల నాల్గిటం బిగియ కౌఁగిటఁ జేర్పవదేమి? లేచి ధ
ర్మజుఁ గనవేమి? నాయెసఁగుమన్ననఁ గైకొనవేమి? కోపమా!

అల్పపరాక్రమసమేతుండనగు నాచేతనె పడితివా? అయ్యో! ఎంతటి దుష్కృత్యము సంభవించినది. పరప్రాణసంరక్షణార్థమై బావను చంపితినను నపకీర్తి లోకమునఁ గలుగు గాఁబోలు! దైవమా! పాండురాజాన్వయక్షయమునకు

యాదవాన్వయ వినాశమునకు నీకారణము కృష్ణాంతము జరిగెఁ గాఁబోలు! హా! అర్జునపక్షపాతీ! నేను మృతిఁబొందినచో కుంతీపుత్రులు శోకింపరే దుఃఖింతురు. సకల నారీహృదయ రంజకుఁడు శ్రీకృష్ణుఁడు నిమిత్తము ముజ్జగములు వగచుఁ గాంచుచే సకల జగత్త్రయమున కడగండ్లు జెందెను.

సీ. యదుకిశోరక నిన్నుఁ గనఁజేసి దేవకీ
  దేవి కెంతయు నార్తిఁ దెచ్చినాఁడ
రసికాగ్రగణ్య! నీపసఁ జూచ్చి రుక్మిణీ
  సత్యభామల కెగ్గు సలిపినాఁడ
నిగమాంతవేద్య! నింపెసగఁ జూర్చు తాపస
  శ్రేష్ఠులడెసఁ దప్పుజేసినాఁడ
వంశపావన! నిన్ను బడద్రోచి సకలబాం
  ధవకోటి కప్రియకేను దప్పినాఁడ
వాసుదేవ! నీవిట వేఱుఁదంగినైన
నస్తమించునుగద యాదవాన్వయంబు
అస్తమించునుగద పాండవాన్వయంబు
అస్తమింపనిదేది నీవస్తమింప?

ఒక మంచముపైఁ బవ్వళించి యొక కంచమున భుజించిన మన కేకకాల మరణ మెచితము ఇదిగో నేనును నిన్ననుసరించెద. అత్యధిక ప్రయత్న మొనరించి గయుని రక్షించి ప్రతిన నెరవేర్చుకొంటినను మనశ్శాంతి మాత్రము నా కిప్పుడు కలిగినది.

కృష్ణు—(మూర్ఛ తెలిసి) గయుఁడా! నిలు నిలు; అర్జునా! యెందుఁ బోయెదవు?

అర్జు—(తనలో) కోరినట్లితఁడు బ్రతికెను; కాని కలహాంతము గాలేదు. (ప్రకాశముగా) ముందు నన్ను గెలిచి పిమ్మట గయుని వెదకుము.

కృష్ణు—(మహాకోపముతో) ఏమీ ముందు నిన్ను గెలువవలయునా?

శా. నేనే శ్రీహరియంశసంభవుఁడనేని న్విశ్వనిర్మాణర
  క్షా నిర్మూలనచణుండనేని యిదె లోకద్రోహి దైతేయసం

తానారణ్యదవానలాయితకనత్ప్రదర్శనజ్వాలలన్
మేనింబాసి కిరీటి మస్తకము నామిం ద్రెంచ్యతన్ ఘోరునన్.

(అని ఖడ్గము ద్రిప్పుచున్నాఁడు)

అర్జు—ఇదిగో నా ప్రతిజ్ఞ వినుము.

శా. నేనే సర్వజగన్నియామక భవానీభర్త పాదాంబుజ
ధ్యానైకాత్ముఁడనేని మజ్జనని లోకారాధ్యయౌ సాధ్వియౌ
నేనిం ధర్మసుతుండు సత్యనిరతుం డేనిన్ యశోదాసుతు
ప్రాణంబు న్గొనుఁగాత పాశుపతదివ్యాస్త్రంబమోఘంబుగన్.

కృష్ణ—అర్జునా! నీవు లేవు.

అర్జు—మాధవా! కగ తేరితివి.

[తెర లో]

అహో! ఏమి! ఈ జగత్సంక్షోభము. ఆ! తెలిసినది. నరనారాయణులు అన్యోన్యసంహారకాభిలాషులైయున్నారు.

[అప్పుడు శంకరుఁడు ప్రవేశించుచున్నాఁడు]

శంక—అర్జునా! నిలునిలు. నారాయణా! శాంతింపుము. శాంతింపుము (అని ఇరువురి చేతులను బట్టుకొని) నందనందన పాండునందనులను మైగను చెల్లునే? మీ రెట్లు గనుకొంటిరి?

తే. గీ. బదరికావనమందు దపం బొనర్చు
నరుఁడు నారాయణుఁడు జన్మములఁ గనిరి
వరుస పాండవ యాదవాన్వయములందు
ప్రాకృతులయట్లు చెల్లునే పగలు మీకు?

కృష్ణ—ఓ మహాదేవ! నియము పార్థుల తప్పులు సైరింపఁదగినవి కావు. అనుగ్రహించి నన్ను విడువుము.

అర్జు—ఓ భూతనాథా! ఇందు నా తప్పు లేదు. తప్పంత యూఁ గృష్ణునిదే.

శంక—తప్పు మీ ముష్వురియందును గలదు.

కృష్ణ—అది యెట్లు?

శంక—ఇట్లు.

చ. ధరగలవారిఁ జూచి కడు దాసులమై [illegible] గాంచుట తప్పు; చూడఁగ్రీ
కరణి నొనర్చువాని సఖ్యముం గోరుకొంచుట [illegible]దుత తప్పు; తా
నరయక ముందుగా శరణు నాతని చెప్పుట పాడితప్పు నో
సరసిజనాభ యక్కటకట సంధియొనర్చుట యొప్పు నిత్తఱిన్.

[అప్పుడు గయుఁడు ప్రవేశించుచున్నాఁడు]

గయు—(తనలో) అమ్మయ్యా! ఇప్పటికి బ్రతుకవచ్చునను ధైర్యము గలిగినది. అల్లదె మౌనిజన మందారు డగు మహేశ్వరుఁడు సాక్షాత్కరించి యున్నాఁడు. మరల నాతని శరణము వేడెదను. (ప్రకాశముగా) శరణు శరణు మృత్యుంజయా!

శంక—గయుఁడా! భయపడకుము. భగవంతుఁడు నీయెడఁ బ్రసన్నుఁ డగుగాక! (అని కృష్ణునితో) దేవా! ఈగయుఁడు నీకుఁ బరమ భక్తశ్రేణిలోఁ జేరిన గంధర్వుఁడు. నీవు కాపాడఁదగినవాఁడు. ఈ [illegible] నీయుఁడఁగి. నీకు రక్షణీయుఁడు.

కృష్ణ—దేవా! నాఁడు వీనిసంహారము ప్రతిజ్ఞ చేసితిని.

ఉ. ఈవిధి నద్దురాత్ము వధియింపకపోవుదునేని దేవకీ
దేవికిఁ బుణ్యమూర్తి వసుదేవునకుం దనయుండఁ గానిఁకన్
ధీవినుతప్రభావు బలదేవునకే ననుజుండఁ గానిఁకన్
పావనమైనయట్టి యదువంశమునన్ జనియింప లేఁదికన్.

దీనిఁ బరిహారం బెట్లు?

శంక—నారాయణా! నీవు గయుని వధింపకున్నను నీమాట లనృతములు గావు మాడు.

సీ. దేవకీసుతుఁడవు గావు నీవరయంగ
పురుషోత్తమా స్వయంభుఁడవుగాని,
బలభద్రుఁ డెన్నంగ భవదగ్రజుఁడు గాడు
నీపానుపగు ఫణినేతగాని,
యాదవు ల్గారు వీరఖిలేశ నిన్ గొల్వ
క్షోణిఁ బుట్టినయట్టి సురలుగాని,

నరమాత్రుఁడవు కావు నగధరాకారము మాన్పు
నవతారములఁ బల్కు హరివిగాని,
యాదవుండవు కావు మహానుభావ
మాధవుండవు గాని నీమాట తప్ప
దీవు ప్రతినదాల్చినదెల్ల నీదృశంబు
యదిగో! సకలంబు గనవయ్య యంబుజాక్ష!

(అని తన దివ్యదృష్టిచేత శ్రీగంగాగర్భమును చూపుచున్నాఁడు)

కృష్ణ—మహేశ్వరా! ఇప్పుడు నా సంశయము తీఱినది.

అర్జు—జన్మము ధన్యమైనది, జన్మము ధన్యమైనది.

గయు—దేవా! దేవకీనందనా! ఇప్పటికైన నన్ను రక్షించి నన్నుఁ గావ ననుగ్రహింపవలయును.

కృష్ణ—(గయునిమీఁద చేవైచి) గంధర్వా! భయపడవలదు. నిన్ను రక్షించితిని. అర్జునా! మన వైరము అంతరించినది. నేను సమరకాలమున కోపావేశమున నన్నమాటలు నీవు పాటిచేయవలదు.

మ. కుటిలాచారులు ధార్తరాష్ట్రులకు మీకు న్గయ్యమౌ దానికై
పటుశస్త్రంబులఁ దత్తదర్థము సంపాదించితో లేదో యం
చెటులైనం గనఁగోరి యాహవము నే నీలీలఁ గల్పించితిన్
ద్రుటిలోఁ గూల్చెదవీవు శాత్రవుల నోదుర్వారదర్పోన్నతా.

అర్జు—నారాయణా! అజ్ఞానవశమున, కోపావేశమున, మహేంద్ర మకుటమాణిక్యనీరాజితచరణారవిందుండగు నిన్ను నేననరాని మాటలంటిని. నన్ను గాచి పతితపావనబిరుదము సార్థకముఁ జేసికొమ్ము.

కృష్ణ—మహేశ్వరదర్శనముచేత నన్ని కలుషము లడఁగినవి.

మహే—విష్ణులీలాసముద్రము పారము నెవఁడు చూడఁగలఁడు?

అర్జు—ఓ మహేశ్వరా! నీపునర్దర్శనముచే ధన్యుండనైతిని.

శంక—వత్సా! నీకు వరం బొసంగెద వేడుము.

అర్జు—సఖా! ఈ శరణాగతరక్షణ ధర్మాసక్తి బోధులలో మూర్ధితులు ఘనకీర్తులు అగుచున్న వారమిమ్ము.

కృష్ణ—సింహాసనగత! ఈ బావమఱది ధార్మ్యము మెచ్చుకొనదగినదికదా?

ఆ. వె. విపుల సామ దాన భేద దండోపాయ
ములను పార్థు మదిని గలఁచినాఁడ
నతఁడు దేనికైన నంగీకరించిన
గయుని విడువఁడయ్యె ఘనత గాదె.

శంక—అట్లే యగుగాక! అతఁడు నీమఱంది యగుటచే నిట్టి సుగుణసంపన్నుఁడయ్యె.

కృష్ణ—నీభక్తుఁ డగుటచే నట్లయ్యెనని తలంచెద.

గయు—ఓ హరిహరులారా! నిష్ఠీవనము చేసినందుకు పొందట నే దుఃఖించినను జేయుటయే మంచిదని యిప్పుడు తలంచుచుంటి. ఏలయన?

మ. తపముల్ నోములుతీర్థయాత్రలుమహాదానంబులున్ హోమముల్
జపముల్ యాగశతంబు పావనదీస్నానంబు లెవ్వారి స
త్కృపకుం బాత్రములౌటకున్నరుఁడు భక్తింజేయు, నాదేవతా
ధిపులం గంటి సుమారమాపతుల, నాదిష్టంబు సామాన్యమే?

అర్జు—గయుఁడా! నీవు నాకు మహోపకారి వని నేనును ధర్మరాజాదులు దలంపవలసి యున్నది.

[అప్పుడు యుధిష్ఠిరుఁడు ప్రవేశించుచున్నాఁడు]

యుధి—(తనలో) ఏమిది! కృష్ణార్జునులతోఁ బ్రసంగించు నాదివ్యమూర్తి యెవరు? భగవానుఁడు చంద్రమౌళి సాక్షాత్కరించెనా యేమి? అవునదిగో నీలలోహితుఁడే?

సీ. ఫాలనేత్రముతోడ ఫణిభూషణముతోడ
గాలకూటాంచిత గళముతోడ
బాలచంద్రునితోడ శూలహస్తముతోడ
మందాకినీలసన్మౌళితోడ

ధవళదేహముతోడ నిబిడజూటములతోడఁ
ప్రకటరుద్రాక్షమాలికలతోడఁ
బుసకదండలతోఁ బులితోలుపనుపుతోఁ
మునికోటి నలరించు మూర్తితోఁ
గరుణ వెదజల్లు గాంతివిగ్రహముతోడ
భువనజాతార్తి దొలగించు బుద్ధితోడ
దొల్లి పార్థుని గృపఁగన్న భిల్లుఁ డహహా!
కనులపండువుగాగ సాక్షాత్కరించె.

[అని ప్రకాశముగా శివుని కభిముఖుఁడై చేతులు జోడించి]

శ్లో. రజతభూధరకూటనివాసినం
కనకభూమిధరేంద్రధనుర్ధరం
నిరుపమాష్టవిభూతివిరాజితం
సతత మాదిమభిక్షు ముపాస్మహే.

(అని నమస్కరించును.)

శంక— ఈప్సితార్థసిద్ధిరస్తు! వత్సా! యుధిష్ఠిరా! పరమ పురుషుఁడగు నీహరి నీకు మేనమఱంది యగుటచే నీవదృష్టవంతుఁడవు.

గయు— (ధర్మరాజునకు నమస్కరించి) మహాత్మా!

తే. గీ. అబ్జనాభుని బాంధవ్యమైనఁ గనక
యనద నగు నాకు నీతమ్ముఁ డభయ మొసఁగి
వలదనక కాచినాఁడవు పార్థివేంద్ర!
ధర్మరాజాఖ్య నీకు సార్థకము గాదె.

యుధి— గయుఁడా! ఈభగవానుఁ డగు నబ్జనాభుని కృపగాని నా ప్రజ్ఞ గాదు.

అర్జు— అది నిశ్చయమే.

యుధి— ఓ దేవకీనందనా!

శా. నీకారుణ్యమె తల్లిదండ్రియయి కుంతీపుత్రులం బెంచెడున్
మాకు న్మర్త్యమలోకసంభవమహామందారభూజంబవో

శ్రీకృష్ణా! కితవుండనై కొలువులో శ్రీలెల్ల గోల్పోయితిన్
నీకారుణ్యరసంబు పేర్మి సిరుల న్నేగెలుపోవన్ జుమీ.

శంక—నిజము; నిజము. అతని కారుణ్యరసమే పాండువంశవృక్షమునకు జీవనమై యున్నది. యుధిష్ఠిరా! నీకుఁ గావలసిన వరము లడుగుము.

యుధి—దేవా! అన్ని కోరికలు సిద్ధిపొందినవి. ఏలయన,

సీ. విసము మెక్కినవాని మిసిమి మెక్కినవాని
భజియింపఁగల మహాభాగ్య మొదవెఁ
గరిఁ గూల్చువాని మకరిని గూల్చువానిని
సేవింపగల మహాశ్రీ లభించెఁ
జర్మచేలమువాని ధర్మచేలమువాని
వినుతింపఁగల మహావిభవమబ్బెఁ
దెల్లమేన్గలవాని, నల్లమేన్గలవానిఁ
బూజింపఁగల గొప్పవున్నె మొదవె
నెద్దునెక్కువాని గ్రద్దనెక్కెడువాని
సోమధరుని హరుని కామహరుని
గన్నులార జూచు కలిమి మాకొనఁగూడె
నొక్క నెలవునందు నొక్కమాటె.

అర్జు—మనము తప్పక ధన్యులము. ఏమన?

తే. గీ. భిన్నమయ్యును నేకమై వెలయునెద్ది
యేకమయ్యును భిన్నమై యెసఁగునెద్ది
యమ్మహాదివ్యతేజంబు హరిహరులుగ
ద్వివిధమయి తోఁచె మనపుణ్యవిభవమునను.

యుధి—అగును, దేవా! మిమ్మునుతింపనిచ్చుటయే మాకువరములిచ్చుట.

శా. కాశీకల్పితఫాలభాగవిలసత్కాశ్మీరపుండ్రస్ఫుర
ల్లాలాటాంబకవహ్నికుండలభవేల్లత్కాలికామాలికా
లీలాసంహృతపద్మసంభవ వరాక్షీలబ్ధదుర్వారగ
ర్వాలీఢత్రిపురాసురంబగు శివాఖ్యబ్రహ్మ మేలున్ మమున్.

అర్జు.—

మ. అతిలోక ప్రతిభాప్రవర్ధిత మహాహంకార నిర్మూలిత
ప్రతిపక్షామర సార్వభౌమ రథిని పద్మాటవీ మండలో
ద్వతిగోత్ర ప్రథవిష్ణు హేమక శిపూద్యద్దైత్యదంతావళా
యత గర్వాపనయప్రవీణ నరసింహబ్రహ్మమున్ గొల్చెదన్.

శంక—సచ్చరిత్రులగు మీకభ్యుదయము నే కలుగును.

కృష్ణు—శంకరాశీర్వచన మమోఘము.

యుధి—రెండియు నిట్లగుగాక !

ఉ. పాడియుఁబంటయుం గలిగి భాగ్యముతోఁ దులదూఁగుచుండి తా
రేడులు నిన్నుఁగొల్చుచు మహీజనముల్ సుఖియింత్రుగాక; తా
నాడినమాట దప్పక భయంపడి వచ్చెడివారిఁ గాచుచు
న్నాడిదొఱంగ కించుక నృపాలుఁడు మేదిని నేలుగావుతన్.

శంక—తథాస్తు. (అని నిష్క్రమించుచున్నారు.)

సంపూర్ణము

చరిత్రలు కథలు

	రూ	అ		రూ	అ
శ్రీనాథకవి చరిత్ర	0	12	సౌభ్రాత్రరాఘవము	0	8
వేములవాడ భీమకవి	0	12	విక్రమరాఘవము	0	8
తెనాలి రామకృష్ణ	0	12	ఆంధ్రుల కథలు	0	12
బమ్మెర పోతరాజు	0	12	ఆంధ్రదేశపు కథలు	0	10
శ్రీకృష్ణదేవరాయలు	0	12	కోటమర్తి కథలు	1	8
నారదుని కథలు	1	0	పెద్దాపుర సంస్థాన చరిత్ర	1	0
సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతామణి	3	8	పద్మనాభుని యుద్ధము	0	12
నలమహారాజుకథ వచనం	0	12	ప్రాచీనాంధ్ర నౌకాజీవనము	1	8
పంచపాండవుల అజ్ఞాతవాసం పెద్దది బైండు	1	8	ప్రాచీనాంధ్ర విద్యాపీఠము	1	0
శ్రీరామవనవాసము	1	0	శ్రీకృష్ణుడు	0	4
పరమానందశిష్యుల కథలు	0	6	మోడరన్ విద్యాప్రహసనము	0	2.
భోజకాళిదాసు కథలు	0	12	పురూరవచక్రవర్తి కథలు	0	12
భట్టివిక్రమార్కుని కథలు బైండు పెద్దది	3	8	మహాభక్తవిజయం అను 30 భక్తుల కథలు	1	0
డిటో 200 పేజీలుగలది	1	0	అరేబియన్ నైట్సు కథలు కంప్లీటు స్టోరీస్	1	8
డిటో 100 పేజీలుగలది	0	12	శుకసప్తతి కథలు	0	12
స్త్రీలవ్రతకథలు 1, 2, 3 భా॥	1	0	కాశీరామేశ్వర మజిలీకథలు	1	0
రైతుఋణచట్టము	0	2	గులేబకావళి కథలు	1	0
పాండవవనవాసము	1	0	షట్చక్రవర్తుల ఇంద్రజాలపు కథలు	0	12
కాశీక్షేత్రమహాత్మ్యము	0	12	భేతాళపంచవింశతి కథలు	0	12
మహాపతివ్రతల కథలు	0	12	అల్లూరి సీతారామరాజు చరిత్ర	0	6
మదనకామరాజు కథలు	1	0	పన్నెండురాజుల కథలు	1	0
హరిశ్చంద్ర వచనం	0	12	పదహారురాజుల కథలు	1	0
మైరావణ చరిత్ర 200 పేజీలు	1	0	పోతులూరి వీరబ్రహ్మంగారి జీవితం	1	8
ప్రవృద్ధపాండవం	0	8	రెడ్డిరాజులు	0	8
అభయరాఘవము	0	8			

ఆంధ్రనాటకములు

	రు	అ
బళ్ళారి ధర్మవరం గోపాలాచార్యులుగారి		
రామదాసు		8
బళ్ళారి కె. బాలసరస్వతిగారి		
భక్తతుకారామ్	1	8
గురజాడ అప్పారావుగారి		
కన్యాశుల్కము	2	0
బళ్ళారి పండిత కె. సుబ్రహ్మణ్యం గారి		
కృష్ణలీల	1	8
లవకుశ	1	8
భక్తకుచేల	1	8
మేవాడు శౌర్యాగ్ని (చరిత్రాత్మక నాటకము)	1	8
విభీషణ పట్టాభిషేకము అను లంకాదహనము	1	8
ద్రౌపదీ వస్త్రాపహరణము	1	8
మిహిర (పద్మిని)	1	8
ముత్తనేని వెంకట చెన్నకేశవులుగారి		
తులసీదేవి (సతీతులసి)	1	8
చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి		
గయోపాఖ్యానము	1	12
ప్రసన్నయాదవము	1	8
పారిజాతాపహరణము	1	8
చందాల కేశవదాసుగారి		
కనకతార	1	8
విద్వత్కవి మల్లాది అచ్యుతరామ శాస్త్రిగారి		
సక్కుబాయి(అసలుస్టేజినాటకం)	1	8
శ్రీరాముల సచ్చిదానందశాస్త్రిగారి		
సావిత్రి	1	8

	రు	అ
శ్రీ. శ్రీ. కొల్లూరి నారాయణరావుగారి		
వరవిక్రయము	1	8
పద్మవ్యూహము	1	8
చిత్రాభ్యుదయము (సారంగధర)	1	8
బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారి		
సత్యహరిశ్చంద్రీయము	1	12
పానాపురం అప్పారావు [illegible]నాయక్ గారి		
గణిక	1	8
శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి		
బొబ్బిలియుద్ధము	1	8
విష్ణుభట్ల సుబ్రహ్మణ్యం గారి		
సారంగధర	1	8
కో. రాధాకృష్ణశాస్త్రిగారి		
జన్మభూమి	1	8
అమరజ్యోతి	1	8
మాధవకార్య	1	8
ఝాన్సీరాణి	1	8
వేదాంత కవిగారి		
తెనుగుతల్లి	1	8
ఆకలిమంట	1	8
కష్టకాలము	1	8
మహారథి కర్ణ	1	8
విశ్వస్వరాజ్యం	1	8
తోటకూర సత్యనారాయణరావుగారి		
వీరాభిమన్యు	1	8
అనార్కలీ	1	8
ఛత్రపతి శివాజీ	1	8
అహల్య	1	8
ద్రౌపది వస్త్రాపహరణము	1	8

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.